





www.aksharamtelugudaily.com

# సుఖం అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

బుధవారం 20 మార్చి 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 06 సంచిక : 364 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ


CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## ఈడీ సమన్లను ఢిల్లీ హైకోర్టులో సవాలు చేసిన కేజ్రీవాల్


• 2లో

### తెలంగాణలో మరో 8 లోక్ సభ స్థానాలకు

# కాంగ్రెస్ అభ్యర్థులు ఖరారు



**హైదరాబాద్, మార్చి 19 (అక్షరం న్యూస్)**

వివిధ రాష్ట్రాల్లో పోటీ చేసే అభ్యర్థులను ఖరారు చేసేందుకు కాంగ్రెస్ ఎన్నికల కమిటీ సుమారు మూడు గంటల పాటు సమావేశమైంది. ఈ సమావేశంలో భాగంగా తెలంగాణలో మరో ఎనిమిది లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను కాంగ్రెస్ ఎన్నికల కమిటీ ఖరారు చేసింది. ఇప్పటికే నలుగురు అభ్యర్థులను ఖరారు చేయగా, నేటి సమావేశంలో మరో ఎనిమిది మంది అభ్యర్థులను ఖరారు చేశారు. దీంతో మొత్తం 12 మంది అభ్యర్థులను ఖరారు చేయగా మరో ఐదు స్థానాలు పెండింగ్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. పెండింగ్ సీట్లలో స్థానాల అభ్యర్థుల ఖరారుపై ఈ నెల 21న మరోసారి సమావేశం కానున్నారు. ఈరోజు 8 రాష్ట్రాలకు 50 మంది అభ్యర్థులను ఖరారు చేశారు. తెలంగాణ, అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం, పశ్చిమ బెంగాల్, ఛత్తీస్‌గఢ్, అండమాన్ నికోబార్, పుదుచ్చేరి, కర్ణాటక, మధ్యప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్ అభ్యర్థులపై చర్చించారు. ఇందులో తెలంగాణ నుంచి ఎనిమిది మందిని ఖరారు చేశారు.

### సుప్రీంకోర్టులో కవిత మరో

# రిట్ పిటిషన్



**హైదరాబాద్, మార్చి 19 (అక్షరం న్యూస్)**

ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో అరెస్టైన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత సుప్రీంకోర్టులో మంగళవారం మరో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. ఈడీ రిమాండ్‌ను రద్దు చేయాలంటూ భారత సర్వోన్నత న్యాయస్థానంలో కవిత తరఫున ఆమె న్యాయవాది పిటిషన్ దాఖలు చేశారు. కవితను వెంటనే విడుదల చేయాలని ఆ పిటిషన్‌లో న్యాయవాది కోరారు. తన అరెస్ట్ విషయంలో రాజ్యాంగంలోని ఆర్టికల్ 21ను ఉల్లంఘించారని, చట్టపరమైన ప్రక్రియను అనుసరించకుండా అరెస్ట్ చేశారని కవిత అందులో పేర్కొన్నారు. తన అరెస్ట్ చట్టబద్ధం కాదని, ఏకపక్షంగా రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరించారని ఆమె చెప్పుకొచ్చారు. పార్టీ మార్పుపై మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఏమన్నారంటే? పీఎంఎల్ఏ సెక్షన్ 19 ప్రకారం మహిళల విషయంలో పాటించాల్సిన నిబంధనలు ఉల్లంఘించినట్లు కవిత తెలిపారు. అందుకే ఈడీ రిమాండ్‌ను రద్దు చేయాలని, ఈడీ కస్టడీ నుంచి విడుదల చేయాలని ఆ పిటిషన్‌లో వివరించారు. కాగా, కవిత ఈడీ కస్టోడియల్ విచారణ మూడో రోజు ముగిసింది. ఈడీ కేంద్ర కార్యాలయంలోనే ఉన్న కవితను అధికారులు విచారించారు.

గతంలో వేసిన రిట్ పిటిషన్ ఉపసంహరణ ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో అరెస్టయిన బీఆర్ఎస్ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత.. గతంలో తాను సుప్రీంకోర్టులో దాఖలు చేసిన రిట్‌పిటిషన్‌ను మంగళవారం వెనక్కి తీసుకున్నారు. ఈడీ అరెస్టు చేసిన నేపథ్యంలో ఈ వ్యాజ్యంపై విచారణ అవసరం లేదని భావించి ఉప సంహరించుకున్నట్లు

మిగతా 2లో..

### తెలంగాణ గవర్నర్‌గా

# సీపీ రాధాకృష్ణన్

### తమిళి సై రాజీనామా ఆమోదం..!



**హైదరాబాద్, మార్చి 19 (అక్షరం న్యూస్)**

తెలంగాణ గవర్నర్ తమిళి సై సౌందర రాజన్ రాజీనామా నేపథ్యంలో కేంద్రం కొత్త గవర్నర్ నియామకాన్ని ప్రకటించింది. జార?ండ్ గవర్నర్ గా ఉన్న సీపీ రాధాకృష్ణన్ ను కొత్త గవర్నర్ గా అదనపు బాధ్యతలు కట్టబెట్టింది. అలాగే పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ గా కూడా మరో అదనపు బాధ్యత ఇచ్చింది. అలాగే తమిళి సై సౌందర రాజన్ చేసిన రాజీనామాను కూడా ఆమోదిస్తూ నోటిఫికేషన్ విడుదల చేసింది. ప్రస్తుతం లోక్ సభ ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నేపథ్యంలో రెగ్యులర్ గవర్నర్లను నియమించే పరిస్థితి లేదు.

మిగతా 2లో..

# మావోయిస్టులకు భారీ షాక్

### గడ్చిరోలి ఎన్‌కౌంటర్లో నలుగురు మావోయిస్ట్ అగ్రనేతలు హతం!!





**హైదరాబాద్, మార్చి 19 (అక్షరం న్యూస్)**

ఛత్తీస్‌గఢ్ మహారాష్ట్ర సరిహద్దులో భారీ ఎన్కౌంటర్ చోటు చేసుకుంది. ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని గడ్చిరోలిలో భద్రత బలగాలతో జరిగిన ఎదురు కాల్పులలో మావోయిస్టులకు ఊహించని రీతిలో భారీ ఎదురు దెబ్బ తగిలింది. మావోయిస్టు పార్టీకి చెందిన నలుగురు అగ్ర నేతలు ఈ ఎన్కౌంటర్లో హతమయ్యారు. వీరిలో ఒకరిపై 36 లక్షల రూపాయల రివార్డు ఉందని సమాచారం ఈరోజు ఉదయం ఛత్తీస్‌గఢ్-మహారాష్ట్ర సరిహద్దులో ఎన్కౌంటర్ చోటు చేసుకుంది. తెలంగాణ సరిహద్దుల నుంచి ప్రాణహిత నదిని దాటి కొంతమంది నక్సల్స్

మిగతా 2లో..

### గరుడ వాహనంపై

# నర్సన్న విహారం

- -మహా విష్ణు అలంకారంలో నారసింహుడు
- -కన్నులపండువగా యాదాద్రి బ్రహ్మోత్సవాలు
- - కొండపైన కిక్కిరిసిన భక్త జనం
- -సాయంత్రం దివ్య విమాన రథోత్సవం



**యాదాద్రి హైదరాబాద్, మార్చి 19 (అక్షరం న్యూస్)**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదగిరి గుట్ట లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరగుతున్నాయి. ప్రతి రోజు ఉదయం, రాత్రి స్వామి అమ్మవార్లను వివిధ సుగంధ రకాల పుష్పలతో అలంకరించి.. వాహన సేవలపై ఊరేగిస్తున్నారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా తొమ్మిదో రోజు మంగళవారం స్వామివారు మహా విష్ణు అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. స్వామి వారిని వజ్ర వైడూర్యాలు, వివిధ రకాల

మిగతా 2లో..

### మమత కోటలో 12 మంది అభ్యర్థుల పేర్లను

## ఖరారు చేసిన కాంగ్రెస్


• 2లో

### బ్యాంకుల్లో లావాదేవీలపై

# నిఘా పెట్టండి..

### సీఈఓలకు కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశం



• 2లో

## తెలంగాణాలో ద్రోణి ప్రభావం

### మూడురోజులపాటు గ్రేటర్ హైదరాబాద్ తోపాటు పలు జిల్లాల్లో వర్షాలు!!


• 2లో

# మావోయిస్టులకు భారీ షాక్

ప్రవేశించినట్టు సోమవారం మధ్యాహ్నం పోలీసులకు నిఘా వర్గాల ద్వారా సమాచారం అందింది. దీంతో గడ్చిరోలి పోలీసులు మావోయిస్టుల కోసం ఆపరేషన్ చేపట్టారు. ఈ క్రమంలోనే ఎన్కౌంటర్ జరిగినట్టు మావోయిస్ట్ అగ్రనేతలు మరణించినట్టు పేర్కొన్నారు

తెలంగాణా నుండి ఛత్తీస్ గడ్ లోకి నక్సలైట్లు ప్రవేశించారని, రానున్న లోక్సభ ఎన్నికల నేపథ్యంలో పలుచోట్ల దాడులకు వీళ్లు వ్యూహరచన చేసినట్టు, తెలంగాణ నుండి ప్రాణహిత నదిని దాటి గడ్చిరోలిలో కి ప్రవేశించినట్టు జిల్లా ఎస్పీ నీలోత్పల్ తెలిపారు. ఈ క్రమంలోనే ్వ60 కమాండోలతో పాటు సిఆర్పిఎఫ్ సంయుక్తంగా ఆపరేషన్ చేపట్టిందని వివరించారు. రేషన్ పల్లి సమీపంలోని కోలమర్క పర్వతాలలో మంగళవారం ఉదయం ఈ కూంబింగ్ ఆపరేషన్ కొనసాగుతుండగా నక్సలైట్లు విచక్షణారహితంగా కాల్పులు జరిపారని, దీంతో పోలీసులు కూడా ఎదురు కాల్పులు జరపాల్సి వచ్చిందని పేర్కొన్నారు. కాల్పుల అనంతరం అక్కడ నలుగురు మావోలు మృతి చెందినట్టు గుర్తించారన్నారు. నేడు తెల్లవారుజామున జరిగిన ఎన్కౌంటర్లో నలుగురు నక్సలైట్లు మృతి చెందారని పేర్కొన్న ఆయన ఎన్కౌంటర్లో డీవీసీ సభ్యుడు వర్గీష్, డీవీసీ మంగాతు, ప్లాటూన్ సభ్యుడు కురసం రాజు, ప్లాటూన్ సభ్యుడు వెంకటేష్ మృతి చెందినట్లు ధ్రువీకరించారు. సంఘటనా స్థలంలో ఒక %ూఖ%47, ఒక కార్బైన్, రెండు పిస్టల్స్తో సహా పెద్ద మొత్తంలో పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్నారు.ఇక మిగిలిన మావోల కోసం కూంబింగ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నారు.

# తెలంగాణాలో ద్రోణి ప్రభావం

**హైదరాబాద్, మార్చి 19 (అక్షరం న్యూస్)**

బంగాళాఖాతంలో ఏర్పడిన ద్రోణి ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే కాకుండా తెలంగాణ రాష్ట్రంలో కూడా వర్షాలు కురుస్తున్నాయి. ఈ సీజన్ లో మార్చి నెల ఆరంభంలోనే మండుతున్న వేసవి నుండి ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు కాస్త ఉపశమనం కలిగించినప్పటికీ, ఈ వర్షాలు అన్నదాతలను ఆందోళనకు గురిచేస్తున్నాయి. పంట చేతికి వచ్చే సమయంలో కురుస్తున్న వర్షాలతో అన్నదాతలు ఆందోళన పడుతున్నారు.

బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ద్రోణి కారణంగా రానున్న 24 గంటల్లో గ్రేటర్ హైదరాబాద్లో అక్కడక్కడ తేలికపాటి జల్లులు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ పేర్కొంది. ఇక తెలంగాణ రాష్ట్రంలోనూ అత్యధిక జిల్లాలలో వర్షాలు కురుస్తాయని ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వడగళ్లవానలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. మరో మూడు రోజులపాటు అనేక జిల్లాలలో ఒక మోస్తరువర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది.

ఇక ఇప్పటికే అనేక జిల్లాలలో తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కురుస్తున్నాయి. దీంతో అన్నదాతలు పంటలు కాపాడుకోవడానికి పడరాని పాట్లు పడుతున్నారు. చేతికొచ్చిన వరి ధాన్యం నేల రాలుతుండగా, వర్షాల కారణంగా ఉద్యాన పంటలు కూడా దెబ్బతింటున్నాయి. ఇక అకాల వర్షాలు మామిడి రైతులను తీవ్ర ఆందోళనకు గురి చేస్తున్నాయి.

అనేక ప్రాంతాలలో వడగళ్ల వానలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. ఇక ఈరోజు తెల్లవారుజాము నుంచే హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాలలో వర్షాలు కురుస్తున్నాయి. సంగారెడ్డి, కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లో కూడా వర్షాలు కురుస్తున్నాయి. హైదరాబాద్లోని దిల్సుఖ్ నగర్, చైతన్యపురి, కర్మాన్ ఘాట్, వనస్థలిపురం, ఎల్బీనగర్ నగర్, కోటి, హయత్ నగర్ వంటి చోట్ల వర్షాలు కురుస్తున్నాయి.

మరో మూడు రోజులపాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించడం జరిగింది. ఈదురు గాలులతో కూడిన వర్షం అనేక ప్రాంతాలలో కురుస్తున్న కారణంగా అక్కడ రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుంది.

## సుప్రీంకోర్టులో కవిత మరో

# రిట్ పిటిషన్

ఆమె తరఫు లాయర్ తెలిపారు. కాగా, ఈ కేసు విషయంలో విచారణకు హాజరు కావాలంటూ ఈడీ జారీ చేసిన సమన్లను సవాల్ చేస్తూ గత ఏడాది మార్చి 14న కవిత సుప్రీంను ఆశ్రయించారు. సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ ఉపసంహరించుకున్న కవిత: ఎందుకంటే? సీఆర్పీసీ నిబంధనల ప్రకారం మహిళలను కార్యాలయాల్లో విచారణ చేయకూడదని, ఈ మేరకు ఎన్ఫోర్స్మెంట్డైరెక్టరేట్ను ఆదేశించాలంటూ సుప్రీంకోర్టులో వ్యాజ్యం దాఖలు చేశారు. అయితే, ఈ పిటిషన్?పై అత్యవసర విచారణ చేపట్టాలంటూ కవిత తరఫు న్యాయవాదులు కోరగా.. అందుకు సుప్రీం ధర్మాసనం నిరాకరించింది. మార్చి 24న విచారిస్తామని స్పష్టం చేసింది. అప్పుడు వాయిదా పడి, చివరకు 27న తొలిసారి ఈ పిటిషన్పై విచారణ జరిగింది. ఈ రిట్?పిటిషన్?పై అప్పటికే ఈడీ కెవియట్?పిటిషన్?దాఖలు చేయడంతో రెండింటిపై సుప్రీం విచారించింది. అప్పటి నుంచి ఈ వ్యాజ్యం?వాయిదాల మీద వాయిదాలు పడుతూ వస్తోంది. సంవత్సర కాలంగా కోర్టులో నలుగుతున్న ఈ పిటిషన్?పై మార్చి 15న మరోమారు విచారించింది సుప్రీంకోర్టు. ఇరువురి తరఫు న్యాయవాదుల సుధీర్ఘ వాదనల అనంతరం నేటికి(మార్చి 19కి) వాయిదా వేసింది. మంగళవారం మరోసారి దీనిపై విచారణ జరగాల్సి ఉంది. అయితే ఈ కేసులో ఇప్పటికే కవిత అరెస్ట్?కావడంతో ఈ రిట్?పిటిషన్?పై విచారణ అవసరం లేదని భావించిన కవత తన పిటిషన్?ను వెనక్కి తీసుకున్నారు. ఈ మేరకు కవిత తరఫు న్యాయవాది విక్రమ్ చౌదరి తమ వ్యాజ్యాన్ని వెనక్కి తీసుకుంటున్నట్లు తెలిపారు. పిటిషన్ ఉప సంహరణకు జస్టిస్ బేలా త్రివేది, జస్టిస్ పంకజ్ మిత్తల్ బెంచ్ అనుమంతిచారని చెప్పారు. ఈ కేసులో చట్ట ప్రకారం ఉపశమనం పొందేందుకు తదుపరి చర్యలకు వెళ్తామని తెలిపారు.

## మమత కోటలో 12 మంది అభ్యర్థుల పేర్లను

# ఖరారు చేసిన కాంగ్రెస్

**హైదరాబాద్, మార్చి 19 (అక్షరం న్యూస్)**

పశ్చిమబెంగాల్ నుంచి లోక్సభకు పోటీ చేసే 12 మంది అభ్యర్థుల పేర్లను కాంగ్రెస్ అధిష్ఠానం ఖరారు చేసింది. న్యూఢిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో మంగళవారం జరిగిన సెంట్రల్ ఎలక్షన్ కమిటీ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు.

విపక్ష 'ఇండియా' కూటమిలో మమతా బెనర్జీ సారథ్యంలోని టీఎంసీ భాగస్వామిగా ఉంది. అయినప్పటికీ బెంగాల్లో కాంగ్రెస్తో పొత్తుకు టీఎంసీ ఇటీవల గండికొట్టింది. ఒంటరిగానే పోటీ చేస్తున్నట్టు ప్రకటించడంతో పాటు పశ్చిమబెంగాల్లోని 42 లోక్సభ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది.

రెండు జాబితాల్లో 82 మంది అభ్యర్థులు


మొత్తం 543 లోక్సభ స్థానాలకు గాను కాంగ్రెస్ పార్టీ ఇంతవరకూ 82 లోక్సభ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. మార్చి 8న విడుదల చేసిన తొలి జాబితాలో 39 మంది అభ్యర్థులను ప్రకటించారు. వీరిలో రాహుల్ గాంధీ, డీకే సురేష్, శశిథరూర్ వంటి కీలక నేతలు ఉన్నాయి. మార్చి 12న విడుదల చేసిన రెండో జాబితాలో గౌరవ్ గొగోయ్, నకుల్ నాథ్, వైభవ్ పటేల్ వంటి నేతలు ఉన్నారు.

సీడబ్ల్యూసీ సమావేశంలో మేనిఫెస్టోపై చర్చ

కాగా, మంగళవారంనాడు జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశంలో లోక్సభ ఎన్నికల మేనిఫెస్టోపై ప్రధానంగా చర్చ జరిగింది. పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీతో పాటు, రాహుల్ గాంధీ, అంబికా సోని, ప్రియాంక గాంధీ వాద్రా, పి.చిదంబరం, దిగ్విజయ్ సింగ్, అజయ్ మాకెన్, కుమారి సెల్జా తదితరులు హాజరయ్యారు. 'పాంచ్ న్యాయ్' పేరుతో 5 అంశాలతో మేనిఫెస్టోను సీడబ్ల్యూసీ సమావేశంలో ఖరారు చేసినట్టు చెబుతున్నారు. హిస్సేదారి న్యాయ్, కిసాన్ న్యాయ్, శ్రామిక్ న్యాయ్, యువ న్యాయ్, నారీ న్యాయ్ పేరుతో ఈ మేనిఫెస్టోను రూపొందించారు.

# భీంగల్ బస్ డిపోను అభివృద్ధి చేయండి..

**జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, సహకార సంఘాల యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి..**



**నిజామాబాద్ మార్చి 19 (అక్షరం న్యూస్)**

నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి భీంగల్ బస్ డిపోలో పూర్తి స్థాయి అధికారులను నియమించి డిపో అభివృద్ధికి కృషి చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మానాల మోహన్ రెడ్డి పొన్నం ప్రభాకర్ తో మాట్లాడుతూ.. 1989 కాంగ్రెస్ ప్రభుత్వంలో బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండలంలో ఏర్పాటు చేసినటువంటి భీంగల్ బస్ డిపోను గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహించి కొన్ని సంవత్సరాల నుండి మూసివేయడం జరిగిందని, ఇటీవల బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఎన్నికల్లో లబ్దిపొందాలనే ఆలోచనతోటి సుమారు నాలుగు నెలల క్రితం బస్ డిపోను పునఃప్రారంభించి ప్రజలను మభ్యపెట్టిందని, కానీ ఇప్పటివరకు పూర్తి స్థాయిలో బస్సులను గాని, సిబ్బందిని గాని నియమించడం జరగలేదని, పునఃప్రారంభమయిన భీంగల్ బస్ డిపోను పూర్తిస్థాయిలో సిబ్బందిని బస్సులను ఏర్పాటు చేసి భీంగల్ చుట్టుప్రక్కల ఉన్నటువంటి ప్రజలకు మరింత సౌకర్యం కల్పించే విధంగా ప్రయత్నించి సకల సౌకర్యాలు ఏర్పాటు చేయాలని పొన్నం ప్రభాకర్ కు విజ్ఞప్తి చేశారు.

ఆయనతో పాటు పిసిసి ప్రధాన కార్యదర్శి నగేష్ రెడ్డి, జిల్లా ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు వేణు రాజ్, బాల్కొండ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగేంద్ర,మహేష్,నిఖిల్ రెడ్డి పాల్గొన్నారు.

## తెలంగాణలో ప్రజావాణికి బ్రేక్..!!

**హైదరాబాద్ మార్చి 19 (అక్షరం న్యూస్)**



తెలంగాణలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వానికి సారథ్యాన్ని వహిస్తోన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న కార్యక్రమం.. ప్రజావాణి. ప్రజా సమస్యలను పరిష్కరించే క్రమంలో పాలనను వారి వద్దకే తీసుకెళ్లడంలో భాగంగా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారాయన.

ప్రతి మంగళ, శుక్రవారాల్లో హైదరాబాద్ బేగంపేట్లోని మహాత్మా జ్యోతిబా పులే ప్రజా భవన్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది రేవంత్ రెడ్డి ప్రభుత్వం. ఒక్కో రోజు ఒక్కో శాఖకు చెందిన మంత్రులు ప్రజావాణిలో పాల్గొంటారు. ప్రజల నుంచి వినతులను స్వీకరిస్తారు. వాటిని పరిష్కరించడానికి అధిక ప్రాధాన్యత ఇస్తారు.ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రజావాణి కొనసాగుతుంది. ఒక్కో ప్రజావాణిలో వేల సంఖ్యలో ఫిర్యాదులు అందుతుంటాయి. ధరణి పోర్టల్, పింఛన్లు, డబుల్ బెడ్ రూం.. వంటి అంశాలు ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తుంటారు సామాన్య ప్రజలు. వాటన్నింటినీ శాఖలవారీగా విభజించి, ఏ శాఖకు చెందిన ఫిర్యాదులు, విజ్ఞప్తులను ఆ శాఖకు పంపుతారు. వాటిని పరిష్కరించడానికి ఆయా మంత్రులు, ఆ శాఖకు సంబంధించిన అధికారులు ప్రాధాన్యత ఇస్తారు.ప్రభుత్వం దీనికి తాత్కాలింగా ఫుల్ స్టాప్ పెట్టినట్లు సమాచారం.

# ఐపిఎల్-2024 క్రికెట్ పోటీల నిర్వహణకు పటిష్టమైన భద్రతా

### క్రికెట్ అభిమానులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు: కమీషనర్ తరుణ్ జోషి

### మార్చి 27న ఉప్పల్ రాజీవ్ గాంధీ స్టేడియంలో సన్ రైజర్స్ మరియు ముంబై ఇండియన్స్ జట్ల మధ్య తొలి మ్యాచ్

**హైదరాబాద్, మార్చి 19 (అక్షరం న్యూస్)**

ఉప్పల్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో త్వరలో జరగనున్న 2024 ఐపీఎల్ క్రికెట్ పోటీల నిర్వహణకు సంబంధించిన భద్రతా ఏర్పాట్ల పై రాచకొండ కమిషనర్ తరుణ్ జోషి రాచకొండ కార్యాలయంలో డీసీపీలు, ఏసిపిలు మరియు సన్ రైజర్స్ టీమ్ ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా సీపీ తరుణ్ జోషి మాట్లాడుతూ రాచకొండ కమిషనరేట్ పరిధిలో జరుగనున్న మ్యాచ్ ల నిర్వహణకు అవసరమైన అన్ని రకాల సెక్యూరిటీ పరమైన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో క్రికెట్ పోటీలు నిర్వహించడంలో తగిన విధంగా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని, ప్రేక్షకులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా బందోబస్తు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. టికెట్ల పంపిణీలో ఎటువంటి గందరగోళం లేకుండా చూడాలని ఐపీఎల్ నిర్వహణ బృందానికి సూచించారు.

ప్రేక్షకులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఉండేందుకు అవసరమైన పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని సూచించారు. సాధారణ వాహనదారుల రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా, ఉప్పల్ ప్రధాన రహదారి మీద ట్రాఫిక్ జామ్ ఏర్పడకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. స్టేడియం పరిసరాల్లో సీసీటీవీలను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతీ ఒక్కరి కదలికలూ సీసీటీవీ కెమెరాల్లో నిక్షిప్తం అవుతాయని పేర్కొన్నారు. నకిలీ టికెట్లు అమ్మేవారిపైన కఠిన చర్యలు తీసుకుంటామని, టికెట్ల పంపిణీ పూర్తి పారదర్శకంగా జరుగుతుందని, ఎటువంటి పుకార్లనూ నమ్మవద్దని తెలిపారు.

ఈ సమావేశంలో డిసిపి మల్కాజ్ గిరి పద్మజ , ఎస్బి డీసీపీ కరుణాకర్, డీసీపీ ట్రాఫిక్ మనోహర్ ఎస్ ఓ టి అడిషనల్ డీసీపీ నరసింహ రెడ్డి, ఏసిపి శ్రీధర్ రెడ్డి, ఏసిపి నరేందర్ గౌడ్, ఉప్పల్ ఇన్స్పెక్టర్ ఎలక్షన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ గవర్నర్గా

# సీపీ రాధాకృష్ణన్

దీంతో జార?ండ్ గవర్నర్ కు తెలంగాణ అదనపు బాధ్యతలు అప్పగించారు. 2023 నుంచి జార?ండ్ గవర్నర్ గా ఉన్న సీపీ రాధాకృష్ణన్ గతంలో బీజేపీలో యాక్టివ్ మెంబర్ గా పనిచేశారు. తమిళనాడులోని కోయంబత్తూరు నుంచి రెండుసార్లు ఎంపీగా ఎన్నికయ్యారు. తమిళనాడు బీజేపీ అధ్యక్షుడిగా కూడా పనిచేశారు. దీంతో ఆయన అనుభవాన్ని దృష్టిలో ఉంచుకుని జారండ్ తో పాటు తెలంగాణ, పుదుచ్చేరి బాధ్యతలు కూడా అప్పగించారు.మరోవైపు తెలంగాణ గవర్నర్ గా రాజీనామా చేసిన తమిళి సై సౌందర రాజన్ తమిళనాడు నుంచి లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నారు. చెన్నై లో ఏదో ఒక ఎంపీ సీటు లేదా కన్యాకుమారి, తూత్తుకుడి సీట్లను ఇందుకోసం పరిశీలిస్తున్నారు. త్వరలో దీనిపై స్పష్టత రానుంది. ఇప్పటికే తెలంగాణ గవర్నర్, పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ బాధ్యతలు వదులుకున్న తమిళిసై చెన్నై వెళ్లి రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు.

## గరుడ వాహనంపై

# నర్సన్న విహారం

సుగంధాలు విరజిల్లే పుష్పాలతో నయన మనోహరంగా అలంకరించారు. అర్చకులు, వేద పండితులు, వేదమంత్రాలు, వేదపారాయణలు.. మంగళ వాయిద్యాల నడుమ వైభవంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త నరసింహమూర్తి, ఈవో భాస్కరరావు, డీఈవో దోర్బాల భాస్కర్, ఏఈవోలు రామ్మోహన్, జూసెట్టి కృష్ణ,రమేష్ బాబు, శ్రవణ్ కుమార్, రఘు, ఆలయ సిబ్బంది, పెద్ద ఎత్తున భక్తజనం పాల్గొన్నారు.

## బ్యాంకుల్లో లావాదేవీలపై

# నిఘా పెట్టండి..

**హైదరాబాద్, మార్చి 19 (అక్షరం న్యూస్)**

సార్వత్రిక ఎన్నికల సంరంభానికి తెర లేచింది. వచ్చేనెల 19న తొలి దశ పోలింగ్ కోసం బుధవారం కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేయనున్నది. ఈ నేపథ్యంలో ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు వివిధ పార్టీలు, అభ్యర్థులు డబ్బు విరివిగా పంపిణీ చేసే అవకాశాలు ఉన్నాయి. ఎన్నికల ప్రక్రియ సాగుతున్న వేళ.. బ్యాంకుల్లో అనుమానాస్పదంగా సాగే ఆర్థిక లావాదేవీలపై నిఘా పెట్టాలని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. ఈ విషయమై అన్ని రాష్ట్రాల ఎన్నికల ప్రధానాధికారుల (సీఈఓ)కు ఉత్తర్వులు జారీ చేసింది. రెండు నెలల్లో రూ.లక్ష పై చిలుకు డిపాజిట్, విత్ డ్రాయల్ చేసిన అకౌంట్స్, ఒకే జిల్లాలో పలువురికి ఆన్ లైన్లో నగదు బదిలీ చేసిన ఖాతాల వివరాలను సేకరించాలని పేర్కొంది.

వివిధ బ్యాంకుల్లో రూ.లక్షకు మించి డిపాజిట్ చేసిన అభ్యర్థి, ఆ అభ్యర్థి కుటుంబ సభ్యులు, పార్టీల ఖాతాల వివరాలను సేకరించాలని సీఈఓలను ఈసీ ఆదేశించింది. రూ.10 లక్షలు డిపాజిట్ చేసిన ఖాతాల వివరాలను ఆదాయం పన్ను విభాగం అధికారులకు అందజేయాలని సూచించింది. జిల్లా ఎన్నికల అధికారులు అన్ని బ్యాంకుల నుంచి సమాచారం తెప్పించుకోవాలని, ఆ డేటాలో అనుమానాస్పదమైన లావాదేవీలు ఉంటే వాటి వివరాలను ఫ్లయింగ్ స్క్వాడ్లకు ఇవ్వాలని పేర్కొంది. ఎన్నికల వేళ అనుమానాస్పద లావాదేవీలను గుర్తించడానికి బ్యాంకులు అదనపు సిబ్బందిని నియమించాల్సి ఉంటుంది.

## ఈడీ సమన్లను ఢిల్లీ హైకోర్టులో

# సవాలు చేసిన కేజ్రీవాల్

**న్యూఢిల్లీ, మార్చి 19 (అక్షరం న్యూస్)**

ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసు ఆసక్తికరమైన మలుపులు తిరుగుతోంది. మనీలాండరింగ్ కింద తనకు ఇంతవరకూ జారీ చేసిన సమన్లను ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్, ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ మంగళవారంనాడు ఢిల్లీ హైకోర్టులో సవాలు చేశారు. దీనిపై హైకోర్టు ధర్మాసనం బుధవారం విచారణ జరుపనుంది.

ఎక్సైజ్ పాలసీ మనీలాండరింగ్ కేసులో మార్చి 21న తమ ముందు హాజరుకావాలంటూ కేజ్రీవాల్కు ఈడీ గత ఆదివారంనాడు తొమ్మిదోసారి సమన్లు పంపింది. గతంలో జారీ చేసిన ఎనిమిది సమన్లలో ఆరింటికి గైర్హాజర్ అయ్యారంటూ ఈడీ ఇచ్చిన రెండు ఫిర్యాదులపై కేజ్రీవాల్కు ఢిల్లీ హైకోర్టు బెయిలు మంజూరు చేసిన మరుసటి రోజే ఆయనకు ఈడీ తాజా సమన్లు పంపడం విశేషం. కాగా, ఎక్సైజ్ పాలసీ కేసులో ఈడీ ఇంతవరకూ ఆప్ నేతలు మనీష్ సిసోడియా, సంజయ్ సింగ్, పార్టీ కమ్యూనికేషన్స్ ఇన్చార్జి విజయ్ నాయిర్, కొందరు లిక్కర్ వ్యాపారులను అరెస్టు చేసింది. బీఆర్ఎస్ నేత కె.కవితను గతవారంలో అరెస్టు చేసింది.

## అనౌన్స్ మెంట్ ప్రకటించిన నేపథ్యంలో జిల్లాలో మాడల్ కోడ్ అమలులోకి వచ్చింది

**ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా**

**జగిత్యాల, మార్చి 19 (అక్షరం న్యూస్)**

భారత ఎన్నికల కమీషన్ లోకసభ ఎన్నికల నిర్వహణకు అనౌన్స్ మెంట్ ప్రకటించిన నేపథ్యంలో జిల్లాలో మాడల్ కోడ్ అమలులోకి వచ్చినదని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. మంగళవారం ఐడిఓసి మినీ సమావేశ మందిరంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, లోకసభ ఎన్నికల నిర్వహణకు ఎన్నికల కమీషన్ ప్రకటించిన దరిమిలా రాజకీయ పార్టీలు వారి ప్రచారం నిర్వహణలో భాగంగా ప్రచార వాహన, మైకు, ఇతరత్రా అనుమతి లకు సింగిల్ విండో పద్ధతీలో సువిధ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా కర పత్రాలు, ఫ్లెక్సీ లు, ఇతర ప్రచార సామాగ్రిల అనుమతులకు మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ కి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 7,09,311 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఇందులో 3,40,627 మంది పురుషులు, 3,68,650 మంది స్త్రీలు, 34 మంది థర్డ్ జెండర్ లు ఉన్నారని తెలిపారు. దివ్యంగులు 31,954 మంది ఉన్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 785 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, ఇందులో పట్టణ ప్రాంతాలలో 201, గ్రామీణ ప్రాంతాల్లో 584 కేంద్రాలు ఉన్నాయని వివరించారు. కలెక్టరేట్ లో జిల్లా కంట్రోల్ రూం నిరంతరంగా పనిచేస్తుందని. అత్యవసర, ఇతర సేవలకు 1800 425 7620 కంట్రోల్ రూం నెంబర్ కు, 1959 హెల్ప్ లైన్ కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని. మాడల్ కోడ్ అమలుకు 18 ఫ్లయింగ్ స్క్వాడ్, 18 స్టాటిస్టిక్ సర్వైలేన్స్ టీమ్ లు, 18 మాడల్ కోడ్ అధికారులు, 6 వీడియో వీవింగ్ టీమ్ లు, 91 సెక్టరల్ అధికారులను నియమించామని, 7 అంతర్ జిల్లా చెక్ పోస్టు లను ఏర్పాటు చేయడం జరిగిందని. ఎన్నికలను సజావుగా నిర్వహించెందుకు రాజకీయ పార్టీల ప్రతినిదులు సహకరించాలని కోరారు. ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ, రాజకీయ పార్టీలు వారి ప్రచారం కోసం అవసరమైన అనుమతులు పొందాలని, జాగ్రత్తలు తీసుకోవాలని. ఓటరు ఎలాంటి ప్రలోభాలకు గురి చేయకూడదని. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అంతకుముందు మాస్టర్ ట్రైనర్ పడాల తిరుపతి పవర్ పాయింట్ ద్వారా ఎన్నికల ప్రవర్తన నియమావళి, అనుమతులు, వంటి అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు దివాకర, రాంబాబు, ఆర్డీఓ లు మధుసూదన్, ఆనంద్ కుమార్, డిప్యూటీ సీఈవో రఘువరన్, రాజకీయ పార్టీల ప్రతినిదులు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి నిర్మాణానికి భూ సర్వే ప్రక్రియ పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-మంచిర్యాల వరంగల్ గ్రీన్ ఫీల్డ్ కారిడార్ నిర్మాణానికి భూ సేకరణ ప్రతిపాదనలు రూపొందించాలి**
**-భూ సేకరణ ప్రతిపాదనల రూపకల్పనపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి, ప్రతినిధి మార్చి- 19 అక్షరం న్యూస్**

వరంగల్ -మంచిర్యాల మధ్య 4 లైన్ల గ్రీన్ ఫీల్డ్ కారిడార్ జాతీయ రహదారి నిర్మాణానికి అవసరమైన భూసేకరణ చేపట్టుటకు భూ సర్వే నిర్వహించి శనివారం లోగా సంబంధిత నివేదికలుసమర్పించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ తన క్యాంప్ కార్యాలయంలో మంచిర్యాల-వరంగల్ జాతీయ రహదారి భూ సేకరణ సర్వే ప్రతిపాదనల రూపకల్పనపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి వరంగల్-మంచిర్యాల మధ్య 4 వరుసల గ్రీన్ కారిడార్ జాతీయ రహదారి కోసం పెద్దపల్లి జిల్లాలోని మంథని, రామగిరి, ముత్తారం మండలాల్లో అవసరమైన భూ సేకరణ చేపట్టుటకు సర్వే చేసి ప్రతిపాదనలను తయారు చేయాలని కలెక్టర్ సూచించారు. రోడ్లు, భవనాల శాఖ, అటవీ శాఖ, గ్రామీణ నీటి సరఫరా శాఖ, మిషన్ భగీరథ ఇంట్రా, ఉద్యానవన శాఖ అధికారులు జాతీయ రహదారి నిర్మించడం వల్ల ఆయా శాఖల పరిధిలో కలిగే నష్టాలకు, వాటి పునరుద్ధరణకు తీసుకోవాల్సిన చర్యలు, అదే విధంగా సేకరించాల్సిన భూమి , రైతులకు చెల్లించాల్సిన నష్టపరిహారం, తదితర అంశాలపై సంపూర్ణ నివేదిక రూపొందించాలని అన్నారు. జాతీయ రహదారి నిర్మాణానికి భూ సేకరణకు సంబంధించి భూ సర్వేను అధికారులు కట్టుదిట్టంగా పూర్తి చేయాలని, భూ సేకరణ చట్టం ప్రకారం రైతులకు తప్పనిసరిగా నష్టపరిహారం అందుతుందని, ప్రభుత్వం ప్రకటించే పరిహారం పట్ల రైతులకు సంతృప్తి కలగని నేపథ్యంలో వారు అప్పీలు చేసుకునే అవకాశం కూడా ఉంటుందని, రైతులకు నష్టపరిహారం అందే విధంగా చర్యలు తీసుకుంటామని భరోసా కల్పిస్తూ భూ సర్వే ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో మంథని రెవెన్యూ డివిజన్ అధికారి హనుమా నాయక్, జిల్లా అటవీ శాఖ అధికారి శివయ్య, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి, ఆర్.డబ్ల్యు.ఎస్.,ఆర్.అండ్ బి., సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టిపిసిలో డి టైప్ అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్వాడ సంబరాలు




**జ్యోతి నగర్ మార్చి 19 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:**

జాతీయ పోషణ మాసం సందర్భంగా ఐసీడీఎస్ ప్రాజెక్టు రామగుండం అర్బన్ అధికారి స్వరూపరాని , సూపర్ వైజర్ యూ. పుష్పలత సూచన మేరకు మంగళవారం ఎన్ టి పి సి, జ్యోతి నగర్, పి టి ఎస్ లోని డి టైప్ క్వార్టర్స్ అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా అంగన్వాడి టీచర్ కె సుజాత శిశుసంరక్షణ ప్రతిఒక్కరిని ఆరోగ్యకరమైన శిశువుగా తయారు చేయడానికి అంగన్వాడి కేంద్రాలలో నాణ్యమైన పౌష్టికాహారం అందిస్తున్నాం అని అన్నారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు తల్లి తండ్రులతో ప్రతిజ్ఞ చేపించారు. ఈరోజు నేను నాదేశం లోని పిల్లలు, బాలికలు, మహిళలను పోషణ లోపం నుంచి విముక్తి చేస్తు, ఆరోగ్య వంతులను చేస్తానని మాటిస్తున్నాను. జాతీయ పోషణాపక్షం సంధర్భంగా నేను ప్రతి ఇంటికి సరైన పోషణ, పోషకాహారం, త్రాగు నీరు, పరిశుభ్రతలపై సమాచారం ఇస్తాను. నేను పోషణ అభియాను ను దేశవ్యాప్త జనచైతన్యంగా మలుస్తాను, ప్రతి ఇల్లు బడి పల్లె పట్టణం సరైన పోషణ నినాదాలతో మారు మ్రోగెల చేస్తాను. ఈజన చైతన్యంద్వారా నాదేశ సోదర సోదరీమణులు, పిల్లలు,సంపూర్ణ ఆరోగ్య వంతులవుతారు.మెరుగైన శక్తి సామర్ధ్యాలతో జీవితాలను సార్ధకం చేసుకుంటారు ఇదే నా ప్రతిజ్ఞ అని ప్రతి ఒక్కరి చేత చేపించించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ కె సుజాత, ప్రైమరీ పాఠశాల హెచ్ ఎమ్ అనురాధ, ఉపాధ్యాయుడు ప్రశాంత్ రెడ్డి, యువరత్న పబ్లిక్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు జనగామ తిరుపతి, ఆయ పుష్ప పేరెంట్స్ జహీరభాను, స్వర్ణకుమారి, రామోజీ రావు, శ్రావ్య, ధీనమని, శంకర్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు




# నామినేటెడ్ పదవుల్లో ముస్లిం మైనార్టీలకు కాంగ్రెస్ పార్టీ మొండిచెయ్యి

**-పార్టీలు మారిన వాళ్లకే ప్రాధాన్యత ఇవ్వడం, వాళ్లకే నామినేట్ పదవులు ఇవ్వడం సహించదగ్గ విషయం కాదు**
**- కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో అండగా ఉన్న ముస్లిం మైనార్టీలకు నామినేట్ పదవుల్లో అవకాశం కల్పించాలి.**



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ మార్చి.19/ అక్షరం న్యూస్**

నామినేటెడ్ పోస్టుల భర్తీలో ముస్లిం మైనార్టీలను కాంగ్రెస్ పార్టీ విస్మరిస్తుందని , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషి ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషి మంగళవారం ఆయన కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ ఖాన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషి మాట్లాడుతూ జరిగిన ఎన్నికల్లో ప్రభుత్వం ఏర్పడడంలో నూటికి 99శాతం మైనార్టీ ఓట్లు కాంగ్రెస్ పార్టీకే వేసి ప్రభుత్వం ఏర్పడడంలో ముఖ్య పాత్ర వహించడం జరిగిందన్నారు. పదేళ్లు టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండి పెట్టిన అనేక ఇబ్బందులను ఎదుర్కొంటూ కాంగ్రెస్ పార్టీ అధికారమే లక్ష్యంగా పనిచేస్తూ అధికారం రావడంలో కీలకమైన పాత్ర వహించి, కష్టపడ్డ వాళ్లను మరిచిపోయి నిన్న మొన్న పార్టీలు మారిన వాళ్లకే ప్రాధాన్యత ఇవ్వడం ,వాళ్లకే నామినేట్ పదవులు ఇవ్వడం సహించదగ్గ విషయం కాదని మండి పడ్డారు. పదేళ్లు టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉండి జల్సాలు చేసుకుని ఇప్పుడు అధికారం కోల్పోయిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే కాంగ్రెస్ పార్టీలో చేరి మరలా జల్సాలు చేయటానికి పునుకుంటున్నారని, గ్రేటర్ హైదరాబాద్ ను వదిలేసి బయట ఉన్న జిల్లాలో ముస్లిం మైనార్టీలో కాంగ్రెస్ పార్టీకే అండగా నిలబడ్డారని, నిన్న విడుదల చేసిన కార్పొరేషన్ పదవుల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి ముస్లిం మైనార్టీలకు అవకాశం ఇవ్వకపోవడం చాలా బాధాకరమని, ఇప్పటికైనా కష్టపడ్డ వాళ్ళు ఎవరో కష్టపడని వాళ్ళు ఎవరో గుర్తించి వాళ్లకు నామినేట్ పదవుల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో ముస్లిం మైనార్టీ నాయకులకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షుడు కరీం పాషా, జిల్లా మైనార్టీ కార్యదర్శి గౌస్, పట్టణ మైనార్టీ అధ్యక్షుడు జానీ, పట్టణ మైనార్టీ ఉపాధ్యక్షుడు షేక్ అక్బర్ ,పట్టణ మైనార్టీ ప్రధాన కార్యదర్శి ఖమర్, లక్ష్మీదేవి పల్లి మండల మైనార్టీ అధ్యక్షుడు అయూబ్ ఖాన్, టౌన్ మైనార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ దావూద్, అమీరుద్దీన్, అహ్మద్, గౌస్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ టౌన్ మైనారిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎం. డి. దావూద్

**మైనారిటీ ప్రజల అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేస్తా ఎం.డి.దావూద్**

**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ మార్చి.19/ అక్షరం న్యూస్ :**

కాంగ్రెస్ పార్టీ కొత్తగూడెం మైనారిటీ టౌన్ వర్కింగ్ ప్రసిడెంట్ గా ఎం.డి దావుద్ ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. డిసిసి ప్రసిడెంట్ పోదెం వీరయ్య ఆదేశాల మేరకు డిసిసి మైనారిటీ అధ్యక్షుడు మహమూద్ ఖాన్, వైస్ ప్రెసిడెంట్ కరీం పాషా సోమవారం రాత్రి అధికారికంగా ప్రకటించారు. అనంతరం నియామక పత్రాన్ని పొదెం వీయయ్య క్యాంప్ కార్యాలయంలో టీపీసీసీ సభ్యులు నాగ సీతారాములు, టీపీసీసీ సభ్యుడు ఏ బ్లాక్ మెంబర్ జెబి శౌరి, మైనారిటీ నాయకులు ఎండి గౌస్ ,షకీల్ ,యాకూబ్ ,అస్లం, నియామక పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా దావుద్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ అవకాశాన్ని కల్పించినందుకు కాంగ్రెస్ పార్టీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ కోసం శ్రమించే వారికి ఎప్పుడూ పార్టీ సందర్భాన్ని బట్టి సముచిత స్థానం కలిపిస్తుందన్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, మైనారిటీ వర్గాల ప్రజల అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేస్తానని , ఎల్లవేళలో కార్యాకర్తలకు, మైనారిటీలకు అందుబాటులో ఉండి అండగా నిలుస్తానని స్పష్టం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, డిప్యూటి సిఎం మల్లు బట్టి విక్రమార్క, రాష్ట్ర సిఎల్ పి నాయకుడు, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ, సమాచార, భవన నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రాజ్యసభ ఎంపి, ఎఐసిసి మైనారిటీ చైర్మన్ ఇమ్రాన్ ప్రతాప్ ఘరి, రాజ్యసభ ఎంపి రేణుకాచౌదరికి, పార్టీ అగ్రనాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. దావుద్ నియామకంపై కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.




## పవిత్ర రంజాన్ మాసం నేపథ్యంలో అవసరమైన ఏర్పాట్లు చేయాలి



**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**పెద్దపల్లి, ప్రతినిధి మార్చి 19 అక్షరం న్యూస్**

పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా అవసరమైన ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంభందిత అధికారులను ఆదేశించారు. రంజాన్ మాసం నేపథ్యంలో చేపట్టాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ వివిధ శాఖల అధికారులకు ఆదేశాలను జారీ చేశారు. జిల్లాలోని మసీదుల వద్ద పారిశుధ్యం పాటించాలని, మసీదుకు వచ్చే రోడ్ల మరమ్మత్తులు పూర్తి చేయాలని, మసీదు చుట్టు ప్రక్కల ఉన్న వీధిలైట్లు, హైమాస్ లైట్లు వెలగాలని, ఇఫ్తార్ నేపథ్యంలో ప్రత్యేక పారిశుధ్య చర్యలు చేపట్టాలని , రంజాన్ పర్వదినం నాడు ఈద్గా, మసీదుల వద్ద చెత్త తొలగించే విధంగా ఏర్పాట్లు చేయాలని, వర్షాల నేపథ్యంలో నీరు నిల్వ ఉండకుండా ప్రత్యేక బృందాలను సిద్ధం చేయాలని కలెక్టర్ మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీ శాఖలను ఆదేశించారు. రంజాన్ మాసం నేపథ్యంలో పటిష్ట బందోబస్తు ఉండే విధంగా పోలీస్ శాఖ చర్యలు తీసుకోవాలని, ఎక్కడ ట్రాఫిక్ సమస్య ఉత్పన్నం కాకుండా జాగ్రత్త వహించాలని, రంజాన్ పర్వదినం నాడు మసీదుల వద్ద ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, రాత్రిపూట సైతం వాణిజ్య సముదాయాలు తెరిచేందుకు అనుమతించాలని కలెక్టర్ పేర్కొన్నారు. రంజాన్ నెల సందర్భంగా త్రాగునీరు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని, పైప్ లైన్ లేని ప్రాంతాలలో అదనపు నీటి ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని, నీటి సరఫరాలో ఎక్కడా లీకేజీలు, కలుషితం కాకుండా చూసుకోవా లని, విద్యుత్ శాఖ అధికారులు నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చూడాలని, రంజాన్ పండుగ నాడు అదనపు పాలు అందుబాటులో ఉండాలని , గ్యాస్ రిఫిల్లింగ్ కొరత రాకుండా చూడాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

## నీటి ఎద్దడిని నివారించాలని వినతి



కరీంనగర్/సైదాపూర్,మార్చి19(అక్షరం న్యూస్):నీటి ఎద్దడిని నివారించాలని బిఆర్ఎస్ నాయకులు ఎంపీడీఓ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు.గ్రామాల్లో నీటి కరువు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని వేసవి కాలం వస్తుందని,నీటి కరువు వస్తుందని చేతిపంపు (బోరింగ్) రిపేర్,బోర్ మోటార్ల రిపేర్ చేసీ ఎండాకాలంలో గ్రామల ప్రజలకు నీటి కరువు లేకుండా ముందస్తు సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రాన్ని బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు గ్రామ అధ్యక్షుడు కూతురు విద్యాన్ రెడ్డి ఆధ్వర్యంలో ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పైడిపెల్లి రవిందర్,దోనికెన రమేష్ ,పొడిశెట్టి కొమురయ్య, దాసరి కనుకయ్య,బోనగిరి అనిల్,గుజ్జిక సూర్య తేజ లు పాల్గొన్నారు.

## సెయింట్ జోసెఫ్ లో గ్రాడ్యుయేషన్ ప్రోగ్రాం

**చిన్నారుల ఆట పాటలతో ఆహ్లాదం**









**జ్యోతి నగర్ మార్చ్ 19 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

విశ్వ భారతి విద్యాసంస్థలలో భాగమైనటువంటిరామగుండంలోని సెయింట్ జోసెఫ్ హైస్కూల్లో మంగళవారం యూకేజీ విద్యార్థులను ప్రీ ప్రైమరీ ఎడ్యుకేషన్ పూర్తి చేసుకొని ప్రైమరీ క్లాస్ కు ప్రమోట్ అవుతున్న సందర్భంగా వారిని గ్రాడ్యుయేషన్ డ్రెస్ మరియు క్యాప్ ధరింపచేసి గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 21 డివిజన్ కార్పొరేటర్ ఫాతిమా సలీం బేగ్ పాల్గొన్నారు...విశ్వ భారతి విద్యా సంస్థల చైర్మన్ బందారపు యాదగిరి గౌడ్ మాట్లాడుతూ మీ చిన్నారుల గురించి పెద్దయ్యాక ఏమవ్వాలి అని ఈ వయసు నుంచే కలలు కంటూ దానికి అనుగుణంగా మీ పిల్లలను తీర్చిదిద్దుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ నోయల్ జోసఫ్, ప్రిన్సిపాల్ బందారపు తిరుపతి గౌడ్, డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ ఆశాలత మేడం పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి దాదాపుగా 80 మంది తల్లిదండ్రులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు ఈ కార్యక్రమంలో యూకేజీ చిన్నారులు తమదైన శైలిలో సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నారు.

## లైన్ లారీ యజమానులకు అండగా ఉంటా

**రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్**



**జ్యోతి నగర్ మార్చ్19 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం లారీ యజమానుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం గంగానగర్ సంఘ కార్యాలయం ఆవరణలో జరిగిన సమావేశంలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. లారీ యజమానుల సంక్షేమ సంఘం అధ్యక్షులు కందుకూరు శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఠాకూర్ గారు మాట్లాడుతూ బొగ్గు యూరియా రవాణా చేసే లైన్ లారీలకు రోజు ఒక ట్రిప్ అయినా పడాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే అన్నారు. సింగరేణి ఇటు ఎరువుల కర్మాగారం యాజమాన్యంతో మాట్లాడి ఎక్కువ లోడింగ్ ఇచ్చేలా కృషి చేస్తానని అన్నారు. గతంలో రామగుండం ఏరియా నుంచి రోజు వందలాది లారీలు ఇతర పరిశ్రమలకు బొగ్గు సరఫరా చేసేవని ఆయన గుర్తు చేశారు. చాలామంది లారీల ఫీల్డ్ వదులుకున్నారని ప్రస్తుతం లారీలు ఉన్న యజమానులకు వారు లోడింగ్ లేకపోతే ఎలాంటి ఆర్థిక ఇబ్బందులకు లోనవుతారో తనకు తెలుసు అని అన్నారు. ప్రతి ఒక్క లారీ యజమాని ధైర్యంగా ఉండాలి అధైర్య పాడవద్దు మీ నేను ఉన్న ఈ సమస్య రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పూర్తి స్థాయిలో పరిష్కారం అయ్యే విదంగా చేస్తాను అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లారీ యజమానుల సంఘం కార్యదర్శి దామోదర్ రెడ్డి ఉపాధ్యక్షులు సంతోష్ రావు కోశాధికారి నరసింహారెడ్డి మాజీ నాయకులు మునీందర్ మామిడాల చంద్రయ్య అమ్మబాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు మహంకాళి స్వామి మారెల్లి రాజిరెడ్డి పాత పెల్లి ఎల్లయ్య ఎండి అసిఫ్ పాషా కాల్వ లింగస్వామి రాజేష్ తదితరులు పాల్గొన్నారు. తమ అసోసియేషన్కు గౌరవ అధ్యక్షుడిగా నియమితులైన సందర్భంగా మక్కాన్సింగ్ కు లారీ యజమానులు సత్కరించారు.



## బిక్కనూరులో రోడ్డెక్కిన అన్నదాతలు.. జాతీయ రహదారిపై ధర్నా



**కామారెడ్డి, మార్చి 19 (అక్షరం న్యూస్)**
కామారెడ్డజిల్లా బిక్కనూరులోరైతులు ఆగ్రహంతో రెడ్డెక్కారు. వడగళ్ల వానకు నష్టపోయిన రైతులు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు బిక్కనూరు మండలం అంతంపల్లి శివారులోని జాతీయ రహదారిపై రెండు గంటల పాటు ధర్నా చేపట్టారు.
అకాల వర్షాలు పంటలనుతీవ్రంగా దెబ్బతీశాయని, లక్షల రూపాయల పెట్టుబడి పెట్టడంతో అప్పుల పాలయ్యామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి రైతులను ఆదుకోవాలన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు రైతులకు నచ్చజెప్పి ట్రాఫిక్ క్లియర్ చేశారు.

## వీధి కుక్కల బీభత్సం..

### ఒక్క రోజే ఏడుగురు చిన్నారులపై దాడి



**నాగర్‌కర్నూల్, మార్చి 19 (అక్షరం న్యూస్)**
రాష్ట్రంలో వీధికుక్కలుస్వైర విహారం చేస్తున్నాయి. మనుషులు, పశువులపై దాడి చేస్తూ బీభత్సం సృష్టిస్తున్నాయి. తాజాగా నాగర్‌కర్నూలు జిల్లాలో వీధి కుక్కలు ఒక్క రోజే ఏడుగుఉ చిన్నారులపై దాడి చేశాయి. గాయపడిన చిన్నారులను హాస్పిటల్స్‌లో చేర్పించారు.
కాగా, అధికారులకు ఫిర్యాదు చేస్తే పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుక్కలు ఎప్పుడు ఎవరిపైనా దాడి చేస్తాయోనని భయాందోళనలకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వీధి కుక్కల కట్టడికి చర్యలు తీసుకుకోవాలని కోరుతున్నారు.

## సొంత గూటికి బాలేశ్వర్ గుప్తా

### కిషన్‌రెడ్డి సమక్షంలో బీజేపీలో చేరిన ఎంపీపీ బాలేశ్వర్‌గుప్తా




**తాండూరు, మార్చి 19 (అక్షరం న్యూస్)**
తాండూరులో బీఆర్ఎస్ పార్టీకి మరో షాక్ తగిలింది. యాలాల ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా సోమవారం బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి బీజేపీలో చేరారు. గతంలో బీజేపీలో పని చేసిన బాలేశ్వర్‌గుప్తా తర్వాత కాంగ్రెస్ నుంచి ఎంపీపీగా ఎన్నికై బీఆర్ఎస్‌లో చేరారు. తిరిగి సోమవారం సొంతగూటికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సమక్షంలో బీజేపీ కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, బీజేపీ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డి, చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే రత్నం ఉన్నారు.

## భద్రాద్రి రామయ్య దర్శనం ఇక ఉచితం

### కండిషన్స్ అప్లై



**భద్రాచలం, మార్చి 19 (అక్షరం న్యూస్)**
భద్రాద్రి రామాలయం అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. స్థానిక భక్తులను దృష్టిలో ఉంచుకుని ఉచిత దర్శనం అవకాశం కల్పించారు. ఈ నిర్ణయం నేటి నుంచే అమల్లోకి వచ్చింది. ఇకపై భద్రాచలం స్థానికులు తమ గుర్తింపు కార్డును చూపి. రూ. 100 క్యూలైన్లలో ఉచితంగా ప్రవేశించవచ్చు. తద్వారా రామయ్యను ఉచితంగా దర్శించుకోవచ్చు.అయితే, ఇక్కడ ఒక కండీషన్ ఉంది. ప్రతి మంగళవారం, బుధవారం, గురువారం రోజుల్లో సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు మాత్రమే ఈ ఉచిత దర్శనం అవకాశం ఉంటుంది. మిగతా సమయాల్లో యధావిధంగా ఉంటాయి. ఈ విషయాన్ని ఆలయ ఈవో రమాదేవి వెల్లడించారు.



# తెలంగాణలో మరో రెండురోజులు గాలివానలు..!



**హైదరాబాద్, మార్చి 19 (అక్షరం న్యూస్)**
తెలంగాణలో గడిచిన మూడురోజులుగా వడగండ్ల వర్షాలు కురుస్తున్నాయి. పలుచోట్ల ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడుతున్నాయి. అకాల వర్షాలకు అన్నదాతలకు భారీగా నష్టం కలుగుతున్నది. మామిడి, జామ, మక్క, జొన్న తదితర పంటలకు భారీగా నష్టం కలిగిస్తున్నాయి. అయితే, రాగల మరో రెండురోజులు రాష్ట్రంలో ఈదురుగాలులతో వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది.
ఈ మేరకు పలు జిల్లాల్లకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. మంగళవారం నుంచి బుధవారం వరకు రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని హైదరాబాద్ ప్రాంతీయ వాతావరణ కేంద్రం చెప్పింది. గంటకు కిలోకు 30-40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. బుధవారం నుంచి గురువారం వరకు ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో వానలు పడే అవకాశం ఉందని పేర్కొంది.

## నకిలీ ఆర్పీఎఫ్ ఎస్ఐని అరెస్ట్ చేసిన పోలీసులు



**హైదరాబాద్, మార్చి 19 (అక్షరం న్యూస్)**
ఏడాది కాలంగా నకిలీ ఎస్ఐగా చెలామణి అవుతున్న యువతిని సికింద్రాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళ్తే..నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లికి చెందిన యువతి మాళవిక నిజాం కాలేజీలో డిగ్రీ పూర్తి చేసింది. 2018లో అర్.పి.ఎఫ్ ఎస్ఐ పరీక్ష రాసి దాదాపు అన్ని అర్హతలు సాధించింది. కానీ మెడికల్ చెకప్‌లో దృష్టి లోపం కారణంగా తిరస్కరణకు గురైంది. అయితే అప్పటికే తల్లిదండ్రులతో పాటు బంధువులకు తాను ఎస్ఐ అవుతున్నట్లు చెప్పుకుంది.తన పరువు పోతుందని భావించిన మాళవిక ఎస్ఐ యూనిఫాం కుట్టించుకోవడంతో పాటు, నకిలీ ఐడీ కార్డ్ చేయించుకుని ఎస్ఐగా చెలామణి అవుతున్నది. ఈ క్రమంలో పెళ్లి సంబంధం చూసేందుకు సదరు యువతి యూనిఫాంలోనే వెళ్లింది. అయితే అబ్బాయి తరఫున బంధువులు పై అధికారులను సంప్రదించగా యువతి మోసం బయటపడింది. పోలీసులకు సమాచారం ఇవ్వండంతో అర్.పి.ఎఫ్ పోలీసులు మాళవికను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

## బీజేపీలో హీట్ పెంచుతున్న ఖమ్మం టికెట్







**ఖమ్మం, మార్చి 19 (అక్షరం న్యూస్)**
బీజేపీలో ఖమ్మం ఎంపీ టికెట్ హీట్ పెంచుతోంది. టికెట్ హామీతోనే బీఆర్ఎస్‌కు గుడ్‌బై చెప్పిన జలగం వెంకట్రావు కాషాయ కండువా కప్పుకున్నారు. దీంతో ఖమ్మం నుంచి జలగం వెంకట్రావు అభ్యర్థిత్వం దాదాపు ఖరారైంది. కానీ చివరి నిమిషంలో ఖమ్మం టికెట్‌ను బీజేపీ పెండింగ్‌లో పెట్టింది. అయితే ఖమ్మం బీజేపీ టికెట్ తనదేనని జలగం వెంకట్రావు చెబుతున్నారు. ఖమ్మం టికెట్‌పై పార్టీ సరైన సమయంలో నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. పార్టీ సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌ను మర్యాదపూర్వకంగా కలిసినట్టు తెలిపారు. టికెట్ ఎవరికనేది త్వరలో తెలుస్తుందని పేర్కొన్నారు. ఖమ్మం టికెట్ టీడీపీకి కేటాయిస్తారన్న అంశం తన పరిధిలోనిది కాదని చెప్పారు. పొత్తుల అంశం పార్టీ పెద్దలు చూసుకుంటారన్న జలగం.. ఖమ్మం టికెట్ తనకే దక్కుతుందన్న విశ్వాసం ఉందని పేర్కొన్నారు.

## పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించండి

**మక్తల్, మార్చి 19 (అక్షరం న్యూస్)**
చేసిన పనులకు ఇవ్వాల్సిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఇవాళ మక్తల్ ఎంపీడీవో కార్యాలయం ముందు మండల సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో మాజీ సర్పంచులు ఆందోళన చేపట్టారు. 2009 ఫిబ్రవరి 2 నుండి సర్పంచులుగా బాధ్యతలు చేపట్టిన తాము గ్రామాల్లో పల్లె ప్రకృతి వనాలు, నర్సరీల ఏర్పాటు, వైకుంఠధామం నిర్మాణం, డంపింగ్ యార్డ నిర్మాణం ,సిసి రోడ్లు, డ్రైనేజీ, శానిటేషన్, హరితరం వంటి ఎన్నో పనులు చేపట్టామని ఇప్పటికీ తమకు ఒక్కో పంచాయతీలో రూ.5 నుండి 10 లక్షల దాకా బిల్లులు రావాల్సి ఉందని మాజీ సర్పంచులు ఆందోళన వ్యక్తం చేశారు.తమకు న్యాయంగా చెల్లించాల్సిన బిల్లులను వెంటనే చెల్లించాలని లేదంటే పెద్ద ఎత్తున ఆందోళనకు పూనుకోవాల్సి వస్తుందని ఈ సందర్భంగా మాజీ సర్పంచులు హెచ్చరించారు. డిమాండ్లతో



కూడిన వినతిపత్రాన్ని వారు ఎంపీడీవో గోవిందరావుకు అందజేశారు. సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి బిల్లులు వచ్చే విదంగా కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎంపీడీవో మాజీ సర్పంచులకు హామీ ఇచ్చారు.

## బీఆర్ఎస్ అస్తిత్వంపై బలంగా కొడుతున్న తెలంగాణా సీఎం రేవంత్ రెడ్డి!!

**హైదరాబాద్, మార్చి 19 (అక్షరం న్యూస్)**
తెలంగాణ రాష్ట్రంలో రాజకీయ సమీకరణాలు శరవేగంగా మారుతున్నాయి. గతంలో తెలంగాణ రాష్ట్రంలో ఒక వెలుగు వెలిగిన బీఆర్ఎస్ పార్టీని నిర్వీర్యం చేసే పనిలో ప్రతిపక్ష పార్టీలు ఉన్నాయి. బీఆర్ఎస్ అధినేత కేసిఆర్ రాజకీయ భవిష్యత్తును ప్రశ్నార్ధకం చేసే పనిలో కాంగ్రెస్ పార్టీ వేస్తున్న అడుగులు, ఆపరేషన్ ఆకర్ష కేసీఆర్ కు షాక్ ఇస్తున్నాయి.ఇప్పటికే బీఆర్ ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలను ఆహ్వానిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ అస్తిత్వంపై బలంగా దెబ్బ కొడుతున్నారు. లోక్సభ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చేలోపు మరో నలుగురు ఐదుగురు కీలక నేతలను పార్టీలో చేర్చుకోవడానికి కాంగ్రెస్ అగ్ర నేతలు వేగంగా చక్రం తిప్పుతున్నారు. బీఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్యేలుగా ఉన్నవారిని కాంగ్రెస్ బాట పట్టించే పనిలో పడ్డారు.
ముఖ్యంగా బీఆర్ ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరే అర్థ బలం ఉన్నవారిని లోక్సభ బరిలో నిలపాలని కాంగ్రెస్ పార్టీ ఆలోచిస్తుంది.గ్రేటర్ హైదరాబాద్ లో మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం మూడు స్థానాలను మాత్రమే గెలుచుకున్న కాంగ్రెస్ పార్టీ ఈసారి లోక్సభ ఎన్నికలలో అన్ని స్థానాలను కైవసం చేసుకోవడానికి వ్యూహాత్మకంగా ముందుకు వెళుతోంది.
ఈ మేరకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కూడా ప్రకటన చేశారు. రేవంత్ రెడ్డి మాటలు వెనుక పెద్ద వ్యూహం ఉన్నట్టు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని గులాబీ ఎమ్మెల్యేలను, ముఖ్య బీఆర్ఎస్ నేతలను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకునేందుకు రంగ సిద్ధం చేశారని టాక్ వినిపిస్తుంది. ఇప్పటికే చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇప్పటికే మాజీ మేయర్ మొంతు రామ్మోహన్ పార్టీ లో చేరారు.ఇక ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్న మరో ఇద్దరు మాజీ మంత్రులు, మరో ఇద్దరు సీనియర్ ఎమ్మెల్యేలు, తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన వ్యక్తి పార్టీలో చేరేందుకు సుముఖత వ్యక్తం చేయగా ఎన్నికల నోటిఫికేషన్ లోపు వీరు చేరికలు ఉంటాయని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు.
మొత్తంగా తెలంగాణ రాష్ట్రంలో లోక్సభ ఎన్నికలలోపే కేసీఆర్ పార్టీకి చెక్ పెట్టే ప్లాన్ లో ఉన్న రేవంత్ రెడ్డి అదును చూసి కేసీఆర్ పైన, బిఆర్ఎస్ పార్టీ అస్తిత్వం పైన బలంగా దెబ్బ కొడుతున్నారు.



## ఆర్టీసీ ఉద్యోగుల హెచ్ఆర్ఏను సవరించిన యాజమాన్యం



**హైదరాబాద్, మార్చి 19 (అక్షరం న్యూస్)**
ఉద్యోగుల ఇంటి అద్దె భత్యం ను ఆర్టీసీ యాజమాన్యం సవరించింది. జీవో నంబర్ 53 ప్రకారం హెచ్ఆర్ఏ సవరణ చేయాలని 2020లో ఆర్టీసీ యాజమాన్యాన్ని ప్రభుత్వం ఆదేశించింది. అప్పుడు ఆర్టీసీ ఉద్యోగుల పే రివిజన్ చేయకపోవడంతో హెచ్ఆర్ఏ సవరణను ఆర్టీసీ తాత్కాలికంగా నిలుపుదల చేసింది. తాజాగా 2017 పే స్కేల్‌ని రివిజన్ చేసి ఉద్యోగులకు 21 శాతం ఫిట్‌మెంట్‌ను ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే జీవో నంబర్ 53 ప్రకారం.. ఉద్యోగుల హెచ్ఆర్ఏను యాజమాన్యం నిర్ణయం తీసుకున్నది. హెచ్ఆర్ఏ సవరణపై జరుగుతున్న అసత్య ప్రచారం నేపథ్యంలో టీఎస్ ఆర్టీసీ యాజమాన్యం వివరణ ఇచ్చింది.

## తెలంగాణా కాంగ్రెస్ అభ్యర్థుల ఖరారు నేడే

### కాంగ్రెస్ సిఈసి భేటీకి సీఎం రేవంత్ రెడ్డి!!



**హైదరాబాద్, మార్చి 19 (అక్షరం న్యూస్)**
లోక్సభ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల కావడంతో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఆచితూచి వ్యవహరిస్తోంది. మిగతా పార్టీలు ఇప్పటికే అభ్యర్థులను ఖరారు చేయగా, కాంగ్రెస్ పార్టీ నుండి విజయ అవకాశాలు ఉన్నవారికి కేటాయించి, తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక స్థానాలు విజయం సాధించి రాహుల్ గాంధీకి గిఫ్ట్ గా ఇవ్వాలని టిపిసిసి చీఫ్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భావిస్తున్నారు.ఈ క్రమంలో 17 స్థానాలకు గాను నాలుగు సీట్లు ప్రకటించగా, నేడు మిగతా 13 స్థానాలలో మెజారిటీ స్థానాల అభ్యర్థులను ఖరారు చేయనున్నట్లు సమాచారం. తెలంగాణ లోక్సభ అభ్యర్థులను ఖరారు చేస్తున్న నేపథ్యంలో టికెట్ ఎవరికి ఇస్తారు అన్న దానిపైన తీవ్ర ఉత్కంఠ నెలకొంది.లోక్సభ ఎన్నికలకు పార్టీ అభ్యర్థుల మూడో జాబితాను ప్రకటించడానికి సీఈసీ నేడు, రేపు భేటీ కానుంది. ఇప్పటికే 82 పార్లమెంట్ స్థానాలకు కాంగ్రెస్ అభ్యర్థులను ప్రకటించిన అధిష్టానం ఇప్పుడు మూడవ జాబితాను ఫైనల్ చేయనుంది. దేశవ్యాప్తంగా పొత్తుల లో భాగంగా భాగస్వామ్య పక్షాలకు పోను, మిగిలిన సీట్లలో కాంగ్రెస్ అభ్యర్థులను ఖరారు చేయవలసి ఉంది.
నేడు జరగనున్న సీఈసీ భేటీలో అగ్ర నేతలు పాల్గొని లిస్టు ఫైనల్ చేయనున్నారు. కాంగ్రెస్ కేంద్ర కార్యాలయంలో పార్టీ చీఫ్ మల్లికార్జున ఖర్గే ఆధ్వర్యంలో జరిగే ఈ భేటీలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, కేసి వేణుగోపాల్, అధిర్ రంజన్ చౌదరి, అంబికా సోనీ తదితరులు పాల్గొననున్నారు. భాగస్వామ్య పక్షాలకు పోనూ, మిగిలిన సీట్లలో కాంగ్రెస్ అభ్యర్థులను ఖరారు చేయవలసి ఉంది.

ఈ భేటీలోనే తెలంగాణలో గతంలో ప్రకటించిన స్థానాలకు మినహాయించి, మిగిలిన స్థానాలకు కూడా అభ్యర్థులను కమిటీ ఖరారు చేయనుంది. ఒకటి రెండు రోజుల్లో మూడవ జాబితాను విడుదల చేసే అవకాశం ఉన్నట్టు సమాచారం. ఇక నేటి సమావేశంలో అభ్యర్థుల ఖరారు చేయడంతో పాటు ఎన్నికల ముసాయిదా మేనిఫెస్టో పై కూడా ఈ భేటీలో చర్చించి ఆమోదించనున్నారు.



# సిఆర్పిఎఫ్ 85వ వార్షికోత్సవ సందర్భంగా రక్తదానం చేసిన 212 బెటాలియన్ జవాన్లు



భద్రాచలం ఎటపాక /మార్చి 19 /అక్షరం న్యూస్ : ఎటపాక 212 సిఆర్పిఎఫ్ బెటాలియన్ తన క్యాంపస్‌లో సిఆర్పిఎఫ్ 85వ వార్షికోత్సవాన్ని జరుపుకున్నారు. సిఆర్పిఎఫ్ యొక్క అమరవీరులకు అధికారులు మరియు విశ్రాంతి దళాలు నివాళులు అర్పించడంతో కార్యక్రమం ప్రారంభమైంది, తర్వాత క్వార్టర్ గార్డ్‌లో కమాండెంట్ 212 గౌరవ వందనం స్వీకరించారు అనంతరం కమాండెంట్ మాట్లాడుతూ సిఆర్పిఎఫ్ వార్షికోత్సవ ప్రాముఖ్యత గురించి దళాలకు వివరించారు. ఈ కార్యక్రమానికి అనుబంధంగా భద్రాచలం సివిల్ హాస్పిటల్ సహకారంతో యూనిట్ రక్తదాన శిబిరాన్ని నిర్వహించింది. అధికారులతో సహా దాదాపు 25 మంది సైనికులు రక్తదానం చేశారు. భారీ సంఖ్యలో జవాన్లు పాల్గొనడంతో యూనిట్ స్పోర్ట్స్ ఈవెంట్‌ను నిర్వహించడంతో కార్యక్రమం ముగిసింది. అనంతరం సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమం, వివిధ సైనికులు తమ ప్రతిభను కనబరుస్తూ అద్భుతంగా ప్రదర్శించారు ఈ అద్భుతమైన రోజును గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా, ఎస్ హెచ్ దీపక్ కుమార్ శ్రీవాస్తవ్, సి ఓ. దినేష్ కుమార్, 2%×%/ సి అన్ని సబార్డినేట్ అధికారులు మరియు సైనికులతో ఎం ఓ డాక్టర్ మల్లేశ్వర్ రావు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీకి తిప్పనసిద్ధులు రాజీనామా..టీజేఎస్‌లో చేరిక



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /మార్చి 19/ అక్షరం న్యూస్ : బిఆర్ఎస్ పార్టీకి, ఆ పార్టీ సీనియర్ నాయకులు, తొలితరం ఉద్యమకారులు తిప్పనా సిద్ధులు రాజీనామా చేశారు. ప్రొఫెసర్ కోదండరాం సమక్షంలో టీజేఎస్ పార్టీలో చేరారు..పార్టీలో చేరిన తిప్పన సిద్ధులకు పార్టీ కండువా కప్పి ఆ పార్టీలోకి ఆహ్వానించారు కోదండరాం..

# ప్రజా వర్గ పోరాటాలను ముందుకు తీసుకుపోవడమే కామ్రేడ్ మల్లు స్వరాజ్యం కు ఇచ్చే ఘన నివాళి

- తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని వక్రీకరిస్తున్న మతోన్మాదులు
- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ మార్చి 19 /అక్షరం న్యూస్ :

ప్రజా వర్గ పోరాటాలను ముందుకు తీసుకుపోవడమే అమరజీవి కామ్రేడ్ మల్లు స్వరాజ్యం కు మనం ఇచ్చే ఘన నివాళి అని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు మహిళా ఉద్యమ నేత కామ్రేడ్ మల్లు స్వరాజ్యం రెండవ వర్ధంతి కార్యక్రమం పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన కామ్రేడ్ చంద్రరావు భవన్ నందు జరిగింది. ముందుగా మల్లు స్వరాజ్యం చిత్రపటానికి మచ్చ వెంకటేశ్వర్లు పూలమాలవేసి నివాళులు అర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వ్యక్తి చాకిరి విముక్తి కోసం, సామాజిక న్యాయ సాధన కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో వీరోచితంగా పోరాడిన అమరజీవి కామ్రేడ్ మల్లు స్వరాజ్యం అని అన్నారు. నాటి నైజాం నవాబు దుర్మార్గపు పరిపాలన కు వ్యతిరేకంగా, పటేల్, పట్వారిలు జమీందారులు జాకీర్దారులు భూస్వాముల దోపిడీకి వ్యతిరేకంగా సంఘం పెట్టి, ఎర్రజెండా చేతపట్టి భూస్వాములను, నైజాం రజాకారులను తరిమి కొట్టిన వీర వనిత విప్లవ దృవతార కామ్రేడ్ మల్లు స్వరాజ్యం అని అన్నారు. నిజాం సంస్థానంలో కనీస పౌర హక్కులు విద్య, వైద్య అవకాశాలు శూన్యం, రైతుల మీద మోయలేని పన్నుల భారం, మధ్యయుగాలనాటి ఫ్యూడల్ అణచివేత, అనంతపులి ధాన్యం వసూళ్లు, రాచరిక రాజ్యం దురాగతాలు, దుర్మార్గాలు సాంఘిక దోపిడీ, ఆర్థిక దోపిడీ, ప్రజల ప్రాణ రక్షణ దుర్మార్గపు పరిపాలన కు వ్యతిరేకంగా నాడు సాగిన తెలంగాణ రైతాంగ పోరాటం లో కామ్రేడ్ మల్లు స్వరాజ్యం ది కీలక పాత్ర పోషించారని అన్నారు. సాయుధ పోరాట ఫలితంగా తెలంగాణలో 3000 గ్రామాల్లో గ్రామ రాజ్యాలు ఏర్పడ్డాయని, 4000 మంది కమ్యూనిస్టులు, ప్రజలు వీర మరణం పొందారని, పది లక్షల ఎకరాలు భూములు పేదలకు పంపిణీ చేయబడ్డాయని భూస్వాముల భూములు గడీలు ప్రజల స్వాధీనమైనవని అన్నారు. అటువంటి మహోన్నత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నేడు మతోన్మాదులు వక్ర భాష్యాలు చెబుతున్నారని, వీరోచిత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి మతం రంగు పులిమి చరిత్రను వక్రీకరిస్తున్నారని విమర్శించారు. వాస్తవ వాస్తవాలు తెలంగాణ ప్రజలకు తెలుసునని అన్నారు. రానున్న కాలంలో ప్రజా వర్గ పోరాటాలు విస్తృతంగా నిర్వహించడమే అమర జీవి కామ్రేడ్ మల్లు స్వరాజ్యం కు మనవిచ్చే ఘన నివాళి అని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి కే బ్రహ్మాచారి పార్టీ సీనియర్ నాయకులు జివిఎస్ శంకర్రావు, పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకట రామారావు, నాదెళ్ల లీలావతి పట్టణ కమిటీ సభ్యులు ఎస్ నాగరాజు, శాఖ కార్యదర్శి జి నాగలక్ష్మి, మురళీకృష్ణ, ముత్తయ్య, రాయల రాములు తదితరులు పాల్గొన్నారు.

# సినీ ఇండస్ట్రీ సీనియర్ నటుడు డాక్టర్ మురళీమోహన్ సమక్షంలో తెలంగాణ మూవీ టీవీ, డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్ కమిటీ సభ్యులకు ఘన సన్మానం

### టిఎంటిడిఎయు యూనియన్ సభ్యులకు అవకాశాలు కల్పించండి - యూనియన్ ప్రెసిడెంట్ ఏ.రాజశేఖర్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మార్చి 19/ అక్షరం న్యూస్ : ఫిలిం అండ్ టెలివిజన్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, తెలుగు సినిమా వేదిక ఆధ్వర్యంలో బంజారాహిల్స్ ఎల్వీ ప్రసాద్ ఆడిటోరియం ల్యాబ్ లో సినీ సీనియర్ నటుడు డాక్టర్ మురళీమోహన్ సినిమా రంగంలో 50 సంవత్సరాలుగా విజయవంతంగా సినీ ఇండస్ట్రీలో కొనసాగుతున్న సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ మూవీ టీవీ డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్ ఎన్నికలలో నూతనంగా ఎన్నికైన సభ్యులందరికీ డాక్టర్ మురళి మోహన్ చేతుల మీదుగా ఫిలిం అండ్ టెలివిజన్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, తెలుగు సినిమా వేదిక ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రెసిడెంట్ ఏ రాజశేఖర్ (శుభోదయం సుబ్బారావు) మాట్లాడుతూ.. సినీ సీనియర్ నటుడు డాక్టర్ మురళీమోహన్ సినిమా రంగంలో 50 సంవత్సరాలు పాటు రాణించడం చాలా గొప్ప విషయమని, ఆయన సినిమా రంగంలోనే కాకుండా వ్యాపార రంగంలోనూ, రాజకీయ రంగంలోనూ అత్యున్నత స్థాయికి ఎదిగారన్నారు. ఆయన చేతుల మీదుగా ఫిలిం అండ్ టెలివిజన్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, తెలుగు సినిమా వేదిక ఆధ్వర్యంలో తెలంగాణ మూవీ టీవీ డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్ కమిటీ సభ్యులకు సన్మానం జరగడం ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. ఈ వేదికపై ఎంతోమంది డైరెక్టర్స్, ప్రొడ్యూసర్స్ ఉన్నారని మరి మా యూనియన్ లో 1200 మందికి పైగా సభ్యులు ఉన్నారని, సినీ రంగంలో అన్ని క్యారెక్టర్లకు ఉపయోగపడే ఆర్టిస్టులు ఉన్నారని, వారికి అవకాశం కల్పించాలన్నారు. 30 ఇయర్స్ ఇండస్ట్రీ పృథ్వీరాజ్ అనివార్య కారణాలవల్ల కార్యక్రమానికి రాకపోవడంతో ఆయన కుమార్తె కొత్త రంగుల ప్రపంచం మూవీ హీరోయిన్ శ్రీలు పృథ్వీరాజ్ మెమొంటో షీల్డ్ ను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ టి పి సి ఇండియా ప్రెసిడెంట్ చైతన్య జంగా, కార్యదర్శి వర్మ పాకాల పాటి, టి ఎఫ్ సి సి కార్యదర్శి దామోదర ప్రసాద్, కోశాధికారి తుమ్మల ప్రసన్నకుమార్, తెలంగాణ మూవీ టీవీ డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రాథోడ్, మహిళా వైస్ ప్రెసిడెంట్ పద్మ రేఖ, కార్యదర్శి బోయిడి నూకరాజు, సహకార్యదర్శి రజిని శ్రీకళ, రామ్మోహన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కెపి రెడ్డి, మరియు ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ బండి సౌదామని, ఎల్ పద్మావతి, నాగమణి, మాధురి, వర్షిత, ఆకెళ్ళ గోపాలకృష్ణ, సంజీవరావు, ర్యాలి మోహన్రావు, మల్లాది వెంకట కుటుంబ శర్మ, జూనియర్ శోభన్ బాబు, కందుల శివ, కొత్త రంగుల ప్రపంచం హీరో క్రాంతి, ప్రముఖ సినీ నటులు, పి ఆర్ ఓ గోంగూర శ్రీనివాసరావు టీవీ ఆర్టిస్టులు, తెలంగాణ మూవీ టీవీ డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్ సీనియర్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రాన్ని దర్శించిన ఈవో



భద్రాద్రి కొత్తగూడెం /దుమ్ముగూడెం /మార్చి 19/ అక్షరం న్యూస్ : మండలం నర్సాపురంలోని ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన చిన్న అరుణాచలం అరుణాచలేశ్వర స్వామి వారిని మంగళవారం భద్రాచలం శ్రీ సీతా రామచంద్రస్వామి వారి ఆలయ ఈవో రమాదేవి దర్శించుకున్నారు. ఆలయం ప్రాంగణం మొత్తం సందర్శించి. స్వామి వారికి అభిషేకం, అర్చన చేశారు. ఈసందర్భంగా చిన్న అరుణాచలం వ్యవస్థాపకులు శివ నాగస్వామి ఆలయ జ్ఞాపికను ఈవోకి అందజేశారు.

# వివిధ పార్టీల నుండి కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు



హన్మకొండ జిల్లా /విశాల్ భవన్ /అక్షరం న్యూస్

వరంగల్ పశ్చిమ నియోజకవర్గం పలు డివిజన్ల నుండి సుమారు 100 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు తాళ్లపల్లి రవీందర్ (జేక్   ) ఆధ్వర్యంలోపెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు మంగళవారం రోజున విశాల్ భవన్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూఎన్నికల సందర్బంగా ఇచ్చిన హామీలను బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేయకపోవడం, బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి మొన్నటి ఎన్నికల వరకు ప్రజలను మోస పూరిత మాటలతో మభ్యపెడుతూ కాలం వెల్లదీశారని అన్నాడు. పార్టీలో చేరిన కార్యకర్తలందరినీ కంటికి రెప్పలాకాపాడుకుంటానని హామీ ఇచ్చాడు. బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో కాంగ్రెస్ నాయకులు ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొన్నారని అన్నాడు. కాంగ్రెస్ పార్టీతోనే ప్రజాపాలన సాధ్యమని తెలిసి ఈ రోజు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నాడు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో బిఆర్ఎస్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి వేలుపుల జాన్ వెస్లీ, తాళ్లపల్లి చిన్న, గిరబోయిన శ్యామ్, పులి శేరు అరుణ్ కుమార్, పసునూరి మనోహర్, మంద సారయ్య, చింతల బిక్షపతి, అబ్రహం, చింతల మహేందర్, మహమ్మద్ ఇజాజ్, పి నరేష్, పసునూరి మున్నా, అంబాలా రాజు, ఆర్. ఏం. పి (డాక్టర్) పున్నం, ప్రసన్న, ప్రశాంత్, జగదీశ్, అవినాష్, మహేందర్, కిరణ్, రాజెష్మ మహేష్, సతీష్ తదితరులు చేరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు తాళ్లపల్లి సుధాకర్, నెక్కొండ కిషన్, తాళ్లపల్లి మేరీ, అనుకోటి పున్నం తదితురాలు పాల్గొన్నారు,

# పదవ తరగతి నేపథ్యంలో పరీక్షా కేంద్రాలను పరిశీలించిన కమిషనర్ శరత్‌చంద్ర



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మార్చి 19/ అక్షరం న్యూస్ : పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ బీ.శరత్‌చంద్ర స్పష్టం చేశారు. పదవ తరగతి పరీక్షలు నిర్వహిస్తున్న క్రమంలో బండ్లగూడ జాగీర్ నగర పాలక సంస్థ పరిధిలో 5వ వార్డులో ఎస్ ఎంపీ మోడల్ స్కూల్, 15 వ వార్డులో గౌతమ్ మోడల్ స్కూల్, 16 వ వార్డులో ప్రభుత్వం పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను కమీషనర్ బీ.శరత్ చంద్ర స్వయంగా పరిశీలించారు. ఏ ఇబ్బందులు రాకుండా పాఠశాల సిబ్బందితో చర్చించామన్నారు.

# చల్లా నర్సింహ్మారెడ్డిని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మార్చి 19/ అక్షరం న్యూస్ : ఇటీవల తెలంగాణ రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్మెన్‌గా నియమితులైన రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డిని మణికొండ మున్సిపాలిటీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు జితేందర్, కార్యనిర్వాహక అధ్యక్షులు కిరణ్ కుమార్, కౌన్సిలర్లు లక్ష్మీనారాయణ, పురుషోత్తంలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను వారు ఆయనను ఘనంగా సన్మానించారు. అనంతరం చల్లా నర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ తనపై ప్రభుత్వం నమ్మకంతో అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానన్నారు. కార్పొరేషన్ డెవలెప్‌మెంట్‌కు చైర్మెన్‌గా క్రియాశీలకంగా వ్యవహరిస్తానని వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాజు, ఇతర కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ చారి, షేక్ హాజీ, శ్రీనివాస్ రెడ్డి, శరత్, కస్తూరి శ్రావణ, జగదీశ్వర్, షానవాజ్, ఇనాయత్ తదితరులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వృద్ధురాలి శవము



జ్యోతి నగర్ మార్చ్19 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎన్టిపిసి లోని మేడిపల్లి సెంటర్ సాయి సేవ సమితి పక్కనగల రూము వద్ద మంగళవారం ఒక గుర్తు తెలియని వృద్ధురాలు చనిపోయి ఉన్నదనీ ఎన్టిపిసి ఎస్ ఐ టి ఉదయ్ కి రణ్ తెలిపారు. వృద్ధురాలి వయసు అందాజ 60 నుంచి 65 సంవత్సరాల మధ్య ఉంటుంది. ఎత్తు 4”9’ ఇంచులు ఉంటుంది, పసుపు రంగు టాప్ మాత్రమే ధరించి ఉన్నది. ఎవరైనా వృద్ధురాలిని గుర్తించిన యెడల ఈ క్రింద తెలుపబడిన ఫోన్ నెంబర్స్ కి సమాచారం అందించగలరనీ 87126 56526 ఫోన్ నెంబర్కు చేయాలని కోరారు.

# చల్లా నర్సింహ్మారెడ్డిని సన్మానించిన బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్

**ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్న చల్లా నర్సింహారెడ్డి బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్**



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మార్చి 19/ అక్షరం న్యూస్ : రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డిని అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ గా ఎన్నికైన సందర్భంగా ఆయనను తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి సంస్థ కో ఆపరేటివ్ ఫెడరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మర్యాదపూర్వకంగా పార్టీ కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బొర్రా జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ చల్లానర్సింహ్మారెడ్డి అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్కు చొరవతో పని చేయనున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జే నరేందర్, శంషాబాద్ మండల అధ్యక్షులు గడ్డం శేఖర్ యాదవ్, శంషాబాద్ మున్సిపాలిటీ అధ్యక్షులు సంజయ్ యాదవ్, బి బ్లాక్ అధ్యక్షులు ఖలీద్, మైలార్దేవ్పల్లి అధ్యక్షులు ధనంజయ, శాస్త్రిపురం అధ్యక్షులు తాజుద్దీన్, సులేమాన్ నగర్ డివిజన్ అధ్యక్షులు ఇస్మాయిల్, బలరాజు తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రామచంద్రపూర్ గౌడ సంఘం ఏకగ్రీవం



కోహెడ/సిద్దిపేట,మార్చి 19(అక్షరం న్యూస్) కోహెడ మండలం రామచంద్రపూర్ గౌడ సంఘం ఎన్నికలలో భాగంగా గౌడ సంఘం ఎన్నికల్లో ఏకగ్రీవంగా బాడీ సభ్యులను ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షులు గా కక్కేర్ల వేణుగోపాల్ , ఉపాధ్యక్షులు గా కొమిరె ఎల్లయ్య, డైరెక్టర్లుగా కొమిరె తిరుపతి, కొమిరె వీరయ్య, ఉత్కంమహేందర్ ఎన్నికైనారు ఎలక్షన్ అధికారి యండి మహబూబ్ అభి నియామక పత్రం గెలిచిన వారికి అందించారు

## ఎన్నికల సందర్భంగా లాడ్జిలను తనిఖీ చేసిన రామగుండం సీఐ



జ్యోతి నగర్ మార్చ్ 19 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ పార్లమెంట్ ఎన్నికల షెడ్యూలు విడుదల కావడంతో రామగుండం సిఐ ఆధ్వర్యంలో పోలీసులు పలు చర్యలు చేపట్టారు. రామగుండం సిఐ అజయ్ బాబు ఆధ్వర్యంలో ఎన్టిపిసి ఎస్ఐ ఉదయ్ కిరణ్ తదితరులు ఎన్టిపిసిఐ ఏరియాలోని లాడ్జిలను మంగళవారం రాత్రి తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించారు రూముల్లో ఉన్న వారి వివరాలు కనుకున్నారు లాడ్జిల్లో ఎలాంటి అసంఘిక కార్యకలాపాలకు పాల్పడకూడదని.. సరైన రికార్డులు మెయింటైన్ చేయాలని తదితర అంశాలు వివరించారు.

## దెబ్బతిన్న పంటలను పరిశీలించిన అధికారులు



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/మార్చి-19(అక్షరం న్యూస్)

ముస్తాబాద్ లోని పలు గ్రామాల్లో సోమవారం సాయంత్రం కురిసిన వర్షాలు , వడగళ్ల వల్ల కలిగిన పంట నష్టాన్ని క్షేత్ర స్థాయిలో జిల్లా వ్యవసాయ అధికారి, సందర్శించారు. ముస్తాబాద్, పోతుగల్, గన్నేవాని పల్లి, సేవాలాల్ తండ, మోర్రాయి పల్లి, ఆవునూర్, గూడెం ఇతర గ్రామాల్లో సుమారు 560 ఎకరాల్లో వరి పంట దెబ్బతిందని అంచనా వేసినట్లు తెలిపారు. దీన్ని ప్రభుత్వానికి నివేదించి తదుపరి ఆదేశాల మేరకు పూర్తి స్థాయిలో రైతు వారీగా అంచనా వేసి పంపటం జరుగు తుంది అని తెలిపారు ఈ పరిశీలన. కార్యక్రమము లో జిల్లా వ్యవసాయ అధికారి వి భాస్కర్, మండల వ్యవసాయ అధికారి జీ వెంకటేష్, ఆయా గ్రామాల ఏ ఈ ఓ లు, ప్రజా ప్రతినిదులు, రైతులు , పాల్గొన్నారు.

## ఓంకార్ ఆశ్రమానికి యాన గొంది పీఠాధిపతి



హత్నూర మండలం సిరిపుర గ్రామంలో గల మాత మనికేశ్వరి ఓంకార్ ఆశ్రమంలో వీరమ్మ మాతాజీ 17వ ఆరాధన మహోత్సవాలు జరుగుతున్నాయి ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం నాడు మాధవానంద సరస్వతి స్వామీజీ పాల్గొని భక్తులకు భక్తి మార్గం గురించి ప్రశాంత జీవితం కోసం చేయాల్సిన విధానాల గురించి తెలియజేశారు అదేవిధంగా రెండవ రోజు మంగళవారం నాడు యాన గొంది పీఠాధిపతి శివయ్య స్వామి వీరమ్మ మాతాజీ ఆరాధన మహోత్సవంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో భాగంగా హోమం గోమాత పూజ ధ్వజారోహణం 108 కలశములతో నాగ సింహాసనానికి అభిషేకం తర్వాత అమ్మవారి పాదుకుల పూజ మహా మంగళహారతి ప్రవచనాలు అన్నదాన కార్యక్రమం జరుపబడినది చెరుపబడినవి ఇందులో దేవదాస్ స్వామీజీ మరియు కమిటీ సభ్యులు భక్తులు ఆశ్రమం సిరిపురం

## చెక్ పోస్ట్ ను సందర్శించి సిపి అంబర్ కిషోర్



వరంగల్ జిల్లా/నర్సంపేట డివిజన్/మార్చి 19 అక్షరం న్యూస్/ నర్సంపేట

ఎన్నికల తేదీలను ఎన్నికల కమిషన్ ప్రకటించడంతో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎన్నికల నిబంధనల అమలులో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో చెక్ పోస్ట్ ఏర్పాటుకు పోలీసులు సిద్దమైనారు. ఇందులో భాగంగా నర్సంపేట పోలీస్ స్టేషన్ పరిధిలోనీ మహేశ్వరం వద్ద పోలీసులు ఏర్పాటు చేసిన పోలీస్ చెక్ పోస్ట్ ను పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సందర్శించ్చారు. ఈ సందర్భంగా చెక్ పోస్ట్ ఏర్పాట్లతో పాటు, తనిఖీలు నిర్వహించాల్సిన తీరును పోలీస్ కమిషనర్ సంబంధిత పోలీస్ అధికారులను పోలీస్ కమిషనర్ అడిగి తెలుసుకున్నారు.

## పరామర్శ



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/మార్చి-19(అక్షరం న్యూస్)

సోమవారం రోజు సాయంత్రం ఈదురు గాలులు రాళ్ల వర్షంతో ముస్తాబాద్ కొత్త బస్టాండ్ లోపెద్దచెట్టు విరిగి కరెంట్ పోల్ మీద పడి ఆ కరెంటు పోల్ విరిగి షాక్ తో ఎల్సాని ఎల్లయ్య మృతి చెందడం తో .మృతుని కుటుంబాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ళ బాల్ రెడ్డి ,జడ్పీటీసీ గుండం నర్సయ్య లు పరామర్శించారు.వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు..ప్రభుత్వం నుండి వారి కుటుంబాన్ని ఆదుకుంటామని భరోసా కల్పించారు వీరితోపాటు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు, ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కలకొండ కిషన్ రావు, ఉచ్చుడి బాల్ రెడ్డి,,రంజాన్ నరేష్, సోషల్ మీడియా నవీన్, వంశీ ,కొండయ్య, మల్లేష్ పలువురు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు..

## వీధికుక్కల బీభత్సం

- **ఒకేరోజు ఏడుగురు చిన్నారులపై దాడి**

హైదరాబాద్,మార్చి19( అక్షరం న్యూస్ రాష్ట్రంలో వీధికుక్కల స్వైర విహారం చేస్తున్నాయి. మనుషులు, పశువులపై దాడి చేస్తూ బీభత్సం సృష్టిస్తున్నాయి. తాజాగా నాగర్కర్నూలు జిల్లాలో వీధి కుక్కలు ఒక్క రోజే ఏడుగురుచిన్నారులపై దాడి చేశాయి. గాయపడిన చిన్నారులను హాస్పిటల్స్లో చేర్పించారు. కాగా, అధికారులకు ఫిర్యాదు చేస్తే పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుక్కలు ఎప్పుడు ఎవరిపైనా దాడి చేస్తాయోనని భయాందోళనలకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వీధి కుక్కల కట్టడికి చర్యలు తీసుకుకోవాలని కోరుతున్నారు.

## మహిళలను విచారించడంలో మార్గదర్శకాలు

- **సుప్రీంలో కేసు ఉపసంహరించుకున్న కవిత**

హైదరాబాద్,మార్చి19( అక్షరం న్యూస్ ఈడీ కేసులో మహిళలను విచారించేందుకు మార్గదర్శకాలను జారీ చేయాలని, అంత వరకూ ఢిల్లీ లిక్కర్ కేసులో తనను అరెస్ట్ చేయవద్దంటూ దాఖలైన పిటిషన్ను బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత (ఓఒఅ ఐజీలతిబిరజీ) తరపు న్యాయవాది ఉపసంహరించుకున్నారు. పిటిషన్ ఉపసంహరణకు జస్టిస్ బేలా ఎం త్రివేది ధర్మాసనం అనుమతి ఇచ్చింది. ఢిల్లీ లిక్కర్ కేసులో కవితను అరెస్ట్ చేసినందున గతంలో ఆమె దాఖలు చేసిన పిటిషన్ నిరర్ధకం అయినట్లు ఆమె తరుపు న్యాయవాది విక్రమ్ చౌదరి పేర్కొన్నారు. కవిత పిటిషన్ ఉపసంహరణకు ఈడీ తరపు న్యాయవాది ఎస్వీ రాజు అభ్యంతరం తెలపలేదు. కాగా.. తన అరెస్ట్ అక్రమమంటూ దాఖలు చేసిన ఎమ్మెల్సీ కవిత పిటిషన్పై సుప్రీంకోర్టు (ఃూబూస।ప। అనీబీసబి)లో నేడు విచారణ జరిగింది. కవిత తరపున వాదించాల్సిన సీనియర్ కౌన్సిల్ కపిల్ సిబల్ (ఐజూతి ఃూతిశిజీ) వేరే కోర్టులో బిజీగా ఉన్నందున 11 గంటలకు విచారణను ధర్మాసనం వాయిదా వేసింది. ఈ క్రమంలోనే తన అరెస్ట్పై కవిత దాఖలు చేసిన పిటిషన్పై 11 గంటలకు సుప్రీంకోర్టులో విచారణ జరగాల్సి ఉంది.

## సోషల్ మీడియాలో అభ్యంతరకర పోస్టులు

**చంద్రబాబుకు ఇసి నోటీసులు**

అమరావతి,మార్చి19 అక్షరం న్యూస్

ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఎపి రాజకీయాలు మరింత వేడెక్కుతున్నాయి. ముఖ్యమంత్రి జగన్ పై టిడిపి సోషల్ మీడియా అభ్యంతర కర పోస్టులు చేస్తోందని, ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తోందని ఎమ్మెల్సీ అప్పిరెడ్డి ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. ఫేస్ బుక్, ట్విట్టర్, యూట్యూబ్ ద్వారా జగన్ వ్యక్తిత్వంపై దాడి చేసే విధంగా ప్రచారం చేస్తోందని ఫిర్యాదులో ఆరోపించారు. అప్పిరెడ్డి ఫిర్యాదు మేరకు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి టిడిపి అధినేత చంద్రబాబుకు నోటీసులు ఇచ్చారు. దీంతో 24 గంటల్లోగా అసభ్యకర పోస్టులను తొలగించాలని సీఈవో ఆదేశించారు.

## జార్ఖండ్ గవర్నర్కు అదనంగా తెలంగాణ బాధ్యతలు

హైదరాబాద్,మార్చి19( అక్షరం న్యూస్ తెలంగాణ కొత్త గవర్నర్గా ఝార్ఖండ్ గవర్నర్ సీపీ రాధాకృష్ణకు అదనపు బాధ్యతలు అప్పగించారు. ప్రత్యక్ష రాజకీయాల్లోకి వస్తున్న తెలంగాణ గవర్నర్ తమిళిసై సోమవారం తన పదవికి రాజీనామా చేశారు. ఈ రాజీనామాను రాష్ట్రపతి ద్రౌపది ముర్మం ఆమోదించారు. దీంతో గవర్నర్ పోస్ట్ ఖాళీ అయ్యింది. అ క్రమంలో తాత్కాలిక గవర్నర్గా ఝార్ఖండ్ గవర్నర్ సీపీ రాధాకృష్ణకు అదనపు బాధ్యతలు అప్పగించారు. తెలంగాణకు పూర్తి స్థాయి గవర్నర్గా నియమించే వరకు తెలంగాణ గవర్నర్గా సీపీ రాధాకృష్ణన్ కొనసాగనున్నారు.

## కెసిఆర్ లక్ష్యంగా రాజకీయ కుట్రలు

- **కవిత అరెస్ట్ ఉద్దేశ్యం ఇదే కనిపిస్తోంది**
- **మాజీమంత్రుల విమర్శలు**



హైదరాబాద్,మార్చి19( అక్షరం న్యూస్

బ్యాంక్లకు లక్షల కోట్లు ఎగ్గొట్టి విదేశాలకు పారిపోయిన వారిని వదిలి కేవలం రాజకీయ కక్షతో కెసిఆర్ను అణచివేయాలన్న కుట్రతోనే కవితను అరెస్ట్ చేశారని మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్ తీవ్రంగా ఖండించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. కేసీఆర్ టార్గెట్గానే ఇవన్నీ జరుగుతున్నాయన్నారు. అధికారంలో ఉన్నామని భయ భ్రంతులకు గురిచేసి పార్టీలో చేర్చుకుంటామంటే కుదరదన్నారు. అసమానతలు, అణిచివేత ఉన్నందునే నక్సల్ బరి నుంచి తెలంగాణ ఉద్యమం వరకు పుట్టుకొచ్చాయని చెప్పుకొచ్చారు. ఈ గడ్డపై మరో ఉద్యమం పుట్టడం ఖాయమన్నారు. అన్ని వర్గాలను కడుపులో పెట్టుకుని కాపాడుకుంది కేసీఆర్ మాత్రమే అని శ్రీనివాస్గౌడ్ స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి విర్రవీగే మాటలు మానుకోవాలని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ వ్యాఖ్యలు చేశారు. గత సీఎం కేసిఆర్ తప్పు చేసినట్లు చెప్పడం మూర్ఖత్వమన్నారు. ఎంక్వైరీల పేరుతో గత పథకాలు ఎగ్గొడుతున్నారన్నారు. దళిత బంధు, గొర్రెల పంపిణీ ఆపేశారని మండిపడ్డారు. ఇస్తరో ఇవ్వరో ఆ వర్గాలకు సమాధానం చెప్పాలన్నారు. ఆరు గ్యారంటీలు అమలు చేయకుండా సీఎం చిల్లరగా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి భాషపై క్రిమినల్ కేసుపెట్టి జైల్కు పంపాలని కొప్పుల ఈశ్వర్ డిమాండ్ చేశారు.

## అకాల వర్షంతో రైతులకు నష్టం

- **వెంటనే ఆదుకోవాలన్న హరీష్ రావు**

హైదరాబాద్,మార్చి19( అక్షరం న్యూస్

అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు డిమాండ్ చేశారు. ఆదిలాబాద్, నిజామాబాద్, కామారెడ్డి, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, మెదక్, సిద్దిపేట, రంగారెడ్డి తదితర జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన వడగండ్ల వాన అన్నదాతను అతలాకుతలం చేసిందన్నారు. పంటలు చేతికి రానున్న సమయంలో కురిసిన వడగండ్ల వాన రైతులకు కన్నీరు మిగిల్చిందని చెప్పారు. రెండు, మూడు రోజులుగా అకాల వర్షాలు కురుస్తున్నప్పటికీ ప్రభుత్వం కనీసం స్పందించడం లేదని విమర్శించారు. వెంటనే ఎకరాకు రూ.10 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని ఎక్స్ వేదికగా డిమాండ్ చేశారు. 'ఆదిలాబాద్, నిజామాబాద్, కామారెడ్డి, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, మెదక్, సిద్దిపేట, రంగారెడ్డి తదితర జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన వడగండ్ల వాన అన్నదాతను అతలాకుతలం చేసింది. పంటలు చేతికి రానున్న సమయంలో కురిసిన వడగండ్ల వాన రైతులకు కన్నీరు మిగిల్చింది. వరి, మొక్కజొన్న, జొన్న పంటలతోపాటు బొప్పాయి, మామిడి సహా ఇతర ఉద్యాన పంటలు దెబ్బతినడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారు. గతంలో అకాల వర్షాల వల్ల రైతులు నష్టపోతే, అప్పటి ముఖ్యమంత్రి కేసిఆర్ గారు స్వయంగా వెళ్లి రైతులను పరామర్శించి భరోసా కల్పించారు. అక్కడికక్కడే ఎకరాకు రూ. 10 వేల నష్టపరిహారం ప్రకటించి అమలు చేశారు. రెండు, మూడు రోజులుగా అకాల వర్షాలు కురుస్తున్నప్పటికీ, ప్రభుత్వం కనీసం స్పందించడం లేదు. రాజకీయాలు తప్ప, రైతు ప్రయోజనాలు పట్టని కాంగ్రెస్.. ఇప్పటికైనా మేల్కొని అన్నదాతకు అండగా నిలవాలి. జరిగిన పంట నష్టాన్ని తక్షణమే అచనా వేయడంతో పాటు, ఎకరాకు రూ. 10 వేల నష్ట పరిహారం చెల్లించాలని బిఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం.' అని హరీశ్ రావు ట్వీట్ చేశారు.

## మావోయిస్టులకు భారీ దెబ్బ

**ఎన్కౌంటర్లో నలుగురు మావోల హతం**

ముంబయి,మార్చి19(: అక్షరం న్యూస్ మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లాలో ఎన్కౌంటర్ జరిగింది. మావోయిస్టులు-భద్రతా బలగాలకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో నలుగురు మావోలు చనిపోయారు. తెలంగాణ సరిహద్దు నుంచి మహారాష్ట్రలోనికి మావోయిస్టులు ప్రవేశిస్తుండగా వారిని భద్రత బలగాలు చుట్టుముట్టాయి. పోలీసుల అలికిడి విన్న మావోలు కాల్పులు జరపడంతో భద్రతా బలగాలు ఎదురుకాల్పులు జరిపారు. హతమైన మావోయిస్టులు తెలంగాణ కమిటీకి చెందిన వారిగా గుర్తించారు. మృతి చెందిన మావోలలో ఇద్దరిపై రూ.36 లక్షల రివార్డు ఉన్నట్టు సమాచారం. ఘటనా స్థలంలో నుంచి ఎకె 47 తుపాకులు, మందుగుండు సామాగ్రి, సాహిత్య పుస్తకాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మృతులలో మంచిర్యాల డివిజన్ కమిటీ సెక్రటరీ వర్గీస్, చెన్నూరు ఏరియా కమిటీ సెక్రటరీ మగ్తూ, కుర్సంగ్ రాజు, కుడిమెట్ట వెంకటేశ్లుగా గుర్తించారు.

# మంచు లక్ష్మి ఫాంటసీ మూవీ ఆదిపర్వం

హైదరాబాద్,మార్చి19( అక్షరం న్యూస్

మంచు లక్ష్మి ప్రధాన పాత్రలో నటించిన సోషియో ఫాంటసీ మల్టీ లింగ్యుల్ ఫిలిం ఆదిపర్వం చిత్రానికి సంజీవ్ మేగోటి దర్శకుడు. రావుల వెంకటేశ్వర్ రావు సమర్పణలో అన్వికా ఆర్ట్స్, ఎ.ఐ ఎంట్టంల్గ÷న్మెంట్స్ సంయుక్త నిర్మాణంలో ఐదు భాషల్లో ఈ సినిమా రూపుదిద్దుకుంది. ఈ చిత్రం 1974 నుంచి 1992 మధ్య జరిగే పీరియాడిక్ డ్రామాగా తెరకెక్కింది. సోమవారం ఐదు భాషల్లో ట్రైలర్ విడుదల చేశారు. తెలంగాణ ఎఫ్.డి.సి ఛైర్మన్ ఎన్. గిరిధర్ చేతుల మీదుగా ఆదిపర్వం తెలుగు ట్రైలర్ విడుదలైంది. జడ్చర్ల ఎమ్మెల్యే జె అనిరుధ్ రెడ్డి తమిళ ట్రైలర్, ప్రముఖ దర్శకులు నీలకంఠ కన్నడ ట్రైలర్, ప్రముఖ రియల్టర్ శిల్పా ప్రతాప్ రెడ్డి మలయాళ ట్రైలర్, చిత్ర సమర్పకులు రావుల వెంకటేశ్వర్ రావు హిందీ ట్రైలర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగు ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ సెక్రటరీ ప్రసన్న కుమార్, బిల్డర్ కైపా ప్రతాప్ రెడ్డి, నటీనటులు ఢిల్లీ రాజేశ్వరి, సత్య ప్రకాష్, శివ కంఠమనేని, వెంకట్ కిరణ్, జెమినీ సురేష్, ఆదిత్య ఓం, శ్రీజిత ఘోష్, సీనియర్ జర్నలిస్టులు ప్రభు, ఆర్.డి.ఎస్ ప్రకాష్, సినిమాటోగ్రాఫర్ ఎస్.ఎస్. హరీష్, ఎగ్జిక్యూటివ్ నిర్మాత ఘంటా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. అతిథులంతా సినిమా ఘన విజయం సాధించాలని ఆకాంక్షించారు. లక్ష్మి మంచు మాట్లాడుతూ.. 'నాకు సంజీవ్ గారు కథ చెప్పినప్పుడు ఇంత పెద్ద సినిమా తక్కువ సమయంలో ఎలా చేస్తారని అనుకున్నా. పోస్టర్ చూస్తుంటే నేను ఇన్ని క్యారెక్టర్లు చేశానా అనిపిస్తుంది. నవ రసాలు, అన్ని రకాల ఎమోషన్స్ ఈ సినిమాలో ఉన్నాయి. అందరికీ ఈ సినిమా నచ్చుతుంది. మా దర్శకుడు చాలా స్వీట్ పర్సన్. మా నిర్మాతలు కోరుకున్న దాని కంటే ఎక్కువ విజయం సాధించాలని కోరుతున్నా' అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓ అభిమాని మంచు లక్ష్మికి పాదాభివందనం చేయగా పెద్ద సంఖ్యలో తరలి వచ్చిన అభిమానులు మంచు లక్ష్మిని గజమాలతో సత్కరించారు. దర్శకుడు సంజీవ్ మేగోటి మాట్లాడుతూ.. 'మంచు లక్ష్మి గారి ద్వారా మీరు స్టార్ డైరెక్టర్ కాబోతున్నారని 'ఆదిపర్వం' పోస్టర్ చూసి చాలామంది చెప్పారని అది నాకు చాలా సంతోషంగా అనిపించిందని, అవార్డు వచ్చినంత ఆనందం వేసిందన్నారు.



ఈ మూవీలో మంచు లక్ష్మి గారి విశ్వరూపం చూస్తామని.. ఆదిత్య ఓం గారిని కొత్త పాత్రలో చూస్తారన్నారు. ఎస్తర్ కీలక పాత్ర చేశారన్నారు. శ్రీజిత ఘోష్ వద్దని 99 మంది చెబితే నేను ఒక్కడినే ఆ అమ్మాయి అయితే బాగుంటుందని చెప్పా అని ఆమె 1000 శాతం న్యాయం చేసిందన్నారు. క్షేత్ర పాలకుడిగా శివ కంఠమనేని, లక్ష్మి మంచుభర్త పాత్రలో జెమిని సురేష్, థియేటర్ ఆర్టిస్ట్ వెంకట్ కిరణ్ చక్కని నటన కనబరిచారన్నారు. మొత్తంగా ఈ సినిమాలో సుమారు 400 మంది నటించారన్నారు. ఈ సినిమాకు బలం, బలగం మంచు లక్ష్మి (ఓజీనిఇఌబీ ఒజీబఠపతి) గారని, దాదాపు 7 గెటప్స్ వేసిందన్నారు. దాదాపు 50 అడుగుల ఎత్తులో ్గ÷ట్స్ చేశారని, ఆవిడ లేకపోతే ఈ మూవీ లేదని. ఈ మూవీకి ఇంత ప్రాముఖ్యం వచ్చేది కాదని ఇది ఆరంభం మాత్రమే' అని అన్నారు.



## మహేశ్‌తో త్వరలోనే షూటింగ్ ప్రారంభం

### జపాన్ వెళ్లిన సందర్భంలో జక్కన్న వెల్లడి

హైదరాబాద్,మార్చి19( అక్షరం న్యూస్



రాజమౌళి - మహేశ్ బాబు కాంబినేషన్‌లో రానున్న సినిమాకు సంబంధించి కీలక అప్‌డేట్ వచ్చింది. ఇటీవల జపాన్ వెళ్లిన దర్శకుడు రాజమౌళి స్థానిక మీడియాతో మాట్లాడుతూ మహేశ్ బాబుతో సినిమా చేస్తున్నా. ఆయన మంచి నటుడు. చాలా అందంగా ఉంటారు. మీలో కొందరికి ఆయన గురించి తెలిసే ఉంటుంది. ఈ చిత్రానికి సంబంధించి ప్రీప్రొడక్షన్ వర్క్ జరుగుతోంది. త్వరలో చిత్రీకరణను ప్రారంభిస్తాం. వేగంగా నిర్మాణం పూర్తి చేసి మహేశ్‌బాబును ఇక్కడికి తీసుకురావాలని భావిస్తున్నా అని వెల్లడించారు. రామ్‌చరణ్, జూనియర్ ఎన్టీఆర్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'ఆర్‌ఆర్‌ఆర్'ను దర్శకుడు రాజమౌళి తెరకెక్కించారు. ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రం రికార్డులు సృష్టించింది. దీనిలోని 'నాటు నాటు' పాట బెస్ట్ ఒరిజనల్ సాంగ్ కేటగిరీలో ఆస్కార్‌ను సొంతం చేసుకుంది. ఈ సినిమా జపాన్‌లో గతేడాది విడుదలైంది. ఇటీవల అక్కడి ప్రేక్షకులతో కలిసి ఈ చిత్రాన్ని వీక్షించేందుకు రాజమౌళి జపాన్ వెళ్లారు. వారి అభిమానాన్ని ప్రశంసిస్తూ ఎక్స్‌లో ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. జపాన్‌వాసులు 'ఆర్‌ఆర్‌ఆర్' చిత్రాన్ని ఎంతగానో ఆదరిస్తున్నారు. అక్కడి ప్రజలు తమకు ఇష్టమైనవారికి 'ఆర్గామి క్రేన్స్'ను బహూకరించడం సంప్రదాయం. ఈ చిత్రాన్ని వీక్షించిన 83 ఏళ్ల వృద్ధురాలు నాకు దానిని ఆప్యాయంగా ఇచ్చారు. అందుకోసం థియేటర్ బయట ఆమె కొన్ని గంటలు ఎదురుచూశారు. వారి అభిమానానికి కృతజ్ఞతలు అని రాజమౌళి పేర్కొన్నారు. దీనికి సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం సోషల్‌మీడియాలో వైరల్ అవుతోన్నాయి.

## సూర్య మూవీ విడుదల వాయిదా



హైదరాబాద్,మార్చి19( అక్షరం న్యూస్

తమిళ అగ్ర కథానాయకుడు సూర్య, సుధా కొంగరాల కాంబినేషన్‌లో రానున్న సినిమా వాయిదా పడింది. ఈ విషయాన్ని చిత్రబృందం ఎక్స్ వేదికగా ప్రకటించింది. పురాణనూరు చిత్రీకరణ అధిక సమయం తీసుకుంటుంది. ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ వర్క్ జరుగుతోంది. ఈ చిత్రం మాకెంతో ప్రత్యేకం. ప్రేక్షకులకు నచ్చేలా తెరకెక్కించేందుకు ప్రయత్నిస్తున్నాం. త్వరలో షూటింగ్ ప్రారంభిస్తాం అని పేర్కొంది. 'ఈ సినిమా కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం. మీ కాంబినేషన్‌లో వచ్చిన 'సూరారై పోట్రు' (ఆకాశం నీ హద్దురా) మంచి విజయాన్ని అందుకుంది. ఈ చిత్రం కూడా హిట్ అవుతుందనే నమ్మకం ఉంది' అని అభిమానులు కామెంట్స్ పెడుతున్నారు. సూర్య43 వర్కింగ్ టైటిల్‌తో ఈ సినిమా తెరకెక్కనుంది. ఇందులో మలయాళ హీరో దుల్కర్ సల్మాన్, నజ్రియా, బాలీవుడ్ నటుడు విజయ్ వర్మ కీలక పాత్రల్లో నటించనున్నారు. జీవీ ప్రకాశ్ మ్యూజిక్ డైరెక్టర్. 2డీ ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తోంది. గతంలో దీనికి సంబంధించిన పోస్టర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. అందులో టైటిల్ 'పురాణనూరు' పేరుతో ముగుస్తుంది. ప్రస్తుతం సూర్య, శివ దర్శకత్వంలో 'కంగువా'లో నటిస్తున్నారు. దిశా పఠానీ కథానాయిక. బాబీ దేవోల్ ప్రతినాయకుడి పాత్రలో కనిపించనున్నారు. జగపతి బాబు, యోగిబాబు తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. వేసవిలో ఈ సినిమా విడుదల కానుంది.

## శివానీ నాగరం మంచి సింగర్

హైదరాబాద్,మార్చి19( అక్షరం న్యూస్



అంబాజీపేట మ్యారేజి బ్యాండు' చిత్రంతో హీరోయిన్‌గా పరిచయం అయిన తెలుగమ్మాయి శివాని నాగరం. సుహాస్ హీరోగా దుశ్యంత్ కటికినేని దర్శకత్వంలో ధీరజ్ మొగిలినేని నిర్మించిన ఈ చిత్రం ఫిబ్రవరి 2న రిలీజై మంచి విజయం దక్కించుకుంది. ఈ సినిమాలో హీరోయిన్ గా నటించిన శివాని తనదైన నటనతో..క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్ తో ఆడియన్స్ మనసులని దోచేసింది. అయితే ఈ అమ్మడికి నటనలోనే కాదు..సింగర్ గా కూడా తన సినిమా ప్రస్థానాన్ని కొనసాగిస్తోంది. లేటెస్ట్‌గా శివాని నాగరం సింగర్ గా అవతారమెత్తింది. ఆరంభం అనే సినిమాలో శివాని ఓ బ్యూటిఫుల్ లవ్ సాంగ్ పాడింది. 'అమాయకంగా హడావుడేమి లేక..తార చేరుకుందా ఇలా. అయోమయంగా తలాడించులాగ, నేల మారుతుందే ఎలా..కాలానికే కొత్త రంగు పూసే, మాయతార సొంతమేగా, హాయి సంతకాలు చేసేనా..' అంటూ మంచి లవ్ ఫీల్ తో ఓ మంచి కంపోజిషన్ తో సాగుతుందీ ఈ పాట. నిజానికి ఈ పాటకు మాత్రం శివాని నాగరం వాయిస్ స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచిందిని చెప్పొచ్చు. రీసెంట్?గా రిలీజ్ చేసిన ఈ పాట చాలా వినసొంపుగా ఉండటంతో పాటు లిరికల్ వీడియోలో శివాని నాగారం ఇచ్చిన పెర్ఫార్మన్స్ క్యూట్ గా తనవైపు తిప్పుకునేలా ఉంది. ఇక టాలీవుడ్ లో హీరోయిన్స్ గా రాణిస్తూనే..సింగర్స్ గా మారిన వాళ్ళు చాలానే ఉన్నారు. అందులో నిత్యామీనన్, శ్రుతి హాసన్, ఎన్టీఆర్, తమిళ హీరో శింబు, సిద్దార్ధ్ సహా ఎంతోమంది అదిరిపోయే పాటలు పాడారు.మరి న్యూ టాలెంటెడ్ శివాని హీరోయిన్ గా..సింగర్ గా ముందు ముందు ఎలా ఆకట్టుకుంటుందో చూడాలి. ఆరంభం సినిమా విషయానికి వస్తే..మోహన్ భగత్, సుప్రిత సత్యనారాయణ్, భూషణ్ కల్యాణ్, రవీంద్ర విజయ్ కీ రోల్స్ ప్లే చేస్తున్న మూవీ ఆరంభం. ఈ సినిమాను ఏవీటీ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై అభిషేక్ వీటీ నిర్మిస్తున్నారు.



## కారులో చెలరేగిన మంటలు

### ప్రయాణికులకు తప్పిన ముప్పు

హైదరాబాద్,మార్చి19( అక్షరం న్యూస్

ఎండాకాలం వచ్చిందంటే చాలు.. ఎలక్ట్రిక్ వెయికిల్ అయినా పెట్రోల్, డీజిల్ వెయికిల్స్ ఏవైనా మంటలు చెలరేగుతున్నాయి. వేసవి కాలం ప్రారంభంలోనే ఎండలు దంచికొడుతున్నాయి. కాబట్టి ఎందుకైనా మంచిది వాహనదారులు అలర్ట్ గా ఉండాలి. కారణాలు ఏవైనా ఈ మధ్య రోడ్డపైనే రన్నింగ్ లో ఉండగానే కారు, ద్విచక్ర వాహనాల్లో మంటలు చెలరేగుతున్న ఘటనలు ఎక్కువగా జరుగుతున్నాయి. తాజాగా హైదరాబాద్ చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం ఓ పెట్రోల్ బంక్ ముందు రోడ్డుపై కారు తగలబడిపోయింది. ఉన్నట్టుండి కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన ప్రయాణికులు కారు దిగడంతో ప్రమాదం తప్పింది. ఆ తర్వాత కారులో నుంచి దట్టంగా పొగలు వ్యాపించి... చూస్తుండగానే కారు పూర్తిగా కాలిపోయింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది.. కారును జేసీబీ సహాయంతో ఘటనా స్థలం నుంచి తీసుకెళ్లారు. లేటెస్ట్ గా హైదరాబాద్ లక్డీకపూల్ లో ఇలాంటి ఘటనే

# జోరు మీదున్న నటి కియారా

హైదరాబాద్,మార్చి19( అక్షరం న్యూస్

ఇప్పుడు బాలీవుడ్ లో అగ్ర నటీమణుల్లో స్థానం సంపాదించడానికి ప్రయత్నం చేస్తున్న నటీమణుల్లో కియారా అద్వానీ ఒకరు. రామ్ చరణ్ పక్కన 'గేమ్ చెంజర్' సినిమాలో కథానాయికగా నటిస్తోంది. శంకర్ దర్శకుడు, దిల్ రాజు నిర్మాత. ఈ సినిమా ఒక్క తెలుగులోనే కాకుండా, మిగతా భాషల్లో కూడా విడుదలయ్యే అవకాశాలు వున్నాయి. ఈ సినిమాతో పాటు ఇంకో పెద్ద సినిమా 'వార్ 2' లో కూడా కియారా కథానాయిక. గతేడాది ఫిబ్రవరి 7 తనతో ప్రేమలో వున్న సహచర నటుడు సిద్దార్థ్ మల్హోత్రా ని వివాహం చేసుకుంది కియారా అద్వానీ. తెలుగులో 'భరత్ అనే నేను' సినిమాతో మహేష్ బాబు పక్కన ఆరంగేట్రం చేసింది. ఆ తరువాత 'వినయ విధేయ రామ' అనే ఇంకో తెలుగు సినిమాలో నటించింది, ఇందులో రామ్ చరణ్ కథానాయకుడు. కియారా కి 'భరత్ అనే నేను' పెద్ద బ్రేక్ ఇచ్చిన సినిమా. తెలుగు సినిమా విడుదల సమయంలోనే 'లస్ట్ స్టోరీస్' అనే ఒక వెబ్ సినిమాలో ఒక బోల్డ్ పాత్రలో నటించి, అందరి దృష్టి ఆకర్షించింది. తెలుగులో పెద్ద విజయం సాధించిన 'అర్జున్ రెడ్డి' సినిమాని హిందీలో తెలుగు దర్శకుడు సందీప్ వంగా 'కబీర్ సింగ్' పేరుతో అర్జున్ కపూర్ కథానాయకుడిగా రీమేక్ చేశారు.



అందులో కియారా అద్వానీ కథానాయికగా నటించింది. హిందీలో కూడా ఇది పెద్ద విజయం సాధించింది. హిందీలో తన ప్రియుడు సిద్దార్థ్ మల్హోత్రా పక్కన నటించిన యుద్ధ నేపథ్యంలో వచ్చిన సినిమా 'షేర్ షా'. ఇది నేరుగా అమెజాన్ ప్రైమ్ వీడియో లో విడుదలైంది. ఈ సినిమా అటు విమర్శకుల ప్రశంశలు, ఇటు ప్రేక్షకుల మన్ననలు పొందింది. 2021లో వచ్చిన ఈ సినిమా తరువాత కియారా సినిమాలు అంతగా బాక్స్ ఆఫీస్ దగ్గర ప్రభావం చూపలేదని చెప్పాలి. కియారా ఇప్పుడు 'గేమ్ చేంజర్' సినిమాపై చాలా అసలు పెట్టుకున్నట్టు కనపడుతోంది. ఎందుకంటే ఇప్పుడు ఆమె చేతిలో ఈ ఒక్క తెలుగు సినిమానే వుంది. ఇది హిందీలో కూడా విడుదలవుతుంది అని అనుకుంటున్నారు. ఈ సినిమా విడుదల తరువాత ఆమె 'వార్ 2' షూటింగ్ లో పాల్గొంటారు. ఇందులో ఎన్టీఆర్, హ్రితిక్ రోషన్ లు కథానాయకులు.

# కాంగ్రెస్‌లో చేరిన వైసిపి ఎమ్మెల్యే

**టిక్కెట్ దక్కక పోవడంతో ఆర్థర్ కాంగ్రెస్‌లో చేరిక**

హైదరాబాద్,మార్చి19( అక్షరం న్యూస్

నంద్యాల జిల్లా నందికొట్కూరు వైసిపి ఎమ్మెల్యే టి.ఆర్థర్ మంగళవారం పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీ కండువాను కప్పి సాదరంగా షర్మిల పార్టీలోకి ఆహ్వానించారు. 2019 ఎన్నికల్లో గెలిచిన ఆర్థర్‌కు వైసిపి ఇటీవల టికెట్ ఇచ్చేందుకు నిరాకరించింది. ఈ క్రమంలో ఆర్థర్ కాంగ్రెస్‌లోకి చేరారు. రానున్న ఎన్నికల్లో నందికొట్కూరు నుంచి హస్తం పార్టీ తరపున ఆర్థర్ పోటీ చేసే అవకాశమున్నట్లు తెలుస్తుంది. మొత్తంగా ఎన్నికల ముందు అధికార వైసీపీకి ఊహించని షాక్ తగిలింది. కర్నూలు జిల్లా నందికొట్కూరు వైసీపీ ఎమ్మెల్యే ఆర్థర్ ఆ పార్టీకి గుడ్ బై చెప్పేసి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. మంగళవారం నాడు ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి సమక్షంలో ఆర్థర్ హస్తం గూటికి చేరారు. కండువా కప్పిన షర్మిల పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కాగా.. నందికొట్కూర్ నుంచి పోటీచేయడానికి వైసీపీ తరఫున ఆర్థర్‌కు టికెట్ దక్కలేదు. ఈయనకు హ్యాండిచ్చి దారా సుధీర్‌కు టికెట్ వైసీపీ ఇచ్చింది. ఆర్థర్ టికెట్ ఇవ్వొద్దని యువనేత బైరెడ్డి సిద్దార్థ్ రెడ్డి ఒకట్రెండు రోజులు తిష్టవేసి మరీ తనకు అనుకూలంగా ఉన్న వ్యక్తికి టికెట్ ఇప్పించుకున్నారన్నది ప్రధాన ఆరోపణ. గత ఎన్నికల్లో ఆర్థర్ విజయం కోసం కృషి చేసిన బైరెడ్డి.. ఇప్పుడు రివర్స్ అయ్యారు.టికెట్ రాకపోవడాన్ని తీవ్ర అవమానంగా భావించిన ఆర్థర్ ఎట్టి పరిస్థితుల్లో వైసీపీని ఓడించి తీరాలని కంకణం కట్టుకున్నారు. కాంగ్రెస్ కండువా కప్పుకొని ఇదే నియోజకవర్గం నుంచి పోటీ చేయడానికి రంగం సిద్ధం చేసుకున్నారు. ఈ క్రమంలో వైఎస్ ఫ్యామిలీతో ఉన్న పరిచయాలతో షర్మిలను సంప్రదించి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ నెల 25న కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా రిలీజ్ కానుంది. ఈ జాబితాలో ఆర్థర్ పేరు ఉంటుందని ఆయన అభిమానులు, అనుచరులు ఆశిస్తున్నారు. అయితే టికెట్ హామీతోనే కాంగ్రెస్‌లో చేరినట్లు తెలుస్తోంది. వాస్తవానికి టీడీపీలో చేరాలని అనుకున్నప్పటికీ ఇక్కడ్నుంచి అభ్యర్థి ఉండటంతో టికెట్ రాదని కాంగ్రెస్ వైపు మొగ్గు చూపారని అభిమానులు చెప్పుకుంటున్నారు.

## జితేందర్ రెడ్డికి సత్కారం

హైదరాబాద్,మార్చి19( అక్షరం న్యూస్

రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి జితేందర్ రెడ్డిని సామాజిక వేత్త,హైదరాబాద్ డెవలప్‌మెంట్ కమిటీ అధ్యక్షుడు కాశీనాథ్ సత్కరించారు. మంగళవారం డెవలప్‌మెంట్ కమిటీ చైర్మన్ కె.కాశీనాథ్ మాజీ ఎంపీ జితేందర్ రెడ్డిని వారి కుటుంబసభ్యులను కలుసుకుని మాట్లాడారు. న్యూఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధిగా ,తెలంగాణ ప్రభుత్వానికి క్రీడల సలహాదారుగా నియమితులైనందుకు అభినందనలు తెలిపి సత్కరించారు.

## ఎస్ఐగా చెలామణి అవుతున్న యువతి అరెస్ట్

**పెళ్లి చూపుల సందర్భంలో బయటపడ్డ మోసం**

హైదరాబాద్,మార్చి19( అక్షరం న్యూస్

గతేడాది కాలంగా నకిలీ ఎస్ఐగా చెలామణి అవుతున్న మాళవిక అనే యువతిని పోలీసులు అరెస్ట్ చేశారు. నల్గొండ జిల్లా నార్కట్‌పల్లికి చెందిన యువతి మాళవిక తాను శంకర్ పల్లి ఎస్ఐని అని అందరినీ నమ్మించింది. ఆఖరికి పెళ్లి సంబంధానికి కూడా యూనిఫామ్‌లో వెళ్లింది. అయితే పెళ్లి సంబంధం కుదుర్చుకునేందుకు అబ్బాయి తరపు వారు వివరాలు ఆరా తీశారు. ఉన్నతాధికారులను సంప్రదించడంతో అసలు విషయం బయటపడింది. మాళవిక నకిలీ ఎస్ఐ అని గుర్తించారు. కాగా మాళవికను రైల్వే పోలీసులు అరెస్ట్ చేశారు. మాళవిక నార్కట్ పల్లికి చెందిన యువతి అని, నిజాం కాలేజీలో డిగ్రీ పూర్తి చేసిన ఆమె 2018లో ఆర్‌పీఎఫ్ ఎస్సై పరీక్ష రాసిందని తెలిపారు. కంటి సమస్య ఉండడంతో వైద్య పరీక్షల్లో ఆమె క్వాలిఫై కాలేదని వివరించారు. నల్గొండలో మాళవికను అదుపులోకి తీసుకున్నట్టు వివరించారు. శంకర్‌పల్లిలో విధులు నిర్వహిస్తున్నట్లు నమ్మించిందని పేర్కొన్నారు. ఆర్‌పీఎఫ్ ఎస్సైని అని చెప్పుకున్న ఆమె యూనిఫామ్, ఐడీ కార్డులను కూడా తయారు చేసుకుందని రైల్వే పోలీసులు వివరించారు. ఉద్యోగం రాలేదని తల్లి తండ్రులు బాధ పడుతుండడంతో ఆమె ఈ పని చేసినట్లు తేలిందన్నారు. కాగా ఇన్‌స్టాగ్రామ్‌లో ఆర్‌పీఎఫ్ యూనిఫామ్‌లో మాళవిక కొన్ని రీల్స్ కూడా చేసింది.

## తిరువనంతపురంలో అభ్యర్థిని నిలపడం దారుణం

**సిపిఐది మిత్రద్రోహం అంటూ శశిథరూర్ ఆగ్రహం**

తిరువనంతపురం,మార్చి19అక్షరం న్యూస్

'ఇండియా' కూటమి భాగస్వామిగా ఉన్న లెఫ్ట్ పార్టీపై కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ మండిపడ్డారు. తిరువనంతపురం నుంచి పోటీ చేస్తున్న తనపై అభ్యర్థిని నిలబెట్టడం ద్వారా ఓట్లను చీల్చేందుకు ఆ పార్టీ ప్రయత్నిస్తోందన్నారు. శశిథరూర్ తిరువనంతపురం నుంచి మూడుసార్లు ఎంపీగా గెలిచారు. తాజాగా మరోసారి తిరువనంతపురం కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీలో ఉన్నారు.గత రెండు ఎన్నికల్లో బీజేపీ రెండో స్థానంలో నిలిచింది. విపక్ష పార్టీల ఐక్యత గురించి నిజంగానే వారికి (సీపీఐ) చిత్తశు ద్ధి ఉంటే నా ఓట్లకు గండిపడేలా తమ అభ్యర్థిని ఎందుకు నిలబెట్టారు? నాకు వ్యతిరేకంగా వారి ప్రచారం సాగుతోంది. బీజేపీకి వ్యతిరేకంగా ఒక్క ముక్క కూడా ఆ పార్టీ ప్రచారం చేసినట్టు నా చెవిన పడలేదు. మైనారిటీ ఓట్లను కొల్లగొట్టే ప్రయత్నం చేస్తున్నారు' అని థరూర్ మంగళవారంనాడిక్కడ మీడియాతో మాట్లాడుతూ అన్నారు. థర్డ్ పార్టీగా ఉన్న బీజేపీకి మాత్రమే ఉపయోగపడే ఎత్తుగడ ఇది. సీపీఐను నేను ఒకటే ప్రశ్న అడుగుతున్నాను. మీరు మాట్లాడింది ఏమిటి? ఇక్కడ చేస్తున్నదేమిటి? కూటమి ధర్మానికి కట్టుబడి ఉండాలనే నేను వారికి చెప్పదలచుకున్నాను అని శశిథరూర్ అన్నారు. దీనికి ముందు ఆయన సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదకగా చేసిన పోస్ట్‌లోనూ ఇదే తరహా వ్యాఖ్యలు చేశారు. వయనాడ్‌లో రాహుల్‌గాంధీ అభ్యర్థిత్వానికి సమ్మతి తెలిపిన సీపీఐ.. తిరువనంతపురం మాత్రం బీజేపీ గేమ్ ఆడుతుండటం బాధాకరమని అన్నారు. తిరువనంతపురంలో తనకు వ్యతిరేకంగా సీపీఐ చేసే ప్రచారం వల్ల బీజేపీ వ్యతిరేక ఓట్లు చీలిపోతాయన్నారు. వయనాడ్ విషయంలో కూటమి ధర్మం గురించి మాట్లాడుతూ, తిరువనంతపురంలో ఇందుకు భిన్నంగా లెఫ్ట్ పార్టీ ప్రవర్తించడం సరికాదని అన్నారు. అయితే శశిథరూర్ వ్యాఖ్యలను సీపీఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా తిప్పికొట్టారు. శశిథరూర్ వంటి బాగా చదువుకున్న వ్యక్తి కేరళ చరిత్రను సరిగా అర్థం చేసుకోవాలని అన్నారు. మతతత్వ, ఫాసిస్టు శక్తులకు వ్యతిరేకంగా పోరాడిన పార్టీ తమదని, అనేక మంది కాంగ్రెస్ నేతలు సొంత పార్టీని వీడి బీజేపీలో చేరారని ఆయన గుర్తు చేశారు. 20 లోక్‌సభ స్థానాలున్న కేరళలో ఏప్రిల్ 26న ఎన్నికలు జరుగనున్నాయి.

# బిజెపిలో చేరిన మాజీ బ్యూరోక్రాట్

**అమృత్‌సర్ నుంచి పోటీచేయనున్న తరణ్‌జిత్ సింగ్**

**న్యూఢిల్లీ,మార్చి19( అక్షరం న్యూస్**

అమెరికాలో భారత మాజీ రాయబారి తరణ్‌జిత్ సింగ్ సంధు మంగళవారంనాడు అధికారికంగా బీజేపీలో చేరారు. బీజేపీ ప్రధాన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆ పార్టీ ప్రధాన కార్యదర్శులు వినోద్ తావ్డే, తరుణ్ చుగ్ సమక్షంలో ఆయన పార్టీ కండువా కప్పుకున్నారు. కాగా, బీజేపీలో అధికారికంగా చేరిన తరణ్‌జిత్ సింగ్‌కు పంజాబ్‌లోని అమృత్ సర్ నుంచి లోక్‌సభ టిక్కెట్ ఇచ్చే ఆలోచనలో ఆ పార్టీ ఉన్నట్టు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అమృత్‌సర్ నుంచి ఆప్ అభ్యర్థిగా కుల్దీప్ సింగ్ ధలివాల్ పోటీలో ఉన్నారు. కాగా, పార్టీలో తనకు అవకాశం కల్పించిన బీజేపీ అధినాయక త్వానికి సంధు కృతజ్ఞతలు తెలిపారు. దేశానికి సేవలు అందించేందుకు వీలుగా తన కొత్త జర్నీ మొదల వుతోందన్నారు. తనను ప్రోత్సహించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్‌షా, బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డాకు కృతజ్ఞతలు చెప్పారు. 'గత పదేళ్లుగా ప్రధానమంత్రి మోదీ నాయకత్వానికి చాలా దగ్గరగా పనిచేశారు. ముఖ్యంగా అమెరికా, శ్రీలంకతో సంబంధాలపై పనిచేశాను. అభివృద్ధి అంశంపై ప్రధాని ఎక్కువగా ఫోకస్ చేశారు. ఇవాళ అభివృద్ధి అనేది చాలా ముఖ్యం. ఇదే అభివృద్ధి అమృత్‌సర్‌కు కూడా చేరాలి' అని ఆయన అన్నారు.

# 2026 నాటికి దేశంలో తొలి బుల్లెట్ రైలు

**కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడి**

న్యూఢిల్లీ,మార్చి19( అక్షరం న్యూస్ అహ్మదాబాద్-ముంబయి మధ్య 2026 నాటికి దేశంలోనే తొలి బుల్లెట్ రైలు సర్వీసును ప్రారంభిస్తామని కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. రైజింగ్ భారత్ సమ్మిట్‌లో పాల్గొన్న ఆయన ఈ మేరకు ప్రకటన చేశారు. భారతదేశపు మొదటి బుల్లెట్ రైలు 2026లో సిద్ధంగా ఉంటుందని కేంద్ర మంత్రి తెలిపారు. అహ్మదాబాద్-ముంబయి హైస్పీడ్ రైలు ప్రాజెక్టు నిర్మాణం పొడవు 508 కిలోమీటర్లుగా ఉంది. 2028లో పూర్తిస్థాయి విస్తరణ పూర్తవుతుందని ఆయన అన్నారు. తద్వారా ఈ ప్రాజెక్టు మార్గంలోని పట్టణాలు, నగరాల రూపురేఖలు మారిపోతాయని చెప్పారు. జపాన్ కు చెందిన షింకన్‌సెన్ టెక్నాలజీ సహాయంతో రూ. 1.10 లక్షల కోట్ల అంచనా వ్యయంతో బుల్లెట్ రైలు ప్రాజెక్టును అమలు చేస్తున్నారు. 2026 నాటికి సేవలు ప్రారంభమవుతాయని కేంద్ర మంత్రి అశ్వనీ వైష్ణవ్ చెప్పారు. థానే నుంచి ముంబయి చేరుకోవడానికి ఈ మార్గం సముద్ర సొరంగం గుండా సాగుతుంది. ఈ మేరకు సముద్ర సొరంగం పనులు ప్రారంభమయ్యాయి. ముంబయి, అహ్మదాబాద్ మధ్య మొదటి హై-స్పీడ్ రైలు కారిడార్ 320 కిమీ వేగంతో బు÷-లలెట్ రైళ్లను నడుపుతుందని కేంద్రం 2017లోనే ప్రకటించింది. రైల్వేల ద్వారా అధునాతన ప్రణాళికకు అన్ని స్థాయుల్లో కృషి, కమ్యూనికేషన్ అవసరమని రైల్వే మంత్రి అశ్వనీ వైష్ణవ్ స్పష్టం చేశారు.

# శరద్ పవార్‌కు సుప్రీంలో ఊరట

**బూర ఊదుతున్న గుర్తుకు అనుమతి**

న్యూఢిల్లీ,మార్చి19 అక్షరం న్యూస్

లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలకు 'ఎన్‌సీపీ-ఎస్‌సీపీ' పేరుతో పాటు 'మనిషి ఊదుతున్న తుర్రా' చిహ్నాన్ని ఉపయోగించుకోవచ్చని.. నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీకి చెందిన శరద్ పవార్ వర్గానికి సుప్రీంకోర్టు మంగళవారం అనుమతి ఇచ్చింది. ఆ చిహ్నాన్ని శరద్ పవార్ వర్గానికి చెందిన ఎన్నికల చిహ్నంగా రిజర్వ్ చేయాలని భారత ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. ఆ గుర్తును ఏ ఇతర పార్టీకి లేదా అభ్యర్థికి కేటాయించరాదని స్పష్టం చేసింది. ఇదే సమయంలో.. ఎన్‌సీపీ వ్యవస్థాపకుడు శరద్ పవార్ పేరుని గానీ, ఫోటోలను గానీ ఎన్నికల ప్రచారంలో ఉపయోగించకుండా అజిత్ పవార్ వర్గాన్ని అత్యున్నత న్యాయస్థానం నిషేధించింది. అలాగే, గడియారం గుర్తుకు సంబంధించిన వివాదాస్పద అంశాన్ని ప్రస్తావిస్తూ.. ఈ గడియారం గుర్తు 'కోర్టులో పరిశీలనలో ఉందని' పబ్లిక్ నోటీసు జారీ చేయాలని అజిత్ పవార్ వర్గాన్ని కోర్టు చెప్పింది. ఇంగ్లీష్, హిందీ, మరాఠీ భాషల్లో ఈ నోటీసులు ఇవ్వాలని.. అన్ని ప్రచార ప్రకటనల్లో కూడా ఆ అంశాన్ని ప్రస్తావించాలని సూచించింది. అంతకుముందు.. అజిత్ పవార్ వర్గాన్ని నిజమైన ఎన్‌సీపీగా ప్రకటిస్తూ ఎన్నికల కమిషన్ ఇచ్చిన నిర్ణయంపై స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఇదిలావుండగా.. రాజకీయ ప్రయోజనాల కోసం పేరు, ఫోటోలను దుర్వినియోగం చేస్తున్నారంటూ శరద్ పవార్ వర్గం గతవారం పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. దీనిపై అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్‌సీపీకి సుప్రీంకోర్టు గట్టి షాక్ ఇచ్చింది. ప్రత్యేకంగా పార్టీ ఉన్నప్పుడు శరద్ పవార్ ఫోటోను ఎందుకు వినియోగిస్తున్నారని అజిత్ వర్గాన్ని కోర్టు ప్రశ్నించింది. సొంత పార్టీ గుర్తింపుతో ముందుకు వెళ్ళాలని సూచించింది. శరద్ పవార్ పేరు, చిత్రాలను ఉపయోగించబోమని హామీ ఇవ్వాలని కోర్టు ఆదేశించింది. ఈ కేసు విచారణలో భాగంగానే తాజాగా శరద్ పవార్ వర్గానికి సుప్రీంకోర్టు కొత్త చిహ్నాన్ని జారీ చేసింది.

# పిఠాపురంలో లక్ష మెజార్టీతో గెలుస్తా

- **అభివృద్ది అంటే ఏమిటో చూపిస్తా**
- **జనసేన కార్యాలయంలో పవన్ కళ్యాణ్**
- **కాకినాడ ఎంపి అభ్యర్థిగా టీటైమ్ ఓనర్ శ్రీనివాస్ ఎంపిక**



మంగళగిరి,మార్చి19అక్షరం న్యూస్

పిఠాపురంలో లక్ష మెజార్టీతో గెలుస్తానిన జనసేనాని పవన్ కళ్యాణ్ అన్నారు. లక్షలు కుమ్మరించి గెలవాలని చూస్తున్న వారిపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.. పిఠాపురంలో కులాల ఐక్యత మొదలైందని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. ఆ నియోజకవర్గానికి చెందిన పలువురు నేతలు, కార్యకర్తలు.. పవన్ సమక్షంలో జనసేనలో చేరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 'నా గెలుపు కోసం మాత్రమే పిఠాపురం నుంచి పోటీ చేయట్లేదు. గాజువాక, భీమవరంతో పాటు పిఠాపురం కూడా నాకు ముఖ్యమే. ఇక్కడి నుంచే పోటీ చేయాలని ఎక్కువగా విజ్ఞప్తులు వచ్చాయి. నన్ను అసెంబ్లీకి పంపిస్తామనే హామీ చాలా మంది ఇచ్చారు. ఇకపై పిఠాపురాన్ని నా స్వస్థలం చేసుకుంటా. ఇక్కడి నుంచే రాష్ట్ర భవిష్యత్తు మార్చేందుకు ప్రయత్నిస్తానని అన్నారు. పిఠాపురాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గం చేద్దాం. ఒక ఎమ్మెల్యే తలచుకుంటే ఎంత అభివృద్ధి చేయొచ్చో అంత చేసి చూపిస్తా. నియోజకవర్గంలో విద్యా, వైద్య, ఉపాధి అవకాశాలు పెంచుతాం. పిఠాపురంలో రైతును కన్నీరు పెట్టనివ్వను. కేంద్ర నాయకత్వం నన్ను ఎంపీ, ఎమ్మెల్యేగా పోటీ చేయమని అడిగింది. కానీ, ఎమ్మెల్యేగా పోటి చేయడమే నాకిష్టం. తొలుత రాష్ట్రం కోసం పనిచేసి తర్వాత దేశం కోసం చేద్దాం. 2009లో పిఠాపురం నుంచి ప్రజారాజ్యం తరఫున వంగా గీత గెలిచారు. ఆమె వైకాపాను వీడి జనసేనలోకి రావాలి. రూ.వందల కోట్లు ఖర్చు పెట్టి నన్ను ఓడించాలని తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు.. పిఠాపురంలో లక్ష ఓట్ల మెజార్టీతో గెలుస్తా. వ్యవస్థపై కోపంతో ఎవరూ నోటాకు ఓటు వేయొద్దు' అని విజ్ఞప్తి చేశారు. తాను అందర్నీ కలుపుకుని వెళ్లే రకం మనిషినని, తప్పదు అనుకుంటే తప్పా తాను గొడవకు వెళ్లనని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు. పిఠాపురాన్ని ఎవరైనా భయపెడతా అంటే.. వారికి వ్యతిరేకంగా తాను అడ్డుగోడగా నిలబడతానని చెప్పారు. తనను కట్టడి చేసే బాధ్యత మంత్రి పెద్దిరెడ్డి రాంచంద్రారెడ్డి కుమారుడు ఎంపీ మిథున్ రెడ్డి తీసుకున్నారని వ్యాఖ్యానించారు. ఢిల్లీలో కలిసిన సందర్భంగా ఎన్ని కష్టాలు ఎదురైనా తమ నియోజకవర్గాన్ని కాపాడుకుంటామని చెప్పినట్లు తెలిపారు. కూటమి నుంచి జనసేనకు 2 ఎంపీ సీట్లు వచ్చాయి. అందులో భాగంగా కాకినాడ ఎంపీ నియోజకవర్గానికి జనసేన అభ్యర్థిని మంగళవారం పవన్ కళ్యాణ్ ప్రకటించారు. కాకినాడ జనసేన ఎంపీ అభ్యర్థిగా 'టీ టైమ్' ఓనర్ ఉదయ్ శ్రీనివాస్ తంగెళ్ల పేరును పవన్ కళ్యాణ్ ప్రకటించారు. ఉదయ్ ప్రస్తుతం పిఠాపురం నియోజకవర్గం ఇంఛార్జ్‌గా ఉన్నారు. ఆ స్థానంలో పవన్ బరిలోకి దిగడంతో ఉదయ్ శ్రీనివాస్ కు కాకినాడ ఎంపీ సీటు ఖరారు చేశారు. ఉదయ్ తనకు తమ్ముడి లాంటి వాడని, తన విజయం కోసం కూటమి శ్రేణులు సహకారం అందించాలని పవన్ కోరారు. ఎంపీ అభ్యర్థిగా ఉదయ్ పేరు ప్రకటిస్తూ.. భవిష్యత్తులో తనకు ఎసరు పెట్టవు కదా అంటూ సరదాగా వ్యాఖ్యానించారు. ఉదయ్ తన కోసం ఎంతో త్యాగం చేశాడని, భారీ మెజార్టీతో అతడ్ని గెలిపించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. వంగా గీత, సునీల్ మన ద్వారా రాజకీయాల్లోకి వచ్చారంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇటీవల ఓ కార్యక్రమంలో కనిపించిన సునీల్.. తన డ్రెస్ బాగాలేదన్నారని పవన్ తెలిపారు. ఆయన ఓ మంచి వ్యక్తి కానీ.. సరిగ్గా లేని ఓ పార్టీలో ఉన్నారంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. శ్రీకాళహస్తిలో జనసేన చెందిన వారిపై దెబ్బ పడితే.. ఢిల్లీ పర్యటన రద్దు చేసుకుని వారికి మద్దతుగా అక్కడికి వెళ్లానని

పేర్కొన్నారు. పార్టీ శ్రేణుల్ని తాను కాపాడుకుంటానని, ఒకదెబ్బ పడితే ఊరుకునేది లేదన్నారు.

'కాకినాడ పెన్షనర్ల స్వర్గం అని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మా పెదనాన్న అక్కడ పోస్ట్ మాస్టర్ గా చేశారని, తన బంధువులు చాలా మంది కోనసీమలో ఉన్నారు. అలాంటి ప్రాంతం ప్యారడైజ్ ఫర్ గంజాయిగా మారింది. క్రైమ్ రేట్ పెరుగుతోంది. వీటిని అరికట్టాలంటే బలమైన వ్యక్తిత్వం ఉన్న వ్యక్తులు ప్రజా ప్రతినిధులుగా ఉండాలి. అందుకే పిఠాపురం నుంచి తాను, కాకినాడ నుంచి ఉదయ్ ని గెలిపించండి. ఉదయ్ అన్ని నియోజకవర్గాలు తిరగాలి. మరో తరం కోసం తాము పనిచేయాలని, ఇప్పుడు పుట్టబోయే బిడ్డలకు 2047లో మెరుగైన అభివృద్ధి చెందిన సమాజం కావాలన్నది ప్రధాని మోదీ ఆకాంక్ష. మోదీ, అమిత్ షా భవిష్యత్తులో తనను ఎంపీగా పోటీ చేయాలని అడిగితే.. ఉదయ్ ని అడిగి తాను ఎంపీగా, ఎమ్మెల్యేగా ఉదయ్ సీట్లు మార్పిడి చేసుకుంటామని చెప్పాను. అందరి కోసం 4 దశాబ్దాలుగా ఉన్న టీడీపీ, కేంద్రంలో బలమైన బీజేపీ, జనసేన ఓ కూటమిగా ఏర్పడ్డాం. 5 కోట్ల ఏపీ ప్రజల ఆకాంక్ష నెరవేర్చుకుందాం. ఈ రెండు సీట్లతో పాటు జనసేనకు వచ్చిన అన్ని స్థానాల్లో గెలిచి చూపిద్దాం' అని పవన్ పిలుపునిచ్చారు.స్తాద్ భగత్ సింగ్ సినిమాలో ఓ సీన్ గురించి పవన్ కళ్యాణ్ వివరించారు. 'గాజు గ్లాస్ పగిలే సీన్ ఎందుకు అని హరీష్ శంకర్ ను అడిగితే.. మిమ్మల్ని చాలా మంది ట్రోల్ చేస్తారు కానీ వారికి విషయం తెలియాలి. గాజు గ్లాస్ ఎంత పగిలితే అంత పదునెక్కుతుందని హరీష్ శంకర్ డైలాగ్ పెట్టారని చెప్పారు. దశాబ్దం అధికారం లేకున్నా పార్టీ నడపడం అంత ఈజీ కాదు. జనసేన సీట్లు గెలిపిస్తే యావత్ భారతదేశాన్ని ఏపీ వైపు చూసేలా చేస్తాం. జాతీయ స్థాయి నాయకులను ఒప్పించి పొత్తు వచ్చేలా చూశా. ఎవరినో తొక్కడానికి రాజకీయాలు చేయడం లేదు, కేవలం నిలదొక్కుకోవడానికి మాత్రమే. పిఠాపురంలో మొదలుపెడదాం, అన్నీ గెలుస్తూ వెళదాం. ఏర్పాటు కానున్న ఎన్డీఏ ప్రభుత్వంలో మన వంతు పదవులు దక్కించుకుందాం. కష్టపడే వారికి ఫలితం దక్కాలి. లక్ష మెజార్టితో గెలిపించాలని' పవన్ కళ్యాణ్ కోరారు.

# మహారాష్ట్రలోనూ బిఆర్ఎస్‌కు షాక్

**కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు మాణిక్‌రావు కదం రాజీనామా**

ముంబై,మార్చి19 అక్షరం న్యూస్

బీఆర్ఎస్‌ను కష్టాలు వీడటం లేదు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల తర్వాత రాజకీయ సమీకరణాలు మారిపోయాయి.ఓ వైపు తెలంగాణలో ఎంపీలు, ఎమ్మెల్యేలు, సీనియర్ నేతలు ఆ పార్టీని గుడ్‌బై చెబుతుంటే.. పక్క రాష్ట్రం మహారాష్ట్ర లోనూ బీఆర్ఎస్ నేతలు కారు దిగి వేరే పార్టీల్లో చేరుతున్నారు. లోక్‌సభ(ఒనీ ÷ూజీశిరజీ) ఎన్నికలకు షెడ్యూల్ విడుదలైంది. ఈ నేపథ్యంలో ఎన్నికల్లో పోటీపై బీఆర్ఎస్ అధిష్టానం క్లారిటీ ఇవ్వకపోవడంతో బీఆర్ఎస్ నేతలు ఎవరిదారి వారు చూసుకుంటున్నారు.తాజాగా మహారాష్ట్ర కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు మాణిక్‌రావు కదం బీఆర్ఎస్‌కు రాజీనామా చేశారు. ఆయనతో పాటు పలువురు స్థానిక నాయకులు కారు దిగి వెళ్లిపోతున్నారు. మానిక్‌రావు కదం మహారాష్ట్రలో ప్రముఖ నాయకుడిగా ఉన్నారు. గతంలో కేసీఆర్ టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మార్చి.. జాతీయ రాజకీయాల్లోకి ప్రవేశించారు. మొదటగా మహారాష్ట్రలో పార్టీ బలోపేతంపై దృష్టి పెట్టారు. దీనిలో భాగంగా మహారాష్ట్రలో పలు పార్టీల నాయకులను బీఆర్ఎస్‌లో చేర్చుకున్నారు.

తెలంగానలో బీఆర్ఎస్ ఓటమి చెందటంతో ఆ పార్టీ అధినేత కేసీఆర్ కొంత నిరుత్సాహనికి లోనయ్యారు. ప్రస్తుతం తెలంగాణలోని లోక్‌సభ స్థానాపై గులాబీ బాస్ ఫోకస్ పెట్టారు. దీంతో మహారాష్ట్ర నేతలు కేసీఆర్ వైఖరిపై అసంత?ప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్‌ను వీడిన మాణిక్‌రావు కదం ఎన్సీపీలో చేరారు. గత ఏడాది జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థులు కొంతమేర ప్రభావం చూపించగలిగారు. దీంతో మహారాష్ట్రలో ఇక నుంచి జరగబోయే ఎన్నికల్లో పోటీచేయాలని కేసీఆర్ భావించారు. కాని తెలంగాణలో ఫలితాల తర్వాత గులాబీ బాస్ సైలెంట్ అయినట్లు తెలుస్తోంది.

## లోక్ సభ ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకు కృషి



**పెద్దపల్లి టౌన్ మార్చి 19 అక్షరం న్యూస్ :** రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షుడు కొమ్ము అభిలాష్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు పెద్దపల్లి ఆర్యవైశ్య భవన్ లో మంగళవారం జిల్లా ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు సమావేశంలో అభిలాష్ మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో పెద్దపల్లి నుండి కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించిన అభ్యర్థి గెలుపు కోసం ఎన్ఎస్ యుఐ నాయకులు కార్యకర్తలు పని చేయాలని కోరారు విద్యార్థుల పక్షాన ఎల్లప్పుడూ పోరాడుతామని రాజకీయాల్లోకి రావాలని ఆకాంక్షించే యువతకు కాంగ్రెస్ అనుబంధ విద్యార్థి సంఘం వేదిక అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మడి భరత్ కుమార్ పెనుకొండ ప్రణయ్ ఈగ ప్రశాంత్ జిల్లా ప్రధాన కార్యదర్శులు పిరంగి రాజు బొంకూరి పవన్ యమ అనిల్ కుమార్ జిల్లా కార్యదర్శి మదాసి శ్రవణ్ రాజ్ పెద్దపల్లి మంథని నియోజకవర్గాల అధ్యక్షులు కోదాది ప్రశాంత్ రాజ్ కక్కెర్ల సందీప్ మంథని రామగిరి మండలాల అధ్యక్షులు శైలెందర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు కార్యక్రమం



**%హనుమకొండ/భీమదేవరపల్లి/మార్చి 19 (అక్షరం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో వంగర ఉన్నత శ్రేణి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు మంగళవారం జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమాన్ని నిర్వహించారు. భీమదేవరపల్లి గ్రామంలో ఇంటింటికి తిరిగి కుష్టి వ్యాధి పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణి డాక్టర్ రుబీనా మాట్లాడుతూ కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించడానికి మార్చి 11 నుండి 24 వ తేదీ వరకు గుర్తించనున్నట్లు ఆమె తెలిపారు. కుష్టి వ్యాధి లెప్రే బ్యాసిలష్ బ్యాక్టీరియా వలన వస్తుందని ఈ యొక్క వ్యాధి లక్షణాలు స్పర్శ లేని మచ్చలు చర్మం పైన ఎర్రని, గోధుమ రంగు మొద్దు బారిన మచ్చలు ఉంటే కుష్టి వ్యాధిగా గుర్తించి వెంటనే సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సంప్రదించాలన్నారు. కుష్టి వ్యాధి ఒక సామాన్యమైన వ్యాధి, కుష్టి వ్యాధి వంశపారపర్యం కాదని ఎవరికైనా రావచ్చుని, ఈ వ్యాధి అంటే ఏమాత్రం భయపడాల్సిన అవసరం లేదన్నారు. కుష్టి వ్యాధిని తొలి దశలో గుర్తించి మందులు వాడితే పూర్తిగా నయం అవుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కే ఎల్ ఎన్ స్వామి, స్వరూప, శ్యామల, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాత కొత్తగూడెం లబ్ధిదారులకు ఇంటి నిర్మాణం కొరకు ప్రభుత్వం 5 లక్షలు మంజూరు చేయాలి

**- లబ్ధిదారుల సమావేశంలో సేవ్ కొత్తగూడెం సేవ్ మున్సిపాలిటీ కన్వీనర్ జలాల్ డిమాండ్**



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ మార్చి.19/ అక్షరం న్యూస్:** పాత కొత్తగూడెం లోని 807 మంది స్థల లబ్ధిదారులకు ప్రభుత్వం ఇంటి నిర్మానం కోసం ఐదు లక్షలు ఇవ్వాలని సేవ్ కొత్తగూడెం సేవ్ మున్సిపాలిటీ కన్వీనర్ జలాల్ డిమాండ్ చేశారు. మంగళవారం పాత కొత్తగూడెం లోని లబ్ధిదారులస్థలం వద్ద జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే, మంత్రి, ముఖ్యమంత్రి, నూతనంగా ఏర్పాటైన ఈ కాలనీలో నిరుపేదలకు ప్రభుత్వం నుంచి స్థలం అందించడం జరిగిందని, మరల ప్రభుత్వం స్పందించి అందరికీ ఇల్లు కట్టుకునేందుకు రుణం ఇవ్వడం వల్ల నిరుపేదలకు ఉండేందుకు ఆసరా అవుతుందని ఆయన పేర్కొన్నారు. లబ్ధిదారులకు ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం వైపు నుంచి 5 లక్షలు మంజూరు చేయించేందుకు అన్ని రాజకీయ పార్టీలు ముందుకు రావాలని, మరియు ఎమ్మెల్యేను, మంత్రి మరియు ముఖ్యమంత్రిని కూడా కలిసి విజ్ఞప్తి చేస్తామని ఆయన తెలిపారు.

## విద్యార్థులకు మౌలిక వసతులు కల్పిస్తూ, పది పరీక్షలను పకడ్బందీగా నిర్వహించండి

**- జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్**



**నాగర్ కర్నూల్ మార్చి 19(అక్షరం న్యూస్):** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గల పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ పి . ఉదయ్ కుమార్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రంలోని మౌలిక సదుపాయాల కల్పన, ప్రహరీ, భద్రతా అంశాలను పరిశీలించారు. చీఫ్ సూపరింటెండెంట్ గదిలో సీసీ కెమెరాలు పరిశీలించడం తో పాటు పరీక్ష పేపర్ సీల్ ఓపెనింగ్ క్లోజింగ్, సిట్టింగ్, ఫ్లయింగ్ స్కాడ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. చీఫ్ సూపరింటెండెంట్‌తో సహా ఇన్విజిలేటర్లు, పరీక్షా విధులకు కేటాయించిన ప్రతి ఒక్కరినీ తనిఖీ చేసి లోనికి అనుమతించాలని, సెల్‌ఫోన్లను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించొద్దని భద్రతా సిబ్బందిని ఆదేశించారు. లోటుపాట్లు లేకుండా పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని, విద్యార్థులకు పరీక్ష సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. మంగళవారం రెండో రోజు ద్వితీయ భాష హిందీ పరీక్షకు 10,524 మంది విద్యార్థులకు గాను 10,505 మంది విద్యార్థులు నేటి పరీక్షకు హాజరుకాగా 19 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని, డిఇఓ తెలిపారు. బిజినపల్లి బాలికల పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా పరీక్షల అబ్సర్వర్ రాష్ట్ర విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ వెంకట నరసమ్మ, మాల్ ప్రాక్టీస్కు పాల్పడుతున్న ఒక విద్యార్థిని డిబార్ చేయగా, పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ ఇన్విజిలేటర్ కు షోకాజ్ నోటీస్ జారీ చేసినట్లు ఆయన తెలిపారు.

## మెడికల్ కాలేజీ విద్యార్థుల సమస్యలపై విచారణకు కమిటీ ఏర్పాటు



**భద్రాద్రి జిల్లా /పాల్వంచ /మార్చి.19/ అక్షరం న్యూస్:** పాల్వంచ మెడికల్ కాలేజీలో ప్రిన్సిపాల్ మరియు హాస్టల్ లో సిబ్బంది వేధింపులు తట్టుకోలేక పోతున్నామని, కాలేజీలో తాగేందుకు మంచి నీళ్ళు కూడా లేవంటూ సోమవారం మెడికల్ కళాశాల కు చెందిన విద్యార్థిని విద్యార్థులు కలశాల ముందు కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపిన వార్త తెలిసిందే. కాగా మెడికల్ కాలేజీలో విద్యార్థులు హాస్టల్లో కనీస సౌకర్యాలు లేవని, హాస్టల్లో భోజనం నాణ్యత లేదని, త్రాగునీరు సక్రమంగా అందించడం లేదని, అధిక ధరలతో మెస్ చార్జీలు వసూలు చేస్తున్నారని, అధిక బస్సు చార్జీలు వసూలు చేస్తున్నారని, ప్రిన్సిపల్, అసిస్టెంట్లు క్రమశిక్షణ నెపంతో రాత్రులు హాస్టల్ క్యాంపస్ లోకి ప్రవేశించి, వీడియోలు రికార్డ్ చేస్తూ బెదిరిస్తూ విద్యార్థులతో దురుసుగా ప్రవర్తిస్తున్నారని వారు క్రీడలు ఇతర సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనడానికి కూడా అనుమతించడం లేదని భద్రాద్రి కొత్తగూడెం లోని మెడికల్ కాలేజీ ఎదుట, కలెక్టరేట్ ఎదుట వైద్య కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు సోమవారం ధర్నా చేశారు. కాగా దీనికి సంబంధించి ఎస్. ప్రసూన రాణి జడ్పీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధ్యక్షతన విచారణ కమిటీని జిల్లా కలెక్టర్ ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో యు. శ్రీనివాసరావు చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ మరియు కే. సూర్యనారాయణ జిల్లా ఉద్యానవన అధికారి సభ్యులుగా ఉన్నారు. ఈ కమిటీ ఆరోపణలపై విచారణ జరిపి మార్చ్ 22 సాయంత్రం ఐదు గంటల లోపు నివేదిక అందజేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా కమిటీ సభ్యులను ఆదేశించారు.

# పండితాపురంలో శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర కళ్యాణ మహోత్సవం





**ఖమ్మం/తల్లాడ మార్చి 19 (అక్షరంన్యూస్):** నుండి 22వ తారీకు వరకు పండితాపురంలో వేంచేసియున్న శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వర కళ్యాణ మహోత్సవ కార్యక్రమం మరియు జాతర కార్యక్రమం సందర్భంగా ఈరోజు దేవాలయం ను తోరణాలంకరణ చేసి, స్వామి వారికి విశేష అలంకరణ చేసి ఉదయం 8 గంటలకు స్వామివారిని జయ జయ ద్వానాల మధ్య వేద పండితుల మంత్రోచ్చారణల తో పెండ్లి కుమారు ని చేయు కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి రాం రెడ్డి గోపాల్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు బోడెపూడి విఠల్ రావు కు కొమ్మనేపల్లి కొండాయిగూడెం పండితాపురం భక్త బృందం ఘన స్వాగతం పలికారు. వీరికి వేద పండితులు మంత్రోచ్చారణల మధ్య ఆశీర్వచనం పలికారు. కాకతీయుల కాలం నాటి అతి పురాతనమైన ఈ దేవాలయంకు ఎంతో విశిష్టత ఉన్నదని, ఈ దేవాలయాన్ని ఇంకా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉన్నదని, దీన్ని ప్రభుత్వ దృష్టి లో పెడతామని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జరిగే జాతర కార్యక్రమాన్ని రాం రెడ్డి గోపాల్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఇక్కడ ఈ నాలుగు రోజులపాటు గ్రామీణ క్రీడలైన ఎడ్ల పందాలు, కబడ్డీ పోటీలు, లాంటివి పెద్ద ఎత్తున జరిగేవని అలాంటి కార్యక్రమాలను తిరిగి చేపట్టే విధంగా కృషి చేస్తామని పలికారు. ఈ కార్యక్రమంలో కామేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి, ఎంపీటీసీ లక్ష్మయ్య,మేకల మల్లికార్జునరావు, బానోత్ నరసింహా నాయక్,, మేకపోతుల మహేష్ ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు భూక్య నాగేంద్రబాబు, చాకలి రాములు నాగండ్ల జగ్గయ్య ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాడిబండ్ల ప్రసాద్,దొడ్ల వేణు, తోటకూరి భద్రయ్య, అంబడిపూడి వెంకటయ్య, జక్కంపూడి వెంకటేశ్వర్లు, బండి ఉపేందర్, బండి లక్ష్మీనర్సు, బండి ఎల్లయ్యబండి వీరబాబు, తురక బిక్షం, దేరంగుల తిరపయ్య బొమ్మగా నిపిచ్చయ్య కొమ్మినేని శ్రీనివాసరావు, మొగిలి శ్రీను బానోత్ వీరనాగులు బత్తుల వీరబాబు జలగం శ్రీను తొండల ముత్తయ్య, జన్నారపు లింగయ్య, చల్ల మల్లయ్య, చల్ల వెంకన్న, బొగ్గారపు రామచంద్రయ్య, గుంటుపల్లి వెంకట్రావు, తిరుమల కొండ బాబు, బద్దల శేఖర్, పల్లె ఉపేందర్, అంబడిపూడి రంగయ్య, బానోత్ నాగేంద్రబాబు, దొడ్డ శ్రీను మరియు కొమినేపల్లి కొండాయిగూడెం పండితాపురం భక్తజనం బృందం, భక్తులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి అనుబంధ సంఘాల కమిటీ ఎన్నిక



**- ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా నక్క సునీల్, ఎం ఎస్ పి మండల అధ్యక్షుడిగా పార్నందుల సురేష్**

**హనుమకొండ/భీమదేవరపల్లి/మార్చి 19 (అక్షరం న్యూస్):** ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి అనుబంధ సంఘాల విస్తృత స్థాయి సమావేశం మండలంలో ని ముల్కనూరులో మంగళవారం నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ మాట్ల వెంకటస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు గద్దల సుకుమార్, ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షుడు బండారి సురేందర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయా అనుబంధ సంఘాల మండల కమిటీలను ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా నక్క సునీల్, ఎంఎస్పి మండల అధ్యక్షుడిగా పార్నందుల సురేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా గద్దల సుకుమార్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుండి షెడ్యూల్ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎన్నో అలుపెరుగని పోరాటాలు చేసి ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఉద్యమిస్తున్నట్లు స్పష్టం చేశారు. బండారి సురేష్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీల అగ్రవర్ణాల పేదల అభ్యున్నతి కోసం ఆరోగ్యశ్రీ వంటి పథకాలు మందకృష్ణ మాదిగ వల్లనే వచ్చాయని, దాని గూర్చి అప్పటి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్య మంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అసెంబ్లీ సమావేశంలో ప్రసంగించడాన్ని గుర్తు చేశారు. మాట్ల వెంకటస్వామి మాట్లాడుతూ గత మూడు నెలల క్రితం విశ్వరూప మహాసభ లో ప్రధాని మోడీ ఎస్సీ వర్గీకరణ చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. దానిపై సుప్రీంకోర్టులో వాదనల సైతం జరిగాయని త్వరలో వర్గీకరణ అమలు కాబోతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నుకోబడిన నాయకులు కనకం రాజ్ కుమార్, నాగిళ్ల శ్రీకాంత్, మిట్టపల్లి రమేష్, ఎర్రబెల్లి దిలీప్, కాదాసు ప్రవీణ్, మాడుగుల ప్రభుదాస్, నాగిళ్ల చందర్ పాల్గొన్నారు.

# ప్లీజ్ వృద్ధులకు డే కేర్ సెంటర్లు ఏర్పాటు చేయండి

**- సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్**



**హన్మకొండ జిల్లా /గోపాలపురం /అక్షరం న్యూస్ :**వరంగల్ మహా నగర కమిషనర్ అశ్విని తానాజీ వాఖడే కమిషనర్ మహానగర పాలక సంస్థ వరంగల్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ విద్యారణ్యపురి, ఓరుగల్లు వినియోగదారుల రక్షణ సమితి గోపాలపురం హనుమకొండ జిల్లా పక్షాన కలుసుకొని శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువాతో సత్కరించి వినతి పత్రములు సమర్పించడం జరిగినది. ప్రధానంగా త్రినగరిలో వయోవృద్ధులకు డేకేర్ సెంటర్లు ఏర్పాటు చేయాలని వినతి పత్రము సమర్పించుట జరిగినది. గోపాలపురం ప్రాంతంలో స్మశాన వాటిక నిర్మాణము, గ్రంథాలయ భవన నిర్మాణమునకు కోరుట జరిగింది. మహానగర పాలక సంస్థ పరిధిలోని ఫంక్షన్ హాల్ లో ప్రైవేటు ప్రభుత్వ హాస్టల్లో జరుగుతున్న ఆహార వృధాను అరికట్టుట, నీటిని పొదుపుగా వాడుట విద్యుత్తును ఆదా చేయుటకు గతంలో మా 56వ డివిజన్లో ప్రతి ఫంక్షన్ హాల్లో ఈ నినాదాలు స్టిక్కర్లను అంటించి మహానగర పాలక సంస్థ ద్వారా అన్ని ఫంక్షన్ హాల్లో హాస్టల్లో కూడా స్టిక్కర్లు అమర్చి ప్రజలకు అవగాహన కలిగించాల్సినదిగా స్వయంగా స్టిక్కర్లను ఆవిష్కరింపజేయుట జరిగినది. గోపాలపురం ప్రాంతంలో ప్లాస్టిక్ నివారణకు చేతి సంచితో బజారుకు వెళ్ళండి అని వాల్పోస్టర్లను ఇంటింటికి కాలనీలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించుట ద్వారా స్టిక్కర్లు అంటించడం ద్వారా మా సామాజిక బాధ్యతగా కొంత నివారించగలిగాము అదే క్రమంలో మహానగరపాలక సంస్థలో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించుటకు తగు కార్యక్రమాలు నిర్వహించాలని కోరుట జరిగినది. మహానగర పాలక సంస్థ పరిధిలో కల్తీ ఆహార పదార్థాలలో జరుగుతున్న కల్తీ ని నివారించుటకు తగు ఆదేశాలు జారీ చేయవలసినదిగా సవినయంగా ఉభయ సంస్థ పక్షాన వినతిపత్రం సమర్పించుట జరిగినది. ఈ కార్యక్రమములో ఉపాధ్యక్షులు, నాగులగం నరసయ్య కార్యదర్శి తేరాలి యుగంధర్ సంయుక్త కార్యదర్శి చిదురాల సత్యనారాయణ కార్యవర్గ సభ్యులు గంటి సాంబయ్య గంగారపు యాదగిరి మార్క రవీందర్ గౌడ్, జార్జ్ లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు సానుకూలంగా స్పందించిన కమిషనర్ ప్రాధాన్యత క్రమంలో అమలుకు హామీ ఇచ్చి ఉన్నారు.

# విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అవగాహనతో ఉండాలి

**- సీఐ జే.కృష్ణమూర్తి**
**- గాయత్రి డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం**




**పెద్దపల్లి టౌన్ మార్చి 19 అక్షరం న్యూస్:** వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంలో సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అవగాహనతో ఉండాలని గాయత్రి డిగ్రీ పీజీ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమానికి విచ్చేసిన సైబర్ క్రైమ్ రామగుండం సిఐ జే.కృష్ణమూర్తి సైబర్ నేరాలపై అనేక విషయాలు విద్యార్థులకు తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి ప్రపంచం సాంకేతిక రంగంలో పరుగులు పెడుతుందని సాంకేతికత పెరిగిన కొద్దీ నేరాలు కూడా పెరుగుతున్నాయని మొబైల్ వాడకం చాలా పెరిగిందని ఈ రోజున విద్యార్థులు అనేక ఆప్ లు డౌన్లోడ్ చేసుకోవడం వాటిలో మెసేజ్లు ఫేస్బుక్ ట్విట్టర్ వాటిల్లో ఫోటోలు షేర్ చేయడం అపరిచితులతో మాట్లాడడం చేయకూడదని సైబర్ నేరాల్లో ఫోటో మార్ఫింగ్ చేసి బ్లాక్మెయిల్ చేయడం జరుగుతుందని జాగ్రత్తగా ఉండాలని అదే విధంగా బ్యాంకులో డబ్బులు కూడా దోచుకోవడం జరుగుతుందని, తెలియని వారికి బ్యాంక్ అకౌంట్ నెంబర్ కానీ ఆధార్ నెంబర్ గాని మొబైల్ నెంబర్ ఇవ్వకూడదని తెలియజేశారు ఒకవేళ సైబర్ నేరగాళ్లు మన బ్యాంక్ ఎకౌంట్ హ్యాక్ చేసిన మన ఫోటో మార్కింగ్ చేసిన మనం వెంటనే వెబ్సైట్ సైబర్ క్రైమ్ గౌట్ ఇన్ ద్వార మన సమాచారం అప్లోడ్ చేయాలని లేదా హెల్ప్ లైన్ 1930 కి కాల్ చేసి సమస్యను తెలియజేయాలని విద్యార్థులకు సూచించారు ఈకార్యక్రమంలో కళాశాల అధినేత అల్లెంకి శ్రీనివాస్ ప్రిన్సిపాల్ జే.రవీందర్ మరియు లెక్చరర్స్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో భారీ ఎత్తున చేరికలు...

- కారు దిగుతున్న తమ్ముళ్ళు



**జ్యోతి నగర్ మార్చ్ 19 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** నిన్న మొన్నటి వరకు టిఆర్ఎస్ లో ఉన్న నాయకులు క్రమంగా కారు దిగి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. ఇటీవల పెద్ద ఎత్తున కార్పోరేటర్లు చేరగా మంగళవారం మరికొంతమంది టిఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో జరిగిన కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు చెరుకు బుచ్చిరెడ్డి మహమ్మద్ సన్ని అమీధ్ గుంపుల ఓదెలు కొలిపాక వీరస్వామి బిక్కిన్ని నర్సింగరావు బి రవీందర్రావు పవన్ పల్లి సతీష్ కుల్ల వెంకటేశ్వర్లు అంజయ్య కె రాజయ్య ముజాహిద్ పొగాకుల కొమురయ్య దాసరి ఎల్లయ్య మిట్ట తిరుపతి ఎండి ఉస్మాన్ యుగంధర్ తిరుపతిరెడ్డి తదితరులు చేరారు. వీరికి ఎమ్మెల్యే సింగ్ రాజ్ ఠాకూర్ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొంతల రాజేష్ సుదర్శన్ మహంకాళి స్వామి పాత పెల్లి ఎల్లయ్య దీటి బాలరాజు రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించాలి

- టీఎస్ ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) మార్చి 19 :** వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ అందించాలని టీఎస్ ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి సిబ్బందికి సూచించారు,మంగళవారం మండలంలోని ఖిలాషాపూర్ సబ్ స్టేషన్ ను సీఎండీ ఆకస్మిక తనిఖీ చేశారు. లాబుక్, రికార్డులను పరిశీలించి, విద్యుత్ సరఫరాలో ఏమైనా సమస్యలు ఉన్నాయి అని ఆరా తీశారు. వ్యవసాయానికి విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయాలు కలుగొద్దని సిబ్బందికి మార్గనిర్దేశం చేశారు. ఆయన వెంట ఎస్ఈ టి వేణుమాదవ్, డీఈ లక్ష్మినారాయణరెడ్డి, ఏడీఈ మనోహర్ రెడ్డి, ఏఈ రవీందర్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఏటపాకలో రక్తదాన శిబిరం విజయవంతం..




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 19 (అక్షరంన్యూస్):** రక్తదానం చేసిన జవానులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఎటపాకలో సిఆర్పిఎఫ్ 212 బెటాలియన్ లో రైజింగ్ డే సందర్భంగా భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రి ఆధ్వర్యంలో మంగళవారం రక్తదాన శిబిరం విజయవంతమైంది. ఈ సందర్భంగా కమాండెంట్ శ్రీవాత్సవ్, సెకండ్ ఇన్ కమాండెంట్ దినేష్ కుమార్, ఇన్స్పెక్టర్ మహిర్ సహా 30 మంది జవాన్ లు రక్తదానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రక్తదానం చేయటం ఎంతో హర్షించదగ్గ విషయం అన్నారు. ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి మరొకరు ప్రాణాలను కాపాడాలని సూచించారు. ఈ కేంద్రాన్ని నిర్వహించిన ఆసుపత్రి యాజమాన్యాన్ని వారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డా. మల్లేశ్వర రావు, లాబ్ టెక్నీషియన్ చందు, శ్రీనివాసరావు, సీఆర్పీఎఫ్ జవాన్లు పాల్గొన్నారు.

## కామ్రేడ్ మల్లు స్వరాజ్యం ఆశయాలను కొనసాగిద్దాం



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి /( అక్షరం న్యూస్ ) మార్చి19:** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు కామ్రేడ్ మల్లు స్వరాజ్యం అని వారి ఆశయాలను కొనసాగించాలని సిపిఎం మండల కార్యదర్శి గంగాపురం మహేందర్ అన్నారు. మంగళవారం రఘునాథపల్లి మండల సిపిఎం ఆఫీసులో మల్లు స్వరాజ్యం రెండవ వర్ధంతిని పురస్కరించుకొని సిపిఎం ఆధ్వర్యంలో స్వరాజ్యం చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ భూమి కోసం. భుక్తి కోసం. వెట్టి చాకిరి విముక్తి కోసం కమ్యూనిస్టుల నాయకత్వంలో సాగిన వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ఆమె ముఖ్య భూమిక పోషించారని. దున్నేవారికి భూమి కావాలని నైజాం నవాబు గద్దె దిగాలని సాగిన మహోత్తర సాయుధ పోరాటం ప్రపంచ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగిన ఉద్యమం అన్నారు. సాయుధ పోరాట ఫలితంగా మూడువేల గ్రామాల్లో గ్రామ రాజ్యాలు ఏర్పడ్డాయని. 4000 మంది కమ్యూనిస్టులు వీరమరణం పొందారని.10 లక్షల ఎకరాల భూములు పేదలకు పంపిణీ చేయబడిందన్నారు. భూస్వామ్య వర్గంలో పుట్టిన పీడిత వర్గాల కోసం తుది శ్వాస వరకు పనిచేశారని. రెండు పర్యాలు ఎమ్మెల్యేగా గెలిచి నిత్యం ప్రజల కోసం గల మెత్తరన్నారు.ఎర్రజెండా ఊపిరిగా పోరాటమే ఆయుధంగా సాగిన పోరాటంలో మల్లు స్వరాజ్యం కీలక పాత్ర పోషించారు అన్నారు. వారు గొప్ప ఆదర్శ కమ్యూనిస్టు అని ఆమె నిరాడంబర జీవితం గడిపారన్నారు నేటి తరానికి ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కడారి ఆంజనేయులు, సాగ సాంబరాజు, కడారి యాదగిరి, ఎండి భాష వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు

# వర్షాలతో నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలి

- పంట నష్టం పై ప్రభుత్వం స్పందించాలి
- కరీంనగర్ మాజీ ఎంపీ బోయిన్ పల్లి వినోద్ కుమార్





**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/మార్చి-19(అక్షరం న్యూస్):** ముస్తాబాద్ మండలం లో పలు గ్రామాల్లో వడగండ్లు మరోసారి అతలాకుతలం చేశాయి. గత నెల మార్చి నెలలో వడగండ్లు మిగిల్చిన నష్టాన్ని రైతులు మరిచిపోకముందే మరోసారి వడగండ్లు విరుచుకుపడ్డాయి. సోమవారం సాయంత్రం కురిసిన వడగండ్లు రైతులకు తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి. వర్షం కారణంగా పలుచోట్ల వరి ధాన్యం రాలిపోయింది. బలమైన ఈదురుగాలులకు వడగండ్లు తోడవ్వడంతో పంట నష్టం తీవ్రం పెరిగింది నష్టపోయిన పంట పొలాలను మాజీ పార్లమెంటు సభ్యుడు బోయిని పల్లి వినోద్ కుమార్ ముస్తాబాద్ మండలం లో పలు గ్రామాల్లో పర్యటించారు. మండల కేంద్రం లో చెట్టు విరిగి టీ స్టాల్ కుప్పకులడంతో టీ స్టాల్ ను పరిశీలించారు. వారిని ఓదార్చారు.అనంతరం స్తంభం విరిగి మృతి చెందిన ఎల్సాని ఎల్లయ్య కుటుంబం ను పరామర్శించారు.వారికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అక్కడినుండి వడ గాండ్ల వానకు నష్టపోయిన పంటపొలాలను స్థానిక బీ ఆర్ ఎస్ శ్రేణుల తో కలిసి పోతుగల్, గన్నేవారి పల్లి,సేవాలాల్ తండా గ్రామంలో పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ బోయినిపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ రైతులు ఆరుగాలం శ్రమించి వేలాది రూపాయలు ఖర్చు పెట్టి పంటలు సాగు చేశారని,వడగళ్ల వానతో రెక్కల కష్టం నేలపాలవ్వడంతో రైతులు కన్నీరు పెడుతున్నారని అన్నారు.సాగు నీరు ఇవ్వక కొంత ఎండిపోతే ప్రకృతి ఉన్నది అంతా ఉర్చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు రైతులు ఆందోళన చెందద్దు అని భరోసా కల్పించారుప్రభుత్వం వెంటనే స్పందించి పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రు.20వేల చొప్పున పరిహారం అందించాలని అన్నారు.సంబంధిత వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో ప్రతి రైతు నష్టపోయిన పంట పొలాలను పరిశీలించి నష్టపరిహార నివేదికను తయారుచేసి రాష్ట్ర ప్రభుత్వానికి అందజేయాలన్నారు వడగళ్ల వర్షం కారణంగా దెబ్బతిన్న పంటలను తక్షణమే సర్వే చేయించి ,పంట నష్టం అంచనా వేయించి రైతులకు నష్ట పరిహారం అందే విదంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ గారికి ఫోన్ చేశారు గన్నేవారి పల్లి గ్రామంలో.పంట పొలాలకు కాల్వల్లో మోటార్లు వేసుకుని నీళ్లు పారించుకున్న రైతులపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, ఎంపీపీ శరత్ రావు, సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి,కల్వకుంట్ల గోపాల్ రావు, మాజీ జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు సర్వర్ పాషా, రాష్ట్ర రజక సంఘం అధ్యక్షుడు అక్కరాజు శ్రీనివాస్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నర్సింహా రెడ్డి, సీనియర్ నాయకులు, గౌతమ్ రావు, డాక్టర్ చంద్రశేఖర్ రావు,సంతోష్ రావు ,స్వామి, వెంకటేష్, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్ లు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు సమర్థవంతంగా చేపట్టాలి



- జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్

**ఖమ్మం/ తల్లాడ మార్చి 19 (అక్షరంన్యూస్):** ఎన్నికల నిర్వహణలో ఏ దశలోనూ లోపాలు లేకుండా, ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు సమర్థవంతంగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. మంగళవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పోలీస్ కమీషనర్ సునీల్ దత్ తో కలిసి, ఏఆర్ఓ, డిఎస్పీ, ఏసీపీ, నోడల్ అధికారులతో లోకసభ ఎన్నికల నిర్వహణపై జిల్లా ఎన్నికల అధికారి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల విధులు చాలా కీలకమైనవని, ఎక్కడా ఏ చిన్న తప్పిదానికి తావివ్వకుండా వంద శాతం సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. శనివారం ఎన్నికల సంఘం విడుదల చేసిన షెడ్యూల్ మేరక ఏప్రిల్ 18 నుండి 25 వరకు నామినేషన్ల స్వీకరణ, ఏప్రిల్ 26న స్క్రూటిని, ఏప్రిల్ 29 వరకు అభ్యర్థుల ఉపసంహరణ ఉండగా, మే 13న పోలింగ్, జూన్ 4న కౌంటింగ్ ఉంటుందని ఆయన అన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్, ఎస్ఎస్టి బృందాలను పూర్తి స్థాయిలో పనిచేసేలా చూడాలన్నారు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలకు వాహనాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. నిఘా బృందాలు తమకు కేటాయించిన ప్రదేశాల్లో విధుల నిర్వహణ చేయాలన్నారు. అసెంబ్లీ సెగ్మెంట్ల వారిగా కేటాయించిన బృందాలు ఏ ఏ ప్రదేశాల్లో ఏర్పాటు చేసింది అడిగి తెలుసుకున్నారు. ఏఆర్ఓ లు నిఘా బృందాల పర్యవేక్షణ చేయాలన్నారు. క్రిటికల్, వల్నరబుల్ పోలింగ్ కేంద్రాల గుర్తింపు పూర్తి చేయాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం లోపల సిసి కెమెరా ల ఏర్పాటు వందశాతం చేయాలని, పోలీసుల నివేదిక మేరకు పోలింగ్ కేంద్రాల వెలుపల సిసి కెమెరాల ఏర్పాటుచేయాలన్నారు. ఏఆర్ఓలు, పోలీస్ అధికారులు తమ పరిధిలోని ప్రతి ఒక్క పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి, మౌళిక సదుపాయాల పరంగా, భద్రతా పరంగా చేపట్టాల్సిన చర్యల గురించి కార్యాచరణ చేయాలన్నారు. సువిధ సింగిల్ విండో ద్వారా అనుమతులు జారిచేయాలని, నిర్ణీత కాలవ్యవధిలోగా అనుమతులు జారీ అయ్యే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. రవాణా కార్యాచరణ పకడ్బందీగా చేయాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు ఆయా సెగ్మెంట్ల పరిధిలోను, రిషిప్షన్ కేంద్రం ఒకేచోట కౌంటింగ్ కేంద్రం వద్ద ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. కౌంటింగ్ కేంద్రాన్ని సందర్శించి, రిషిప్షన్ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్లు చూసుకోవాలన్నారు. ఎన్నికల పరిశీలకుల సందర్శన లోగా కౌంటింగ్ కేంద్రం ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. సి విజిల్ పై విస్తృత చేయాలన్నారు. యువతతో సమావేశాలు నిర్వహించి, సి-విజిల్ పై అవగాహన కల్పించాలన్నారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఒక సెక్టార్ లో గరిష్టంగా 12 పోలింగ్ కేంద్రాలుండే విధంగా మరో 10 అదనపు సెక్టార్లు ఏర్పాటుచేశామన్నారు. ఒక పోలింగ్ కేంద్రం ఒకటి కంటే ఎక్కువ సెక్టార్లలో ఉండకుండా చూడాలన్నారు. 85 సంవత్సరాలు పైబడిన వారికి, దివ్యా%శీ%గులకు హెూం ఓటింగ్ నిమిత్తం ఫారం -12డి లను ఇంటింటికి అందజేయాలన్నారు.

సమావేశంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ, స్వేచ్ఛ, న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణకు అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. అక్రమ నగదు, లిక్కర్, ప్రలోభాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు.

జిల్లాలో 12 ఎఫ్ఎస్టి, 15 ఎస్ఎస్టి, 2 ఇంటిగ్రేటెడ్ ఇంటర్ స్టేట్ చెక్ పోస్టులు, 10 ఇంటర్ స్టేట్ చెక్ పోస్టులు, 8 ఇంటర్ డిస్ట్రిక్ట్ చెక్ పోస్టులు ఏర్పాటు చేసినట్లు, 24 గంటల నిఘా ఉంచినట్లు తెలిపారు. సాధారణ ప్రజానీకానికి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ప్రజలతో మర్యాదగా మెదగాలన్నారు. అనుమానిత రవాణా పట్ల చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రచార సామాగ్రిపై ప్రచురణకర్త పేరు, వివరాలు లేకుంటే సీజ్ చేయాలన్నారు. సీజర్ కు 102 కూడా ఉపయోగించాలన్నారు. సీజర్ సమయంలో అన్ని నియమ నిబంధనలను పాటించాలన్నారు. క్రిటికల్, వల్నరబుల్ పోలింగ్ కేంద్రాల గుర్తింపు మార్గదర్శకాల మేరకు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణా సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, శిక్షణా ఐపిఎస్ పి. మౌనిక, అదనపు డిసిపి ప్రసాద రావు, భద్రాద్రి కొత్తగూడెం అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, ఖమ్మం, కల్లూరు, కొత్తగూడెం ఆర్డీవోలు గణేష్, శ్రీనివాస్, మధు, డిసిఓ మురళీధర్ రావు, ఐటి అధికారి సాయి కుమార్, జిల్లా శిక్షణ నోడల్ అధికారి కే. శ్రీరామ్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# టీఎస్ జెన్కో రాష్ట్ర స్థాయి ఇంటర్ ప్రాజెక్ట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన చీఫ్ ఇంజనీర్





- క్రీడాకారులు మంచి నైపుణ్యతను ప్రదర్శించి విజయాలు సాధించాలి చీఫ్ ఇంజనీర్‌బీ పి.వెంకటేశ్వరరావు

**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ మార్చి.19/ అక్షరం న్యూస్:** కేటిపిఎస్ క్రీడాకారులు మంచి నైపుణ్యతను ప్రదర్శించి విజయాలు సాధించాలని 7వ దశ చీఫ్ ఇంజనీర్ పి.వెంకటేశ్వరరావు కోరారు. టీఎస్ జెన్కో రాష్ట్ర స్థాయి ఇంటర్ ప్రాజెక్ట్ వాలీబాల్ మరియు లాన్ టెన్నిస్ టోర్నమెంట్ కు వేదికైన పాల్వంచ కేటిపిఎస్ లో స్పోర్ట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో నిర్వహించ బడుతున్న క్రీడలను కేటిపిఎస్ 7వ దశ చీఫ్ ఇంజనీర్ పి.వెంకటేశ్వరరావు ,5,6 దశల సి.ఈ.యం. ప్రభాకరావు, సిఈ ట్రైనింగ్ కె.శ్రీనివాసరావు 20లక్షల వ్యయం తో నిర్మించిన లాన్ టెన్నిస్ కోర్ట్ ను రిబ్బన్ కట్ చేసి టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ టీఎస్ జెన్కో రాష్ట్ర స్థాయి ఇంటర్ ప్రాజెక్ట్ టోర్నమెంట్ లో రాష్ట్రంలో ని 12 విద్యుత్ ప్రాజెక్టులకు చెందిన క్రీడాకారులు పాల్గొంటారని వివరించారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ కౌన్సిల్ టీఎస్ జెన్కో ఎస్.లోహితానంద్, ఎస్.ఈ సివిల్ ఎస్.యుగపతి, డి.ఈ టెక్ ఎస్.ఎన్. ఎస్.శేఖర్ ,గేమ్స్ సెక్రెటరీ వై.వెంకటేశ్వర్లు ,టి.విరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# యువత క్రీడలపట్ల ఆసక్తి చూపాలి

**- క్రీడల్లో రాణిస్తే ప్రభుత్వ ఉద్యోగాలు సాధించొచ్చు డీసీఎంఎస్ చైర్మన్: కొత్వాల**

**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ మార్చి.19/ అక్షరం న్యూస్:** యువత దుర్వ్యసనాలకు దూరంగా ఉండాలని ,క్రీడలపట్ల ఆసక్తి చూపుతూ, క్రీడానైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి జిల్లాల డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మండలం పరిధిలోని నారాయణరావుపేటలో 15 రోజుల పాటు నిర్వహించిన టివిఎన్ మెమోరియల్ క్రికెట్ కప్ పోటీలు మంగళవారంతో ముగిశాయి. నారాయణరావుపేట ప్రాంత ప్రముఖులు మేకా త్యాగరాజు, కోళ్ల వెంకటేశ్వరరెడ్డి, దేవరకొండ సురేష్, రేగలగడ్డ చంద్రశేఖర్, కొల్లు వెంకటరెడ్డి, యర్రబోతు పుల్లయ్య కరోనా కాలంలో మరణించారు. వారి జ్ఞాపకార్థం గ్రామస్థులు యర్రబోతు సంతోష్ కుమార్, గుండమల్ల అఖిల్, కాటారపు వంశీల ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్లో ముఖ్యఅతిథిగా హాజరైన కొత్వాల విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ యువత క్రీడల పట్ల ఆసక్తి చూపి వారు ప్రభుత్వ ఉద్యోగాల్లో కూడా వారికి క్రీడల రిజర్వేషన్ వర్తిస్తుందన్నారు. క్రీడల్లో పాల్గొనడం వలన యువతలో దాగి వున్నశక్తి సామర్థ్యాలు బయటకు వస్తాయని కొత్వాల అన్నారు. ప్రథమ బహుమతి పినపాక కు చెందిన సురేష్ 11 జట్టుకు షిల్డు తోపాటు 20,000 రూపాయల నగదు,



రెండవ బహుమతి కల్వరి 11 జట్టుకు 10,000 రూపాయల నగదు తోపాటు షిల్డు, మూడవ బహుమతి 5,000 రూపాయల నగదు తోపాటు షిల్డులను కొత్వాల బహుకరించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మాజీ జడ్పిటిసి యర్రంశెట్టి ముత్తయ్య, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా అధ్యక్షురాలు తోట దేవీప్రసన్న, పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, మండల కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు శారద, నిర్వాహకులు యర్రపోతు సంతోష్ కుమార్, గుండమల్ల అఖిల్, కాటారపు వంశి, నాయకులు దారా చిరంజీవి, పర్వా సురేందర్ రెడ్డి, ఉండేటి శాంతివర్ధన్, మోదుగు రత్నాకర్, వివిధ గ్రామాల ప్రజలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికుల సమస్యలపై స్పందించండి

**- ఎమ్మెల్యేకు సిఐటియు వినతి పత్రం**

**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /మార్చి 19/ అక్షరం న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో గ్రామపంచాయతీ కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యేల స్పందించి ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరుతూ సిఐటియు తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు భద్రాచలం ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు కి వినతి పత్రం అందించడం జరిగింది గ్రామ పంచాయతీ కార్మికులకు మూడు నుంచి ఆరు నెలలకు పైగా వేతనాలు బకాయి ఉన్నాయని బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని వినతి పత్రంలో సిఐటియు పేర్కొన్నది ఎన్నికల ముందు పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారం చేస్తామని వేతనాలు పెంచుతామని మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ఆ దిశగా నిర్దిష్టమైన చర్యలను చేపట్టాలని అందుకు రాష్ట్రంలోని ఎమ్మెల్యేలు అందరూ రాష్ట్ర ప్రభుత్వానికి లేఖలు రాసి ఒత్తిడి చేయాలని సిఐటియు ఎమ్మెల్యే కు విజ్ఞప్తి చేసింది కనీస వేతనం 26,000 ఇవ్వాలని ప్రతి నెల మొదటి వారంలో జీతాలు చెల్లించాలని ప్రతి కార్మికుడికి పది లక్షల రూపాయల ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని సిఐటియు డిమాండ్ చేసింది సిఐటియు సమర్పించిన వింత పత్రంపై ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు స్పందిస్తూ సమస్యల పరిష్కారం కోసం పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ కి లేఖ రాస్తానని సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లి



పరిష్కారం చేసేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు ఎమ్మెల్యేను కలిసి వినతి పత్రం అందజేసిన వారిలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మాచారి జిల్లా ఉపాధ్యక్షులు ఎంబి నర్సారెడ్డి తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు విజయ్ బాలు, చెన్నకేశవులు రాయల రాములు తదితర నాయకులు పాల్గొన్నారు.

# హాస్టల్ విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి





**-స్వేతా ప్రియదర్శిని జిల్లా డిఎస్సిడిఓ,డిబిసిడిఓ**

**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/మార్చి19/అక్షరం న్యూస్:** మండల పరిధిలో జోగులాంబ గద్వాల్ జిల్లా అయిజ మున్సిపాలిటీ కేంద్రంలో మంగళవారం నా ఎస్సి,బిసి హాస్టల్స్‌ను స్వేతా ప్రియదర్శిని జిల్లా డిఎస్సిడిఓ,డిబిసిడిఓ, ఏఎస్డబ్ల్యూఓ సరోజ మంగళవారం నా సందర్శించడం జరిగింది. అనంతరం పదో తరగతి పరీక్షలు జరుగుతున్న సందర్భంలో విద్యార్థులు పరీక్షలు రాసిన తీరును అడిగి తెలుసుకుని వారికి తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా హాస్టల్లో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారో లేదో అని కూడా తెలుసుకోవడం జరిగింది. పరీక్షల సమయంలో ట్యూటర్స్ విద్యార్థులకు అందుబాటులో ఉండి విద్యార్థుల డౌట్లకు నివృత్తి చేయాలని వారికి కూడా సూచించడం జరిగింది. 100 శాతం రిజల్ట్స్ రావడానికి ప్రయత్నించాలని విద్యార్థులకు కూడా సూచించడం జరిగింది. ఎస్సీ,బీసీ హాస్టల్స్ వార్డెన్స్ కృష్ణ,శేఖర్. తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణ దరఖాస్తుల గడువు పెంపు

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మార్చి 19 అక్షరం న్యూస్:** సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో ఉచిత నైపుణ్యాభివృద్ధి కోర్సులలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఇట్టి శిక్షణ పొందడానికి ఆసక్తి గల నిరుద్యోగ యువతీ, యువకుల నుండి దరఖాస్తుల స్వీకరణ గడువు మార్చి 30వ తేదీ వరకు పెంచినట్లు అర్జీ-3 ఏరియా జీఎం. ఎన్.సుధాకర రావు, ఏ.పి.ఏ. జీఎం. కే.వెంకటేశ్వర్లు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. సింగరేణి పరిసర గ్రామాల నిరుద్యోగ యువతీ, యువకులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ రీజనల్ డైరెక్టర్ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్ అండ్ ఎంటర్ ప్రెన్యూర్షిప్, తెలంగాణ స్టేట్ మినిస్ట్రీ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్ అండ్ ఎంటర్ పెన్యుర్షిప్ సహకారంతో మొత్తం 38 వృత్తి కోర్సులలో శిక్షణ ఇవ్వబడునని, ఇందులో కాస్మోటాలజీ(మహిళలకు మాత్రమే ), డ్రోన్ టెక్నీషియన్, సోలార్ టెక్నీషియన్, సెల్ టెక్నీషియన్, టూవీలర్ మెకానిక్, ఆర్క్ అండ్ గ్యాస్ వెల్డింగ్, కంప్యూటర్ డిటిపి, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ కోర్సులతో పాటు మొత్తం 38 కోర్సులకు దరఖాస్తు ఆహ్వానించడం జరిగిందని అన్నారు. ఇట్టి దరఖాస్తుల స్వీకరణ గడువు మార్చి 30వ వరకు పెంచినట్లు వారు తెలిపారు. కాస్మోటాలజీ కోర్సు కు ఏలాంటి విద్యార్హత అవసరం లేదని, ఇతర కోర్సులకు డిగ్రీ,



డిప్లొమా, ఐటిఐ, పదవతరగతి పాసై ఉండాలన్నారు. ఒక్కొక్క బ్యాచ్ లో 20 మందికి శిక్షణ ఇవ్వబడుతుందని తెలిపారు. రామగుండం-3, ఏపీఏ ఏరియాలకు చెందిన 18 నుండి 42 ఏళ్ల వయసున్న నిరుద్యోగ యువతీ యువకులు తమ దరఖాస్తులను సమీప ఎం.వీ.టీ.సీ. కార్యాలయం నందు నేరుగా 2024 మార్చి 30 లోపు సమర్పించాలని తెలియజేశారు. ఇట్టి అవకాశాన్ని రామగుండం ఏరియా-3, ఏ.పీ.ఏ పరిసర గ్రామాల యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని జిఎం. లు తెలియజేశారు.

# బదిలీపై వెళ్తున్న అధికారులకు సత్కారం

**గోదావరిఖని మార్చి 19 అక్షరం న్యూస్:** ఆర్.జి 1 ఏరియాలో విధులు నిర్వహించిన ఏజీ.ఎం సివిల్ పి. నాగేశ్వర్ రావు , ఏరియ సేఫ్టి అధికారి బండి సత్యనారాయణ డి.జిఎం ఏరియా వర్క్ షాప్ మదన్ మోహన్ గ పలువురు అధికారులు బదిలీపై వెళ్ళుతున్న సందర్భంగా వారిని సన్మానించిన అర్జి. 1 జియం శ్రీ చింతల శ్రీనివాస్ వారికీ రిలీవింగ్ ఉత్తర్వును అందజేసారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ అర్జి-1 ఏరియా లో వారు చేసిన సేవలను కొనియాడారు, వారు మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. అనంతరం వారికీ అన్ని డిపార్ట్ మెంట్ అధికారులు వారిని శాలువాతో ఘనంగా సన్మానించి పూలబోకెలు అందజేచేసారు. ఈ కార్యక్రమంలో అధికారులు అధికారులు ఎస్.ఓ.టు జిఎం రాం మోహన్,ఏజెంట్ బానోతు సైదులు, ఏజీఎం ఎక్స్ ప్లోరేషన్ శివ నారాయణ, ఏరియా ఇంజనీరు రాం మూర్తి, ఏజీఎం పర్సనల్ లక్ష్మి నారాయణ, ఏజీ.ఎం ఐ.ఈ.డి ఆంజనేయులు, డి.జిఎం ఆడిట్ రాజం, డి.జిఎం ఫైనాన్స్ ధన లక్ష్మి భాయి,సినియర్ పిఒ శ్రవణ్ కుమార్, డి.వైఎస్సి వసంత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## పంట నష్టపోయిన ప్రతి ఒక్క రైతును కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటుంది

**- కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కనమేని చక్రధర్ రెడ్డి**

**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద/మార్చి-19(అక్షరం న్యూస్):** గత ప్రభుత్వ పాలనలాగ కాకుండా ప్రతి రైతుకు అండగ ఉండి ఆదుకుంటామని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కనమేని చక్రధర్ రెడ్డి అన్నారు ..సోమవారం రోజు కురిసిన అకాల వర్షాల కు దెబ్బతిన్న పంటలను పలు గ్రామాల్లో పర్యటించి పంటలను. ఈదురుగాలుల కు కూలిన ఇండ్ల ను కాంగ్రెస్ నాయకుల తో కలిసి పరిశీలించారు .నష్టపోయిన. రైతులతో మాట్లాడారు. అధైర్య పడవద్దని ప్రభుత్వ పరంగా అన్ని విధాల ఆదుకుంటామని భరోసా కల్పిం చారు.. దెబ్బతిన్న పంటలను సంబంధిత అధికారులు పరిశీలించి పంట నష్ట వివరాలను ప్రభుత్వానికి వివరించనున్నట్లు వెల్లడించారు . . ఏ ఒక్క రైతు కూడా అధైర్య పడొద్దని%ౌా% కాంగ్రెస్ ప్రభుత్వం అన్నదాతకు అండగా ఉంటుంది అన్నారు. ఆయనతోపాటుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు బుర్ర రాములు ,పెద్దగారి శ్రీనివాస్,దీటి నర్సింలు ,అంజన్ రావు, కిషన్ రావు, ముద్దం రాజు ,కనవేని శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.





## గోడలపై పోస్టర్లను సిబ్బందితో తొలగించిన ఎంపీడీవో

**రామగిరి (పెద్దపల్లి జిల్లా) మార్చి 19 అక్షరం న్యూస్:** రామగిరి మండలంలోని బుధవారం పేట గ్రామపంచాయతీలో గొడలపై ఉన్న వాల్ పోస్టర్లను గ్రామపంచాయతీ సిబ్బందితో ఎంపీడీవో శైలజ రాణి తొలగించారు. మంగళవారం బుధవారం పేట గ్రామపంచాయతీలో పర్యటించారు. పార్లమెంట్ ఎన్నికలో భాగంగా గ్రామంలో ఉన్న వివిధ రాజకీయ నాయకుల విగ్రహాలు కనపడకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నారు. అనంతరం గ్రామపంచాయతీ రికార్డులు పరిశీలించారు. గ్రామంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని గ్రామంలో తాగునీటి ఎద్దడి లేకుండా తగు చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఆమె వెంట కార్యదర్శి కొండా శ్రీధర్ గౌడ్ సిబ్బంది ఉన్నారు.



## రామవరం కమ్యూనిటీ హాల్ నందు మౌలిక సదుపాయాలు కల్పించాలి

**- ఏరియా జనరల్ మేనేజర్ ను కలిసి వినతిపత్రం అందించిన ఐఎన్టీయుసి వైస్ ప్రెసిడెంట్ :ఎం. డి. రజాక్**



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ మార్చి.19/ అక్షరం న్యూస్:** రామవరం కమ్యూనిటీ హాల్ నందు మౌలిక సదుపాయాలు కల్పించాలని సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని జి.ఎం ఆఫీస్ నందు కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శాలెం రాజును ఐఎన్టియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా రజాక్ మాట్లాడుతూ రామవరంలోని కమ్యూనిటీ హాల్ నందు ఓపెన్ స్టేజ్ మరియు షెడ్డు, టైల్స్, డైనింగ్ హాల్ ను ఎత్తు లేపడం, డైనింగ్ హాల్ మరియు కుకింగ్ హాల్ నందు కోతులతో ఇబ్బందికరంగ ఉండడంతో మెష్ మరియు డోర్లు తప్పనిసరి బిగించాలని, హాల్ లోపలి భాగంలో ఫాల్ సీలింగ్, మరియు పాత్ టైల్స్, మెయిన్ గేట్ ముందు ఆవులు రాకుండా రైలింగ్, రౌండ్ గేట్ త్వరలో ఏర్పాటు చేయాలని కోరారు. రాబోయే రోజులలో ఎక్కువ శుభకార్యాలు ఉండడం వల్ల ఉద్యోగుల కుటుంబ సభ్యుల శుభకార్యాలకు, పెళ్లి మరియు రిసెప్షన్లకు ఇబ్బంది కలగకుండా త్వరగా పూర్తి చేయించాలని కొరడమైనది. ఈసందర్భంగా జి.యం స్పందిస్తూ ఎ.జి.ఎం, (సివిల్) రామకృష్ణ కు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. త్వరలోనే రామవరం కమ్యూనిటి హాల్ నందు సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

## పదవ తరగతి పరీక్ష కేంద్రాలు సందర్శించిన అదనపు కలెక్టర్ జాయింట్ కలెక్టర్



**జ్యోతి నగర్ మార్చ్ 19 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ ఎన్టిపిసిలోని పలు టెన్త్ పరీక్షా కేంద్రాలను సందర్శించారు. జ్యోతి నగర్ టౌన్షిప్ లోని సెయింట్ క్లియర్ పాఠశాలలో ఏర్పాటుచేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని పరిశీలించి తరగతి గదులు సందర్శించారు. పరీక్ష కేంద్రాల్లో ఏర్పాట్లు తదితర అంశాలను పరిశీలించారు రామగుండం మండలం జయ్యారం గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్లో ఏర్పాటు చేసిన టెన్త్ పరీక్షా కేంద్రాన్ని అడిషనల్ కలెక్టర్ అరుణ శ్రీ సందర్శించారు ఆమె వెంట ఎం ఈ ఓ సంపత్ రావు తదితరులు ఉన్నారు. టెన్త్ పరీక్షా కేంద్రాల్లోని ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## ఎస్సైని మర్యాద పూర్వకంగా కలిసిన ఇబ్రహీంపూర్ నాయకులు



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి /(అక్షరం న్యూస్) మార్చి 19:** రఘునాదపల్లిపోలీస్ స్టేషన్ లో నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టినఎస్సై నరేష్ ను మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో ఇబ్రహీంపూర్ నాయకులు ఘనంగా సత్కరించారు కార్యక్రమంలో ఇబ్రహీంపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పోకల శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి మేడిపల్లి నరేష్ ,మాజీ వార్డ్ మెంబర్ చింత నరేష్. దొరగోళ్ళ యాదగిరి మాజీ సర్పంచ్ కాసార్ల లక్ష్మయ్య. మేడిపల్లి మహేష్ పాల్గొన్నారు.

## జిల్లా గ్రంధాలయానికి ఇన్వర్టర్‌ను అందించిన ఆర్యవైశ్య సంఘం

- విద్యార్థులు మంచిగా చదివి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలి ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు : దారా నగేష్



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ మార్చి.19/ అక్షరం న్యూస్:** పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులు మంచిగా చదివి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షులు దారా నగేష్ ఆకాంక్షించారు. ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు దారా నగేష్ ఆధ్వర్యంలో జిల్లా గ్రంధాలయనికి ఇన్వర్టర్ వితరణ చేశారు .ఈ సందర్భంగా అధ్యక్షులు దారా నగేష్ మాట్లాడుతూ జిల్లా గ్రంథాలయంలో గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థులు గ్రంథాలయానికి వచ్చి పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థుల అవసరాలు నిమిత్తం ఇన్వర్టర్ ను వితరణగా అందించడం జరిగిందని, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులు మంచిగా చదివి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు . ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకులు డి.వరలక్ష్మి దేవి , జి.మణి మృదుల , ఆఫీస్ ఇంచార్జ్ నవీన్ కుమార్ , ఆర్యవైశ్య సంఘ సభ్యులు దారా రమేష్ , కొయ్యడా నగేష్ , నరేంద్రుల రుషి కుమార్ , జూలూరి ఆనంద్ , దారా శీను , గణేష్ , కిరణ్ , పాఠకులు పాల్గొన్నారు .

## అక్రమ మట్టి తవ్వకాలను అరికట్టాలి: మండల బిజెపి నాయకులు

- తప్పకుండా చర్యలు తీసుకుంటాం : తహసీల్దార్



**హనుమకొండ/భీమదేవరపల్లి/మార్చి 19 (అక్షరం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం లో వంగర ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ పేరుతో ధరణి కన్స్ట్రక్షన్ కి చెందిన కొందరు వ్యక్తులు అక్రమంగా మట్టిని తరలిస్తున్నారని భీమదేవరపల్లి మండల బిజెపి నాయకులు, ఇటీవల మండల తహసిల్దార్ ప్రవీణ్ కుమార్ కి ఫిర్యాదు చేశారు.మండలంలో అక్రమ మట్టి తవ్వకాలను అరికట్టాలని మంగళవారం బిజెపి మండల అధ్యక్షుడు పైడిపల్లి పృథ్వీరాజ్ తహసిల్దార్ కు విజ్ఞప్తి చేశారు. ఫిర్యాదును సీరియస్ గా తీసుకున్న తహసిల్దార్ ప్రవీణ్ కుమార్ సంబంధిత వ్యక్తులపై, కన్స్ట్రక్షన్ కంపెనీ పై చర్యలు తీసుకోవాలని జిల్లా మైనింగ్ అధికారులకు, స్థానిక వంగర పోలీస్ స్టేషన్ కు లేఖ అందించాలని మంగళవారం రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజు కి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మండలంలో అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు చేపడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఖమ్మం టికెట్ నాకే వస్తుందన్న నమ్మకం ఉంది: జలగం



**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / మార్చి 19/ అక్షరం న్యూస్:** ఖమ్మం లోక్ సభ టికెట్ నాకే వస్తుందన నమ్మకం విశ్వాసం తనకు ఉన్నాయని బిజెపి నేత జలగం వెంకట్రావు ఆశాభావం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఖమ్మం టికెట్ పై పార్టీ సరైన సమయంలో నిర్ణయం తీసుకుంటుందని అన్నారు. ఖమ్మం టికెట్ టిడిపి కేటాయిస్తారు అన్న అంశం నా పరిధిలోనిది కాదని చెప్పారు. పొత్తుల సద్దుబాటులు పార్టీ పెద్దలు చూసుకుంటారని అన్నారు. ఖమ్మం అభ్యర్థి ఎవరనేది త్వరలోనే తెలుస్తుందని వెల్లడించారు. బాగా జలగం వెంకటరావు 2004లో కాంగ్రెస్ తరపున సత్తుపల్లి శాసనసభ నియోజకవర్గం నుండి 2014లో తెలంగాణ రాష్ట్ర సమితి తరపున కొత్తగూడెం శాసనసభ నియోజకవర్గ నుండి ఎమ్మెల్యేగా పనిచేశారు. కొంతకాలం పార్లమెంటరీ కార్యదర్శిగా పనిచేశారు. ఇటీవల బీజేపీలో చేరారు. కాగా ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీ సిట్టింగ్ ఎంపీ నామ నాగేశ్వరరావు అభ్యర్థిగా ప్రకటించగా ఇటీవల బీజేపీ తీర్థం పుచ్చుకున్న కొత్తగూడెం మాజీ ఎమ్మెల్యే జలగం వెంకట్రావు ఖమ్మం టికెట్ కేటాయిస్తారని ప్రచారం జరుగుతోంది. కాక జలగం వెంకట్రావు చేరికతో జిల్లాలో పరిచయం అవసరం లేని జలగంకే అంతిమ టికెట్ దక్కుతుందన చర్చ మొదలైంది.

## గవర్నింగ్ బాడీ పేరెంట్స్ కమిటీ ఆమోదం వరకే ఫీజు వసూలు చేయాలి

- ఎంపీడీవో భాస్కర్ శర్మ



**రాజన్న సిరిసిల్ల / ముస్తాబాద్/ మార్చి- 19( అక్షరం న్యూస్):** గవర్నింగ్ పేరెంట్స్ కమిటీ ఆమోదం మేరకే ఆమోదం పొందిన ప్రైవేట్ పాఠశాలలు ఫీజులు వసూలు చేయాలని ముస్తాబాద్ ఎంపీడీవో భాస్కర్ శర్మ ప్రైవేట్ పాఠశాలల యజమానులతో తెలియజేశారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండలంలోని అన్ని ప్రైవేట్ పాఠశాలల యజమాన్యలతో ఎంపీడీవో ఎంఈఓ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు సమావేశంలో అధికారులు మాట్లాడుతూ అన్ని ప్రైవేట్ పాఠశాలలో గవర్నింగ్ బాడీ పేరెంట్స్ కమిటీ ఆమోదం మేరకే ఫీజులు వసూలు చేయాలని ఎక్కువ వసూలు చేయవద్దు అని సూచించారు అలాగే ఏదైనా పరీక్షల నిర్వహణ సమయంలో ఫీజులకై విద్యార్థుల పై ఒత్తిడి చేయొద్దని తెలిపారు. ప్రతి పాఠశాల లో తప్పనిసరిగా నోటీస్ బోర్డ్ పై ఫీజుల వివరాలు ప్రదర్శించాలని ఆదేశించారు. ప్రతి పాఠశాల వారు నిబంధనలకనుగుణంగా నడిపించాలని , నిబంధనలు పాటించని పాఠశాలల పై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో భాస్కర్ శర్మ మండల విద్యాధికారి బుఖ్యా బన్నాజి పలు ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎం ఆర్ సి సిబ్బంది మల్లారపు శ్రీకాంత్ రెడ్డి తుమ్మ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళిని ఉల్లంఘించరాదు

- ముల్కనూర్ ఎస్సై సాయిబాబు



**హనుమకొండ/భీమదేవరపల్లి/మార్చి 19 (అక్షరం న్యూస్):** ఎన్నికల ప్రవర్తన నియమావళి ని ఉల్లంఘించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని ముల్కనూర్ ఎస్సై సాయిబాబు తెలిపారు. 2024 లోక్ సభ పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన దృష్ట్యా ప్రతి ఒక్కరు ప్రవర్తనా నియమావళి కి లోబడి నడుచుకోవాల్సి ఉంటుందని, రూ.50 వేల కంటే ఎక్కువ నగదు తీసుకెళ్తే సరైన రశీదులు చూపించాలని లేనిచో అట్టి నగదును స్వాధీనం చేసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. రాజకీయ పార్టీలు ముందస్తు సమాచారం లేకుండా, అనుమతి లేకుండా ఏలాంటి ర్యాలీలు, సభలు సమావేశాలు నిర్వహించరాదని సూచించారు. సోషల్ మీడియాలో అభ్యంతరకర, విద్వేషకరమైన, రెచ్చగొట్టే సందేశాలు పోస్ట్ చేసిన వారిపైన,గ్రూప్ అడ్మిన్ల పైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల నియమావళికి లోబడి ప్రతి ఒక్కరు నడుచుకుంటూ పోలీస్ శాఖ కు సహకరించాలని మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# వడగండ్ల వానకు నష్టపోయిన పంట పొలాల పరిశీలన

**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/మార్చి-19(అక్షరం న్యూస్):** ముస్తాబాద్ మండలము లో సోమవారం రాత్రి కురిసిన వడగండ్ల వానలకు నష్టపోయిన పంటలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో జడ్పీటీసీ గుండం నర్సయ్య కాంగ్రెస్ శ్రేణుల తో కలిసి పరిశీలించారు. ముస్తాబాద్ పట్టణం తో పాటు ముస్తాబాద్ మండలంలోని సేవాలల్ తండా గన్నేవాని పల్లె ఆవునూరు గ్రామాల్లో కురిసిన అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూబి పంట కోతకు వచ్చే సమయంలో ప్రకృతి వైపరీత్యం వల్ల అకాల వర్షాలు పడడం బాధాకరమన్నారు. పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇప్పించి ఆదుకునే బాధ్యత వహిస్తామని అన్నారు .ఈ కార్యక్రమంలో ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్ గౌడ్ పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు పోతుగల్ ,మొఱ్ఱయి పల్లి ,గన్నేవాని పల్లె , సేవలల్ తండా గ్రామ శాఖ అధ్యక్షులు అనమేని రాజు, కుమార్, మల్లేష్, మున్నా నాయక్, తెర్లుమద్ధి మాజీ సర్పంచ్ కిషన్ రావు, అంజన్ రావు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రంజాన్ నరేష్, కనమేని శ్రీనివాస్ ,కేసుగాని చంద్రమౌళి తోట ధర్మేంద్ర నల్ల చారి తదితరులు పాల్గొన్నారు.



# మొబైల్ షాపులో చోరీ ...








- కేసు నమోదు చేసిన ఎస్ఐ భాగ్యరాజ్

**ఖమ్మం/ వైరా మార్చి 19 (అక్షరంన్యూస్):** ఖమ్మం జిల్లా వైరా ఏసిపి కార్యాలయం సమీపంలో దక్షు మొబైల్ షాపులో దొంగలు చోరీకి పాల్పడ్డారు మొబైల్ షాప్ లో ఉన్న సెల్ ఫోన్లు మొబైల్ మెటీరియల్ 20 వేల రూపాయల నగదును దొంగలు ఎత్తుకెళ్లారు. వాటి విలువ లక్ష రూపాయల ఉంటుందని షాపు నిర్వాహకులు తెలిపారు. బ్రాహ్మణపల్లి కాలనీకి చెందిన రామకృష్ణ అనే వ్యక్తి మొబైల్ షాప్ ఇంటర్నెట్ సెంటర్ ను నిర్వహిస్తున్నారు. గత అర్ధరాత్రి సమయంలో షాపు ఎనక భాగంలోని డోర్ ను పగలగొట్టి మొబైల్ షాపులో చోరీ చేశారని పోలీసులు తెలిపారు. చోరీ విషయమై స్థానిక పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్ఐ వంశీ కృష్ణ భాగ్యరాజు వేలిముద్ర నిపుణులకు సమాచారం అందించారు. చోరీ జరిగిన మొబైల్ షాప్ ను వేలిముద్ర నిపుణులు పరిశీలించి షాప్ కౌంటర్ డోర్ వద్ద వేలిముద్రలను సేకరించారు. చోరీ సంఘటనపై ఎస్సై కేసు నమోదు చేశారు.

# భగత్ సింగ్ వారోత్సవాలు జయప్రదం చేయండి

- డివైఎఫ్ఐ నాయకులు నరేష్

**ఖమ్మం/తల్లాడ మార్చి 19 (అక్షరంన్యూస్):** భగత్ సింగ్ జీవితం యువతకు స్ఫూర్తిదాయకం భగత్ సింగ్,రాజ్ గురు , సుఖ్ దేవ్ ల మర్చి 23న,93వ వర్ధంతి సందర్భంగా భగత్ సింగ్ వారోత్సవాల నిర్వహించాలని తల్లాడ మండలం డివైఎఫ్ఐ మండల కమిటీ సమావేశం మండల కార్యదర్శి సత్తెనపల్లి నరేష్ అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా భగత్ సింగ్ చిత్రపటానికి జిల్లా అధ్యక్షులు మద్దాల ప్రభాకర్ పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా డి.వై.ఎఫ్.ఐ జిల్లా అధ్యక్షులు మద్దాల ప్రభాకర్ మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా ,దేశ స్వాతంత్ర్యం కోసం అతి చిన్న వయసులోనే ప్రాణత్యాగం చేసిన వీరులు వారన్నారు. జలియన్ వాలీబాగ్ దురంతంతో ప్రభావితమైన ఆయన జీవితం. స్వాతంత్ర్యం కోసం పార్లమెంటు పై పొగబాంబు లతో దాడి చేసి బ్రిటీష్ వాడిని భయపెట్టాడన్నారు. తన సిద్ధాంతాలను కోర్టు నుంచి ప్రజలకు చేరవేసేందుకు ఉపయోగించుకున్నారు. మతోన్మాదం ఈ దేశానికి చాలా ప్రమాదకరమైనదని నాడే ఆయన చెప్పారన్నారు. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా పౌరసత్వ చట్ట%శీ% సీఏఏ అమలు చేస్తూ ప్రజలను మతాలవారీగా విడదీసి ఎన్నికల్లో లబ్ది పొందాలని బిజెపి ప్రయత్నం చేస్తుందని ఈ మతోన్మాద ఆలోచనలు తిప్పి కొట్టాలని అన్నారు. భగత్ సింగ్ ఉరిశిక్ష సమయంలో నూ భయపడలేదని నేను పోతే నాలాంటి భగత్ సింగ్ లు వేలాది మంది పుడతారు. ఈ దేశాన్ని బ్రిటిష్ వాడి దాస్య శృంఖలాల్లో నుంచి కాపాడుకుంటారని చెప్పారన్నారు. ఈ దేశంలో కుల ,మత ,పేద ,ధనిక తారతమ్యాలు లేకుండా బ్రతకాలంటే సోషలిజమే మార్గమని చెప్పారన్నారు. ఆయన ఆశయ స్ఫూర్తిని డివైఎఫ్ఐ ముందుకు తీసుకెళ్తూ యువత ఎదుర్కొంటున్న సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు లక్ష్మీనారాయణ, విక్రమ్,అన్వేష్,కిషోర్, సుధాకర్ భాస్కర్, సైదారావు పాల్గొన్నారు.



# రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి

బీజేపీ మండల అధ్యక్షుడు మెరుగు అంజాగౌడ్

**రాజన్న సిరిసిల్ల / ముస్తాబాద్/ మార్చి- 19 (అక్షరం న్యూస్):** అకాల వర్షాలు, ఈదురు గాలులు, వడగళ్లతో పంట నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని ముస్తాబాద్ బీజేపీ మండల అధ్యక్షుడు మెరుగు అంజగౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముస్తాబాద్ మండల పరిధిలో సోమవారం రోజున కురిసిన అకాల వడగాళ్ల వాన బీభత్సవం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోవడం తో నష్టపోయిన రైతుల పంట పొలాల దగ్గరకు వెళ్లి పంట పొలాలను బీజేపీ శ్రేణుల తో కలిసి పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వందల ఎకరాల్లో వరి పంట దెబ్బతిందన్నారు. ఇప్పటికే రైతులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ పరిస్థితు ల్లో అకాల వర్షాలకు పంట నష్టపోయి రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారన్నారు. నష్టపరిహారం, ఇన్‌పుట్ సబ్సిడీ అందించాలన్నారు. వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు పంట పొలాల పరిశీలనకు హాజరైన బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డి బోయిన గోపి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే నష్టపోయిన రైతులను గుర్తించి వారికి నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో రైతుల పక్షాన రైతులకు నష్టపరిహారం ఇచ్చేంతవరకు భారతీయ జనతా పార్టీ పక్షాన ఉద్యమం చేపడతామని గోపి హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు జిల్లా నాయకులు పాల్గొన్నారు.



